


www.prajapaksham.in

# ప్రజాపక్షం

ప్రతి అక్షరం ప్రజల కోసం

PRAJAPAKSHAM ★★★★



మార్కెట్ యార్డు కార్మికులకు న్యాయం జరిగేలా కృషి 03

ఎఐ మార్ఫింగ్ వీడియోలపై చిరంజీవి ఫిర్యాదు

అడ్వకేట్ రాకేష్ కిషోర్‌పై చర్యలకు అనుమతించబోం 05



సంపుటి 08, సంచిక: 326 | మంగళవారం | 28-10-2025 | ఖమ్మం    Published from: Khammam, Hyderabad, Karimnagar, Mahabubnagar    పేజీలు: 12+8 | వెల రూ. 5.00


## ధాన్యం, పత్తి, మొక్కజొన్న

# కొనుగోళ్లలో అప్రమత్తం



**రైతులకు నష్టం జరగకుండా కొనుగోళ్లు జరిగేలా చర్యలు**

**అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశం**

ప్రజాపక్షం/హైదరాబాద్

మోంతా తుపాన్ ప్రభావం రాష్ట్రంలో నూ పడే ప్రమాదం ఉండడంతో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. వానాకాలం ధాన్యంతో పాటు మొక్కజొన్న పంటలు దెబ్బ తినకుండా ముందస్తు జాగ్రత్తలకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. రాష్ట్రంలో వర్ష సూచనల నేపథ్యంలో రాష్ట్రంలో ధాన్యం, పత్తి, మొక్క జొన్న కొనుగోళ్లపై అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. రైతులకు నష్టం జరగకుండా ఎలాంటి ఇబ్బంది లేకుండా కొనుగోళ్లు జరిగే విధంగా అన్ని చర్యలు చేపట్టాలన్నారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు సోమవారం సాయంత్రం నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి సహచర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ,రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు,వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శి సురేంద్ర మోహన్, కమిషనర్ గోపి, పౌర సరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, డైరెక్టర్ హనుమంతు కొండుబా, మార్కెటింగ్ డైరెక్టర్ లక్ష్మీ బాయిలతో కలిసి మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థలో పౌర సరఫరాల శాఖాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించడంతో పాటు జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ మోంతా తుపాన్‌తో తెలంగాణాలోనూ అకాల వర్షలా ప్రభావం చూపే అవకాశం ఉన్నదని, అధికార యంత్రాంగం, రైతులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియపై తుపాన్ ప్రభావం పడకుండా చూడాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ రైతాంగం నష్ట పోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, అందుబాటులో ఉన్న టార్పాలిన్‌లను వినియోగించి ఇప్పటికే కొనుగోలు కేంద్రాలకు చేరిన ధాన్యం చెడి పోకుండా చూడాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని సత్వరమే మిల్లులకు తరలించే ఏర్పాట్లు చేయాలని, అందుకు అవసరమైన

తరువాయి 2లో

# ‘సుందిళ్ల’ లింకు అనుకూలం

- ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు పునరుద్ధరణకు ప్రత్యామ్నాయ పనుల పరిశీలన పూర్తి
- నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి

ప్రజాపక్షం/హైదరాబాద్

డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ప్రాణహితచేవెళ్ల సుజల స్రవంతి ప్రాజెక్టును సాంకేతికంగా ఆర్థికంగా పునరుద్ధరించేందుకు ప్రభుత్వం తక్కువ ఖర్చుతో కూడిన ప్రత్యామ్నాయ పరిశీలన పూర్తైందని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి కెప్టెన్ ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలిపారు. సోమవారం సచివాలయంలో మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి అధ్యక్షతన నీటిపారుదల ప్రాజెక్టులపై సమీక్షా సమావేశం జరిగింది. సుందిళ్ల లింక్ ద్వారా సవరించిన సాధ్యాసాధ్యాలను ప్రభుత్వం అధ్యయనం చేసిందని, ఇది ప్రాజెక్టు వ్యయాన్ని దాదాపు 10 నుండి 12 శాతం తగ్గించడమే కాకుండా భూసేకరణను దాదాపు సగానికి తగ్గిస్తుందని తెలిపారు. ముందు ప్రణాళికలతో పోలిస్తే సుమారు రూ.1,500 నుండి రూ.1,600 కోట్లు ఆదాకానుందని చెప్పారు. సవరించిన ‘సుందిళ్ల’లింక్ ఆచరణాత్మక, పర్యావరణ అనుకూల ప్రత్యామ్నాయంగా పరిశీలించబడిందన్నారు. ఇది ఇప్పటికే ఉన్న మౌలిక సదుపాయాలను మరింత సమర్థవంతంగా ఉపయోగించుకుంటూనే బొగ్గు నిల్వ నిర్మాణాలకు సంబంధించిన మునుపటి సవాళ్లను పరిష్కరించగల సామర్థ్యాన్ని కలిగి ఉండడంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని తెలిపారు.




## 12 రాష్ట్రాలు, యుటిల్లో


# నవంబరు 4నుంచి ‘సర్’

**నెలరోజుల పాటు సాగనున్న రెండో విడత**

- డిసెంబరు 9న ముసాయిదా జాబితాల విడుదల
- వచ్చే ఏడాది ఫిబ్రవరి 7న తుది జాబితాల ప్రచురణ
- సిఇసి జ్ఞానేశ్ కుమార్ ప్రకటన



**న్యూఢిల్లీ:** దేశంలో ఓటర్ల జాబితాల ప్రత్యేక సవరణ (సర్) రెండో విడత కార్యక్రమం నవంబరు 4వ తేదీ నుండి ప్రారంభమవుతుంది. 12 రాష్ట్రాలు–కేంద్ర పాలిత ప్రాంతాలలో నెలరోజులు జరిగే ఈ ప్రక్రియ డిసెంబరు 4వ తేదీన ముగుస్తాయి. గోవా, గుజరాత్, కేరళ, మధ్యప్రదేశ్, రాజస్థాన్, తమిళనాడు, ఉత్తరప్రదేశ్, పశ్చి మ బెంగాల్, పుదుచ్చేరి,అండమాన్–నికోబార్ దీవులు,లక్ష్వదీప్, ఛ త్తీస్‌గఢ్‌లలో ఈ రెండో విడత ‘సర్’ నిర్వహిస్తారు. వీటిల్లో తమిళనాడు, పుదుచ్చేరి, కేరళ, పశ్చిమబెంగాల్ అసెంబ్లీలకు వచ్చే ఏడాది ఎన్నికలు జరుగుతాయి. ప్రక్షాళన తర్వాత డిసెంబరు 9న రెండో విడత ముసాయిదా ఓటర్ల జాబితాలు విడుదల చేస్తారు. 2026 ఫిబ్రవరి 7వ తేదీన ఓటర్ల తుది జాబితాలు ప్రచురిస్తారు. భారత ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ సోమవారం న్యూఢిల్లీలో ఈ విష యం ప్రకటించారు. అర్హులైన ఏ ఒక్క ఓటరును ఈ తనిఖీలలో జాబితాలలో చేర్చకుండా వదలిపెట్టబోమని అదేవిధంగా ఏఒక్క అనర్హుడికీ జాబితాలో తావు ఉండబోదని స్పష్టం చేశారు. 51 కోట్ల మంది ఓటర్లు రెండో దశ సమీక్ష పరిధిలోకి వస్తారని చెప్పారు. తృణమూల్ కాంగ్రెస్‌పార్టీ అధికారంలో ఉన్న పశ్చిమ బెంగాల్‌లో ‘సర్’ సమీక్ష సందర్భంగా వివాదాలకు తావుంటుందన్న విషయాన్ని జ్ఞానేశ్ కుమార్ తోసిపుచ్చారు. అసోం రాష్ట్ర అసెంబ్లీకి కూ డా వచ్చే ఏడాది ఎన్నికలు జరగాల్సి ఉంది. ఐతే ఆ రాష్ట్రంలో ప్రత్యేక ముమ్మర తనిఖీ ఎప్పుడు నిర్వహిస్తారనే విషయాన్ని మరో ప్రకటన ద్వా రా విడిగా తెలియజేస్తామ ని, పౌరసత్వ చట్టం ప్రత్యేక నిబంధనలు అసోంకు వర్తిస్తాయని జ్ఞానేశ్ కుమార్ వివరణ ఇచ్చారు. ‘‘పౌరసత్వ చట్టం కింద అసోంకు ప్రత్యేక నిబంధనలు ఉంటాయి, ఈ చట్ట నిబంధనల పర్యవేక్షణలో పౌరుల గుర్తింపులను తనిఖీ చేస్తారు. జూన్ 24న ‘సర్’ ఉత్తర్వు దేశం అంతటికీ వెలువడింది. ఈ పరిస్థితుల్లో అసోంకు ఇది వర్తించదు, అందువల్ల అసోం కోసం విడిగా ఓటర్ల జాబితాల ముమ్మర సమీక్ష తేదీలను ప్రకటిస్తాం’’ అని చెప్పారు. స్వాతంత్ర్యం సిద్ధించిన తర్వాత ఇప్పటివరకూ



తరువాయి 2లో

## ఇసి విశ్వసనీయత

# సందేహాస్పదం

**కాంగ్రెస్ పార్టీ ప్రచార విభాగాధిపతి పవన్ ఖెరా**



దేశంలో ఓటర్ల జాబితాల ముమ్మర తనిఖీ సమీక్షా కార్యక్రమాలవల్ల అటు ఓటర్లుగానీ, ఇటు ప్రతిపక్షాలుగానీ సంతృప్తికరంగా లేవని, ఎన్నికల సంఘం విశ్వసనీయత సందేహంలో పడిందని కాంగ్రెస్‌పార్టీ విమర్శించింది. ఎన్నికల సంఘం ప్రకటించిన రెండో విడత ‘సర్’ ప్రక్షాళన కార్యక్రమంపై కాంగ్రెస్ పార్టీ ప్రచార విభాగాధిపతి పవన్ ఖెరా సోమవారం ఎక్స్ వేదికగా స్పందించారు. 12 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలలో ఓటర్ల జాబితాల ప్రక్షాళనను ప్రశ్నించారు. బిహార్‌లోని ఓటర్ల జాబితాల ప్రక్షాళనపై తాము సంధించిన ప్రశ్నల కు కేంద్ర ఎన్నికల సంఘం నుండి ఇప్పటి వరకూ సమాధానం రాలేదని విమర్శించారు. బీహార్‌లో ఓటర

తరువాయి 2లో

## పత్తి తేమ శాతం

# 12కు మించొద్దు

- మార్కెట్ యార్డ్, జిన్నింగ్ మిల్లులకు తరలించే ముందే చూసుకోవాలి
- రైతులకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచన
- తేమ శాతం మించితే కనీస మద్దతు ధర కోల్పోతారని వ్యాఖ్య
- పెసర, మినుము, సోయాబిన్‌ను మద్దతు ధరకు కొనాలని కేంద్ర మంత్రికి విజ్ఞప్తి

ప్రజాపక్షం/హైదరాబాద్



పత్తి రైతులు తమ పంటను మార్కెట్ యార్డుకు, జిన్నింగ్ మిల్లుకు తరలించే ముందు పత్తి తేమ 12 శాతం మించకుండా చూసుకోవాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతులకు సూచించారు. తేమ 12 శాతం మించితే కనీస మద్దతు ధర పొందే అవకాశం ఉండదని, మార్కెట్ యార్డు లేదా జిన్నింగ్ మిల్లులకు రాకముందే తేమ శాతాన్ని సరిచూసుకోగలరని మంత్రి రైతులను కోరారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని తేమ శాతం ఎక్కువ ఉన్న కూడా పత్తి పంటను కొనాలని కేంద్రంపై ఒత్తిడి తెస్తున్నామని ఇందుకు సంబంధించి ఈనెల 25న కేంద్ర జౌళిశాఖ మంత్రి గిరిరాజ్ సింగ్ చౌహాన్‌కు లేఖ రాయడం జరిగిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పత్తి రైతులకు గరిష్ట మద్దతు ధర

తరువాయి 2లో

# ఖమ్మం ఎరుపెక్కాలి

- సిపిఐ శతాబ్ది వేడుకల ముగింపు ఉత్సవాలను అట్టహాసంగా నిర్వహించుకుందాం
- పార్టీ శ్రేణులకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు పిలుపు
- ఎల్‌ఐసి సొమ్మును కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అదానీకి ధారాదత్తం చేయడం పట్ల ఆగ్రహం



ప్రజాపక్షం/హైదరాబాద్

సిపిఐ శతాబ్ది వేడుకల్లో భాగంగా డిసెంబర్ 26న ఖమ్మంలో ముగింపు ఉత్సవాలను ఆట్టహాసంగా నిర్వహించుకుందామని, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎంఎల్‌ఏ కూనంనేని సాంబశివరావు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఖమ్మం గుమ్మం ఎరుపెక్కేలా పార్టీ ప్రజా సంఘాలు పనిచేయాలని కోరారు. సోమవారం సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు పశ్య పద్మ అధ్యక్షతన మఖ్దూం భవన్‌లో జరిగిన పార్టీ ప్రజా సంఘాల సమావేశానికి కూనంనేని సాంబశివరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు, ఇటి నర్సింహ, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు

తరువాయి 2లో


డ్రగ్స్‌ను నిర్మూలించేందుకు నిరంతర పోరాటం 03





యుద్ధ తరహా పరిస్థితులకు సిద్ధం 05






## జూబ్లీహిల్స్‌లో ప్రచారం

# మరింత ముమ్మరం

- కాంగ్రెస్ శ్రేణులకు మీనాక్షి నటరాజన్ దిశనిర్దేశం
- అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచన
- బిఆర్‌ఎస్ దుష్ప్రచారాన్ని ఎండగట్టాలని వివిధ డివిజన్‌ల బాధ్యులకు ఉపదేశం

ప్రజాపక్షం/హైదరాబాద్

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయం సాధించేందుకు ఎన్నికల ప్రచారాన్ని మరింత ముమ్మరం చేయాలని ఎఐసిసి రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్ అన్నారు. టిపిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేశ్ కుమార్ గౌడ్ అధ్యక్షతన సోమవారం బేగంపేట్ టూరిజం ప్లాజాలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మీనాక్షి నటరాజన్, ముఖ్యమంత్రి సలహాదారు వేం.నరేందర్ రెడ్డి,వివిధ డివిజన్‌ల బాధ్యతలు చేపట్టిన మంత్రులు, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, కార్పొరేషన్‌లు హాజరయ్యారు. ఈ సమావేశంలో

తరువాయి 2లో

## దాడులపై వార్తలు వస్తున్నా

# చలనం లేదా?

**వీధి కుక్కల కేసులో రాష్ట్రాలపై సుప్రీంకోర్టు ఫైర్**

**న్యూఢిల్లీ :** వీధి శునకాల కేసులో తమ ఆ దేశాలు పాటించని రా ష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలపై సుప్రీంకో ర్టు ఆగ్రహం వ్యక్తం చే సింది. ఆగస్టు 22న ఉ త్తర్వులిస్తే, ఇప్పటివర కు కౌంటర్ ఎందుకు దాఖలు చేయలేదని ఆక్షేపించింది. వీధి శునకాల బెడద కేసులో ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్, బెంగాల్, తెలంగాణ మాత్రమే కౌంటర్ అఫిడవిట్లను దాఖలు చేశాయని జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతా,జస్టిస్ ఎన్‌వి అంజరియాల తో కూడిన త్రిసభ్య ధర్మాసనం విచారణ సందర్భంగా పేర్కొంది. ఆదేశాలు పా టించని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల ప్రధాన కార్యదర్శులు నవంబర్ 3న తమ ఎదుట హాజరుకావాలని ధర్మాసనం ఆదేశించింది. వీధికుక్కల దాడులపై రోజూ మీడియాలో వార్తలు వస్తున్నా, చలనం లేదా అని ధర్మాసనం ఆక్షేపించింది. ఇన్ని రోజులు కౌంటర్ ఎందుకు దాఖలు చేయలేదో వివరణ ఇవ్వాలని ఈ సందర్భంగా పేర్కొంది. సిఎస్‌లు హాజరుకాకపోతే తదుపరి చర్యలకు ఆదేశిస్తామని జస్టిస్ విక్రమ్‌నాథ్ అన్నారు. వివరణ సంతృప్తికరంగా లేకున్నా,


తరువాయి 2లో



## 53వ సిజెఐగా

# జస్టిస్ సూర్యకాంత్

- కేంద్ర న్యాయశాఖకు సిఫారసు చేసిన ప్రస్తుత సిజెఐ గవాయ్
- రాష్ట్రపతి ఆమోదిస్తే నవంబరు 24న సూర్యకాంత్ ప్రమాణం



**న్యూఢిల్లీ :** తదుపరి భారత ప్రధాన న్యాయమూర్తి (సిజెఐ)గా జస్టిస్ సూర్యకాంత్ పేరును కేంద్ర న్యాయశాఖకు సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి భూషణ్ రామకృష్ణ (బిఆర్) గవాయ్ సిఫారసు చేశారు. ప్రస్తుత సిజెఐ బి.ఆర్.గవాయ్ తర్వాత సుప్రీంకోర్టులో రెండవ అత్యంత సీనియర్ జడ్జిగా జస్టిస్ సూర్యకాంత్ ఉన్నారు. ఈ ఏడాది మే 14న సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పదవీ స్వీకార ప్రమాణం చేసిన బి.ఆర్.గవాయ్ పదవీకాలం నవంబరు 23తో ముగియనుంది. ఈ నేపథ్యంలో రాష్ట్రపతి ఆమోదిస్తే నవంబరు 24న జస్టిస్ సూర్యకాంత్ 53వ భారత ప్రధాన న్యాయమూర్తిగా ప్రమాణం చేయనున్నారు. ఈమేరకు సిఫారసు చేస్తూ కేంద్ర న్యాయశాఖకు ఒక లేఖ పంపించడం జరిగిందని అత్యున్నత న్యాయస్థానం విడుదల చేసిన ఒక ప్రకటన తెలిపింది.2019, మే 24 సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పదోన్నతి పొందిన జస్టిస్ సూర్యకాంత్ దాదాపు 15నెలల కాలం పాటు సిజెఐగా పదవిలో ఉండి దాదాపు 15నెలల పాటు పదవిలో కొనసాగుతారు. 2027 ఫిబ్రవరి 9న పదవీవిరమణ చేయనున్నారు. సుప్రీంకోర్టు జడ్జి పదవీ విరమణ వయస్సు 65సంవత్సరాలుగా నిర్దేశించి విషయం తెలిసిందే. తన వారసుడిగా

తరువాయి 2లో

# దూసుకొస్తున్న ‘మోంతా’ తుపాను

- నేడు కాకినాడ వద్ద తీరం దాటే అవకాశం
- రైళ్లు, విమాన సర్వీసుల రద్దు ఎపిలో విద్యాసంస్థలకు సెలవు
- సహాయక శిబిరాలకు తీర ప్రాంత ప్రజల తరలింపు



**అమరావతి/హైదరాబాద్ :** ‘మోంతా’ తుపాను దూసుకొస్తోంది. గంటకు 17 కిలోమీటర్ల వేగంతో కదులుతోంది. సముద్ర తీర ప్రాంతమంతటా తీవ్ర అలజడి నెలకొంది. తుపాన్ ప్రస్తుతం చెన్నైకి 480కి.మీ, కాకినాడకి 530కి.మీ., విశాఖపట్నానికి 560 కి.మీ దూరంలో కేంద్రీకతమై ఉంది. పశ్చిమ వాయవ్య దిశగా కదులుతూ మంగళవారం ఉదయానికి తీవ్ర తుపానుగా మారే అవకాశం ఉందని, రాత్రికి కాకినాడ సమీపంలో తీరం దాటనున్నట్లు వాతావరణ శాఖ ఇప్పటికే అంచనా వేసింది. ఈ సమయంలో గంటకు 90 110 కి.మీ వేగంతో గాలులు వీచే అవకాశం ఉన్న నేపథ్యంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ సూచించింది. ఈ ప్రభావంతో కోస్తా జిల్లాల్లో ఈదురు గాలులతో కూడిన భారీ వ ర్షాలు కురుస్తున్నాయి. తుపాను తీరానికి దగ్గరవుతున్నా కొద్దీ ప్రభా వం మరింత పెరుగుతుందని ఎపి విపత్తుల నిర్వహణ సంస్థ ఎండి ప్రఖర్ జైన్ వెల్లడించారు. ఇప్పటికే తుపాను ప్రభావం ఉన్న అన్ని జిల్లాల్లో విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించగా, కోస్తా మీదుగా ప్రయాణించే అనేక రైళ్ళను దక్షిణ మధ్య రైల్వే రద్దు చేసింది. దాదాపు 97 రైళ్లు రద్దయ్యాయి. ప్రజలు అత్యవసరమైతేనే రైళ్లలో

తరువాయి 2లో

## తెలంగాణలో భారీ వర్షాలు!

రాష్ట్రంలో రాగల నాలుగు రోజులు భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు హెచ్చరించారు. అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న జిల్లాలకు ఎల్లో, ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేశామన్నారు. సోమవారం నల్లగొండ, సూర్యాపేట, మహబూబాబాద్, నాగర్ కర్నూల్ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్లగొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ

తరువాయి 2లో



# ప్రపంచం
WORLD NEWS

## ఆంక్షలు, నిరసనల మధ్య రేపు టాంజానియా ఎన్నికలు

**దోడోమా:** తూర్పు ఆఫ్రికాదేశం టాంజానియాలో అక్టోబరు 29న సార్వత్రిక ఎన్నికలు జరుగుతాయి. దేశాధ్యక్షురాలు సమియా సులుహు హస్సన్ (65) మరోసారి అధ్యక్ష పదవి గెలుచుకునేందుకు ఉవ్విళ్ళూరుతున్నారు. 2021 మార్చిలో ఆమె పదవీ చేపట్టారు. దేశంలో ఆమెకు వ్యతిరేకత ఉన్నప్పటికీ అణచివేత చర్యలు కొనసాగుతున్నాయి. ఆమెకు వ్యతిరేకంగా నిరసనలు కూడా వ్యక్తం అవుతున్నాయి. నిరసకు పోలకరాలుగా ఆమె పేరు పొందారు. కొందరు ప్రతిపక్ష నాయకులు జైలుపాలయ్యారు. తీవ్ర ఆంక్షల మధ్య దేశంలో ఎన్నికలకు రంగం సిద్ధమైంది. టాంజానియా జాతీయ అసెంబ్లీలో 393 స్థానాలున్నాయి. 264 స్థానాలకు ఎన్నికలు జరుగుతాయి. మహిళల కోసం 113 స్థానాలు రిజర్వు చేశారు. దేశాధ్యక్షురాలు పదిమందిని నామినేట్ చేస్తారు. ఒక ఎక్స్-ఆఫీషియో సభ్యుడు ఉంటారు. అటానమస్ ఐలాండ్ జాంజిబార్ నుండి ఐదుగురు సభ్యులు ఉంటారు.

# గాజాలో అంతర్జాతీయ దళాల అవసరమేంటి?

### నిలదీసిన జోర్డాన్ రాజు అబ్దుల్లా

**అమ్మన్:** గాజాలో అంతర్జాతీయ దళాలను మోహరించాల్సిన అవసరం ఏమిటని జోర్డాన్ రాజు అబ్దుల్లా-2 నిలదీశారు. గాజాలో అంతర్జాతీయ శాంతిదళాల పేరుతో సైన్యాన్ని మోహరించాల్సిన అవసరం లేదని ఖరాఖండీగా చెప్పారు. గాజాకు తమ దేశ సైన్యాన్ని పంపించేది లేదని స్పష్టం చేశారు. ఒక ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ, గాజాతో రాజకీయంగా తమదేశం చాలా సాన్నిహిత్యంగా ఉంటుందని, అందువల్ల తాము సైన్యం మోహరింపునకు దూరంగా ఉంటామన్నారు. జోర్డాన్‌లో సగానికిపైగా పాలస్తీనియన్లు ఉన్నారన్నారు. పైగా అనేక దశాబ్దాలుగా లక్షల మంది పాలస్తీనా శరణార్థులు జోర్డాన్‌లో తలదాచుకుంటున్నారని చెప్పారు. గతంలో జరిగిన యుద్ధాల నుండి పారిపోయిన 20.30 లక్షల మంది పాలస్తీనియన్లను జోర్డాన్ స్వీకరించి ఆశ్రయం ఇచ్చిందని గుర్తుచేశారు. వివిధ దేశాలతో కూడిన అంతర్జాతీయ దళాలను గాజాలో భద్రత నిమిత్తం మోహరించాల్సిన అవసరం ఏమిటి? అని ఆయన ప్రశ్నించారు. గాజాలో మోహరించనున్న దళాలు పంపాలని కోరితే తిరస్కరించాలని ఆయన అన్నారు. ఒకవేళ ట్రంప్ శాంతి సాధన పేరుతో దళాలను మోహరించాలని చూస్తే ఆ జోలికి ఎవ్వరూ వెళ్ళరన్నారు. ఒకవేళ గాజాలోపల గాజా పోలీసులతో కలిసి కూర్చుని వారికి శిక్షణ ఇవ్వాలని అనుకుంటే అందుకు ఈజిప్టు, జోర్డాన్ దేశాలు సిద్ధంగా ఉంటాయని, కానీ గాజా చుట్టూ మోహరించి అంతర్జాతీయ దళాలు కాపలా కాసేందుకు రమ్మని పిలిస్తే మాత్రం అది సాధ్యపడే విషయం కాదని అన్నారు. గాజాలో హమాస్-ఇజ్రాయెల్ లేదా హమాస్, ఇతర మధ్య సంఘర్షణ కొనసాగించేందుకు అమెరికా ప్రయత్నం చేస్తున్నట్లు కనిపిస్తోందన్నారు. గాజాలో ట్రంప్ ప్రతిపాదించిన శాంతి సూత్రాల ప్రకారం పాలస్తీనాలో ప్రభుత్వాన్ని స్థిరీకరించేందుకు పోలీసులకు శిక్షణ ఇచ్చేందుకు, వారి భద్రతను పెంపొందించేందుకు శిక్షణలకు మాత్రం తాము సిద్ధంగా ఉన్నామన్నారు.

**రెడ్‌క్రాస్-ఈజిప్టు సాయంతో నిర్జీవ బందీలకోసం హమాస్ గాలింపు**

గాజా: రెడ్‌క్రాస్-ఈజిప్టు సహాయంతో ఇజ్రాయెల్‌కు చెందిన బందీల మృతదేహాల గాలింపు చర్యలను హమాస్ సంస్థ ఉద్ధృతం చేసింది. అక్టోబరు 11వ తేదీన హమాస్-ఇజ్రాయెల్ మధ్య ట్రంప్ కుదిర్చిన 20 అంశాల శాంతి ఒప్పందం మొదటి దశ అమలులోకి వచ్చింది. ఆ తర్వాత ఇప్పటివరకూ 20 మంది సజీవ బందీలను, మరో 15 మంది నిర్జీవ బందీలను ఇజ్రాయెల్‌కు హమాస్ స్వాధీనం చేసింది. గడచిన మంగళవారం తర్వాత ఇప్పటివరకూ మృతదేహాలను హమాస్ స్వాధీనం



చేయలేదు. మరణించిన ఇజ్రాయెల్ బందీలలో నలుగురి మృతదేహాలు ఎక్కడున్నాయో తమకు తెలియడంలేదని, వాటి జాడ తెలుసుకునేందుకు, వాటిని తవ్వి తీసేందుకు భారీ సాంకేతిక పరికరాలు, క్రేన్లు కావాలని హమాస్ అడుగుతున్నది. ఇందుకు తిరస్కరించిన ఇజ్రాయెల్ ఎట్టకేలకు అంగీకరించడంతో ఆదివారంనాడు ఈజిప్టు భారీ ఎత్తున తవ్వకం పరికరాలను గాజాకు తరలించింది. రెడ్‌క్రాస్, ఈజిప్టు బృందాల సాయంతో హమాస్ మృతదేహాల కోసం గాలింపు ప్రారంభించింది. ఈ పరిణామాలను అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కూడా పర్యవేక్షిస్తున్నారు.

బందీల మృతదేహాలు ఎక్కడున్నాయో హమాస్‌కు తెలుసుననీ, ఉద్దేశపూర్వకంగానే హమాస్ జాప్యం చేస్తోందని ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజిమన్ నెతన్యాహూ ఆరోపణలు చేస్తున్నారు. శత్రువుపై దాడి చేయడానికి తమకు ఎవ్వరి అనుమతీ అవసరం లేదని, లొంగిరాకపోతే హమాస్‌పై తిరిగి దాడులు చేస్తామని ఆయన పదే పదే హెచ్చరిస్తున్నారు. హమాస్-ఇజ్రాయెల్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిందని అక్టోబరు తొమ్మిదో తేదీన ట్రంప్ ప్రకటించారు. కాల్పుల విరమణ ఒప్పందం అమలులోకి వచ్చిన 16 రోజుల తర్వాత కూడా గాజాలో ఇజ్రాయెల్ దాడులు ఏదో ఒకరూపేణా కొనసాగుతున్నాయి. ఈ 16 రోజుల దాడుల్లో 80 మంది పైగా మరణించారు.

**ఆహారం కోసం ఆగని పోరాటం**

గాజాలో కాల్పుల విరమణ ఒప్పందం అమలులోకి వచ్చి రెండు వారాలుద దాటిపోయిన తర్వాత కూడా పాలస్తీనా ప్రజలు లక్షలమంది ఆకలిపోరాటం చేస్తున్నారు. శుద్ధమైన త్రాగునీటికోసం ఎదురుచూస్తున్నారు. గాజాలోకి చాలా పరిమితంగా ఆహారం, ఇతర మానవతాసహాయ లారీలు ప్రవేశిస్తున్నాయి. రఫా క్రాసింగ్‌ను తెరిచేందుకు ఇజ్రాయెల్ తీవ్ర ఆంక్షలు విధించింది. నిర్జీవ బందీలు మిగిలిన 13 మందినీ స్వాధీనం చేస్తేనే తెరుస్తామని భీష్మించడంతో గాజాలో లక్షలమంది ఇంకా ఆకలి కేకలు పెడుతున్నారు. 15 వేలమంది పైగా ప్రజలు, ముఖ్యంగా పిల్లలను విదేశాలలో మెరుగైన చికిత్స కోసం తరలించాల్సి ఉంది. ఐక్యరాజ్యసమితి అధికారులు ఈ అవకాశం కోసం ఎదురుచూస్తున్నారు.

# కామెరూన్‌లో హింస, నిరసనలమధ్య ప్రపంచ వృద్ధనేత పాల్‌బియా ఎనిమిదోసారి గెలుపు

**యౌండే:** సెంట్రల్ ఆఫ్రికాలో నైజీరియా పొరుగు దేశం కామెరూన్‌లో ఓట్ల లెక్కింపు నిజాయతీగా జరగాలని కోరుతూ ప్రజలు, ప్రతిపక్షాలు చేపట్టిన నిరసన ప్రదర్శనలు హింసాత్మకంగా మారాయి. ఈ నిరసన ప్రదర్శనల్లో భద్రతా దళాలతో జరిగిన ఘర్షణల్లో నలుగురు మరణించారు. ఈ పరిణామాలమధ్య అత్యంత వివాదాస్పదమైన ఎన్నికల్లో దేశాధ్యక్షుడిగా పాల్ బియా (92) వరుసగా ఎనిమిదోసారి ఎన్నికైనట్లు ప్రకటన వెలువడింది. మొత్తం 10 రీజియన్లకుగాను ఏడు రీజియన్లలో ఆయన గెలిచారు. ఆయనకు 53.7 శాతం ఓట్లు వచ్చాయి. ఆయన ప్రధాన ప్రత్యర్థి ఇస్సా చిరోమా బకారీకి 35.2 శాతం ఓట్లు లభించాయి. ఓటింగ్ జరిగిన తర్వాత (15 రోజులక్రితం) దేశాధ్యక్షుడుగా తానే గెలిచానని చిరోమా తనంతట తానే ప్రకటించుకున్నారు. పోలింగ్ ప్రక్రియలో మోసాలు జరిగాయని ఆయన ఆరోపించారు. పలు ఆంక్షలమధ్య ఈ పోలింగ్, ఓట్ల లెక్కింపు జరిగింది. ఇంగ్లీషు మాట్లాడే బమెండా సిటీ వంటి ప్రాంతాలను ఓటింగ్ నుండి మినహాయించారు. దీంతో ప్రజా నిరసన వెల్లువెత్తింది.

దీర్ఘకాలంగా దేశాధ్యక్షుడుగా ఉన్న పాల్ బియా 1980లో ఏకపార్టీవిధానం ప్రకటించారు. ఆ తర్వాత ఒత్తిళ్ళకు తలొగ్గి 1990లో బహుళపార్టీ విధానాన్ని సమ్మతించారు. ఐనప్పటికీ ఆయన అణచివేత విధానాలు అనుసరించారు. ఈ ఎన్నికలకు ముందునుండీ దేశంలో



ప్రతిపక్షాలు ఆయనను వ్యతిరేకిస్తున్నాయి. కొత్త మార్పులు రావాలని కోరుకుంటూ ప్రతిపక్షాల మద్దతుతో భారీ నిరసన ప్రదర్శనలు జరుగుతున్నాయి. ఈ పరిణామాలమధ్య దేశాధ్యక్షుడిగా పాల్ బియా ఎన్నికైనట్లు రాజ్యాంగ మండలి సోమవారం ప్రకటించింది. ఆయనకు 53 శాతం ఓట్లు లభించినట్లు ప్రకటించింది. దీంతో ప్రపంచంలో అత్యంత వృద్ధుడైన దేశ నాయకుడుగా పాల్ బియా రికార్డుల్లోకి ఎక్కారు. ఆయన వయసు 92 సంవత్సరాలు. మరో ఏడు సంవత్సరాలపాటు ఆయన అధికారంలో కొనసాగుతారు. 1982 నుండి ఆయన దేశాధ్యక్ష పదవిలో కొనసాగుతున్నారు. కామెరూన్‌లో అక్టోబరు 12వ తేదీన అధ్యక్ష ఎన్నికలకు పోలింగ్ జరిగింది. ఆ దేశంలో 80 లక్షలమంది ఓటర్లు ఉన్నారు. ప్రజలకు సన్నిహితంగా ఉంటూ తమ సమస్యలు విని పరిష్కరించే నాయకులు కావాలని ఓటర్లు తమ అభిప్రాయాలను ఇప్పటికే వ్యక్తం చేశారు.

# కొనుగోళ్లపై అప్రమత్తం
(మొదటి పేజీ తరువాయి)

రవాణా సదుపాయాన్ని ఏర్పాటు చేయాలని, 30 నుండి 45 రోజుల వరకు ధాన్యం కొనుగోళ్లలో అధికార యంత్రాంగం సమిష్టిగా పని చేయాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యానికి త్వరితగతిన చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకోవాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాలపై నిరంతర పర్యవేక్షణ జరపాలని, ధాన్యం కొనుగోలులో రైతులకు ఎక్కడా ఆటంకాలు కలగకుండా చూడాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎప్పటికప్పుడు కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు, పౌరసరఫరాల శాఖాధికారులు సందర్శించి అక్కడి పరిస్థితులను ఎప్పటికప్పుడు పరిశీలించాలని, ధాన్యం కొనుగోలు సమయంలో అవినీతి చోటు చేసుకుంటే ఉపేక్షించేది లేదని, అవినీతి ఆరోపణలు వస్తే చర్యలు కఠినంగా ఉంటాయని ఆయన హెచ్చరించారు.

ధాన్యం కొనుగోలు ప్రక్రియను అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ ఈ తరహా ఆరోపణలకు తావు లేకుండా చూడాలని, ఇది రైతు పక్ష పాత ప్రభుత్వమని, ఏ కారణం చేతనైనా రైతులకు నష్టం వాటిల్లితే ప్రభుత్వం చూస్తూ ఊరుకోదని మంత్రి స్పష్టం చేశారు. అకాల వర్షాలు సంభవిస్తున్న నేపథ్యంలో వరి కోతలు నిలిపివేస్తే రైతులకు ఇబ్బంది ఉండదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 8,342 ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు నిర్ణయించామని, ఇప్పటి వరకు 4,428 కొనుగోలు కేంద్రాలు ప్రారంభమయ్యాయని, మిగిలిన 3,814 కొనుగోలు కేంద్రాల ప్రారంభానికి ఏర్పాట్లు చేస్తున్నాన్నారు.

ఇప్పటివరకు వరకు 22,433 మంది రైతుల నుండి ప్రభుత్వం 1,80,452 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసిందని, అందులో దొడ్డు రకం 73,628 మెట్రిక్ టన్నులు,సన్నాలు 1,06,824 మెట్రిక్ టన్నులు, ఇప్పటి వరకు కొనుగోలు చేసిన ధాన్యం విలువ రూ.431.09 కోట్లు ఉంటుందని మంత్రి వివరించారు.

# మాలీలో చమురు సంక్షోభం

**బమకో:** పశ్చిమ ఆఫ్రికాలో ఆల్జీరియా పొరుగుదేశం మాలిలో చము రు సంక్షోభం తలెత్తింది. ప్రభుత్వం అధికారికంగా ఈ విషయం వెల్లడించింది. రెండు వారాలపాటు దేశంలో స్కూళ్ళు, విశ్వవిద్యాలయాలను మూసివేస్తున్నట్లు మాలి సైనిక ప్రభుత్వం ప్రకటించింది. ఐతే ప్రభుత్వ వాహనాలు, ప్రభుత్వ రవాణా, అత్యవసర సేవా విభాగాలకు మాత్రం చమురు సరఫరా చేస్తామని సంబంధిత మంత్రి సోమవారం ప్రకటించారు.అల్-ఖైదా ఉగ్రవాద సంస్థకు అనుబంధంగా పనిచేసే నస్రల్ ఉల్ ఇస్లాం, వా అల్ ముస్లిమీన్ సంస్థలు మాలీలోకి సెనెగల్, ఐవరీకోస్ట్‌ల నుండి వచ్చే చమురు, ఇతర కీలక సరఫరాలను లక్ష్యంగా చేసుకుని దాడులు చేస్తున్నాయి. గడచిన రెండు నెలలుగా ఈ దాడులుజరుగుతున్నాయి. గ్రామీణ ప్రాంతాలలో చమురు కొనుగోళ్ళను నిలిపివేస్తూ మాలీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసి ఉగ్రవాదులను కట్టిడి చేసేందుకు యత్నించడంతో దేశంలోకి వచ్చే చమురు రవాణా వ్యవస్థలపై ఈ దాడులు జరుగుతున్నాయి.

# అర్జెంటీనా మధ్యంతర ఎన్నికల్లో అధికార జేవియర్ మిలేయ్ గెలుపు

**బ్యూనస్ ఐర్స్:** అర్జెంటీనాలో జరిగిన మధ్యంతర శాసనసభ ఎన్నికల్లో దేశాధ్యక్షుడు జేవియన్ మిలేయ్‌కి చెందిన అధికారపార్టీ ఘన విజయం సాధించింది. దీంతో దేశంలో మరిన్ని సంస్కరణలు ప్రవేశపెడతామని జేవియర్‌మిలేయ్ ప్రకటించారు. ఇటీవలికాలంలో ఆయనకు పాపులారిటీ తగ్గింది. కానీ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఆయనకు ఆర్థికంగా దేశం కోలుకునేందుకు ఒక పెద్ద ప్యాకేజీని ప్రకటించారు. ఆ తర్వాత మిలేయ్ విమర్శలు ఎదుర్కొన్నారు. ప్రజలకు సబ్సిడీలలో కోతలు పెట్టినప్పటికీ ద్రవ్యోల్బణం సమస్య నుండి బయట పడేందుకు వారికి ఉపశమనం కలిగిందని విశ్లేషకుల అంచనా. దేశంలో ఆర్థిక సంస్కరణలను ముందుకు తీసుకువెళ్ళేందుకు ప్రజల ఆయనకు భారీ మద్దతు తెలియజేశారు. మిలేయ్ పాలనను తిరస్కరిస్తే దేశంలో ఆర్థిక సంక్షోభం తిరిగి వస్తుందని ప్రజలు భయపడి ఉంటారని ఒక రాజకీయ విశ్లేషకుడు పేర్కొన్నారు. కాగా అర్జెంటీనా పోలింగ్ సంస్థ జుబాన్ కార్డోబా డైరెక్టర్ గుస్తావో కార్డోబా స్పందిస్తూ, ఈ ఫలితాలను చూసి తాను ఆశ్చర్యపోతున్నాననీ, దేశంలో గత ప్రభుత్వాల తరహాలోనే మళ్ళీ సంక్షోభం తిరిగి వచ్చే అవకాశాలు ఉన్నాయని అంచనావేశారు.

# సందేహాస్పదం
(మొదటి పేజీ తరువాయి)

జాబితాల ప్రక్షాళన కార్యక్రమాన్ని సరిదిద్దడంకోసం సుప్రీంకోర్టు అనేకసార్లు జోక్యం చేసుకోవాల్సి వచ్చిందని గుర్తుచేశారు. ''ఓటర్ల జాబితాల ప్రక్షాళన ఎక్కడ జరిగినాగానీ, ఎన్నిక సంఘం ఉద్యోగులు ప్రతి ఇంటికీ వెళ్ళి కొత్త ఓటర్లను జాబితాలో చేర్చుకుంటారు, తొలగించాల్సిన ఓట్లను తొలగిస్తారు, కానీ బిహార్‌లో ఒక్క కొత్త ఓటరును కూడా జాబితాల్లో చేర్చలేదు, అదేవిధంగా ఈ ప్రక్షాళన సందర్భంగా 65 లక్షలమంది ఓటర్లను జాబితాల నుండి తొలగించారు. ఈ ప్రక్రియవల్ల అనేక ప్రశ్నలు తలెత్తాయి, అనేక సందేహాలు ఎంతోమందికి వచ్చాయి, వాటికి సమాధానాలు దొరకలేదు'' అని పవన్ ఖెరా ఘాటుగా స్పందించారు.

కర్ణాటక రాష్ట్రం అలంద్ అసెంబ్లీ నియోజకవర్గంలో ఓట్ల చోరీ బయట పడిన తర్వాత, ఓటర్ల జాబితాల నుండి అలాంటి పేర్లు తొలగించేందుకు కేంద్రీకృత కార్యక్రమాన్ని కొనసాగించామని సిట్ చెప్పింది. సిట్ దర్యాప్తు నివేదిక తర్వాత ఆ వివరాలన్నీ మా దృష్టికి వస్తాయని, అప్పుడు స్పందిస్తామని అన్నారు.

# తెలంగాణలో భారీ వర్షాలు!
(మొదటి పేజీ తరువాయి)

గద్వాల జిల్లాల్లో మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. మంగళవారం పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. ఆయా జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేశామన్నారు. నిర్మల్, నిజామాబాద్, కొత్తగూడెం, ఖమ్మం, నల్లగొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, యాదాద్రి భువనగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, నాగర్ కర్నూల్ జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. బుధవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో అక్కడక్కడ అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వివరించారు. మంచిర్యాల, నిర్మల్, కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయన్నారు. గురు, శుక్రవారాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు చెప్పారు.

# 12కు మించొద్దు
(మొదటి పేజీ తరువాయి)

అందించేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి అనుమతులు వచ్చే వరకు పత్తి రైతులు తమ పత్తిని అమ్ముకునేముందు తేమశాతాన్ని 12 శాతం మించకుండా చూసుకోవాలన్నారురు. కపాస్ కిసాన్ యాప్‌లో రిజిస్ట్రర్ చేసుకోవడం కోసం ప్రభుత్వం నియమించిన ప్రత్యేక అధికారిక బృందాలు జిల్లాలో పర్యటిస్తుంటారని, ఏఈఓలు, మార్కెట్ సెక్రటరీలు, జిల్లా మార్కెటింగ్ అధికారులు రైతులకు అందుబాటులో ఉంటాలని ఆదేశించారు. ఎలాంటి సమస్యలు తలెత్తిన వెంటనే అందుబాటులో ఉన్న అధికారులను సంప్రదించవలసిందిగా రైతులను మంత్రి కోరారు.

అదేవిధంగా రైతుల సౌకర్యం కోసం టోల్ ఫ్రీ నెంబర్ 1800 599 5779 ని మార్కెటింగ్ శాఖ ఏర్పాటు చేసిందని, రైతులకు ఎలాంటి సందేహాలు, ఫిర్యాదులు ఉన్నా ఈ నెంబర్ ను వెంటనే సంప్రదించగలరని రైతులకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. కాగా రాష్ట్రంలో పెసర, మినుము పంటలు 100 శాతం, సోయాబీన్ పంటలను 50 శాతం వరకు కనీస మద్దతు ధర (ఎంఎస్‌పి) కింద కొనుగోలు చేసేందుకు అనుమతులు ఇవ్వాలని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు.

సోమవారం కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌తో జరిగిన వీడియో కాన్ఫరెన్స్‌లో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ మొక్కజొన్న, జొన్న పంటలను కూడా కనీస మద్దతు ధర పథకంలో చేర్చాలని మరొక్క సారి విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా పిఎస్ఎస్ కింద చేపట్టనున్న పంటల కొనుగోలుకు వెంటనే అనుమతులు ఇవ్వాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో మంత్రి తుమ్మల తో పాటు పాల్గొన్న వ్యవసాయశాఖ డైరెక్టర్, మార్కెటింగ్ డైరెక్టర్, టీజీ మార్క్‌ఫెడ్ మేనేజింగ్ డైరెక్టర్‌లు పాల్గొన్నారు.

# ఖమ్మం ఎరుపెక్కాలి
(మొదటి పేజీ తరువాయి)

కలవేణ శంకర్, బాలనరసింహ, వి.ఎస్ బోస్. రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, ఎంఎల్‌సి నెల్లికంటి సత్యం హాజరయ్యారు. కూనంనేని మాట్లాడుతూ సిపిఐ 100 సంవత్సరాల ప్రస్థానంలో అనేక పోరాటాలు, ఉద్యమాలు నిర్మించిందని, తెలంగాణ సాయుధ పోరాటం నడిపి రజాకార్లను తరిమికొట్టిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీదన్నారు. దున్నేవానికే భూమి నినాదంతో దొరల గడిలను బద్దలు కొట్టి, పేదవాడికి భూములు పంచిందని, అధికారం లేకున్నా పేద ప్రజల పక్షాన నిలబడి వారికోసం, వారి హక్కుల కోసం నిరంతరం కృషి చేస్తున్నదని కమ్యూనిస్టు పార్టీ అని తెలిపారు. డిసెంబర్ 26న ఖమ్మం వేదికగా జరిగే సిపిఐ శత వసంతాల ఉత్సవ ముగింపు సభ ఓ చారిత్రాత్మక ఘట్టంగా మిగిలిపోతుందని, ఇందుకోసం ప్రతి ప్రజాసంఘం నడుం బిగించాలని చెప్పారు. సిపిఐ పోరాటాలను ఉద్యమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని, అన్ని వర్గాల ప్రజలకు సిపిఐ చరిత్రను వివరించాలని సూచించారు. ప్రపంచ వ్యాప్తంగా 40 కమ్యూనిస్టు దేశాల ప్రతినిధులు పాల్గొననున్నారని తెలిపారు. శతవసంతాల ముగింపు సభ వేదికగా కమ్యూనిస్టు పార్టీ మరింత పురోగమన దిశగా ముందుకు సాగాలన్నారు. 5 లక్షల మందితో జరుగే సిపిఐ బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు. ఎల్ఐసిపై కూనంనేని స్పందిస్తూ ఎల్ఐసిలో ఉన్న దేశ ప్రజల సొమ్మును కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఆదానికి ధారాదత్తం చేయడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎల్ఐసిలో ఉన్న రూ.33 వేల కోట్ల ప్రజల సొమ్మును సంక్షోభంలోఉన్న ఆదానీ కంపెనీకి కట్టబెట్టడం మోదీ ప్రభుత్వ కార్పొరేట్ అనుకూల విధానాలకు నిదర్శనమన్నారు. ప్రధాని మోదీ పరిపాలనతో దేశం తిరోగమనానికి వెళ్లిందని, కేవలం ప్రసంగాలు, మాటలు తప్పితే ప్రజలకు చేసేందేమీ లేదని విమర్శించారు.

# మరింత ముమ్మరం
(మొదటి పేజీ తరువాయి)

మీనాక్షి నటరాజన్, మహేశ్ కుమార్ గౌడ్‌లు దిశ నిర్దేశం చేశారు. జూబ్లీహిల్స్ విజయం సాధించేందుకు శక్తివంచన లేకుండా కృషి చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రజా పాలనలో అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా ప్రచారం నిర్వహించాలన్నారు.

బిఆర్ఎస్ ప్రచారంలో బిఆర్ఎస్ చేస్తున్న దుష్ప్రచారాన్ని ధీటుగా ఎండగట్టాలన్నారు. ఎన్నికలో విజయం సాధించడం ద్వారా జూబ్లీహిల్స్‌ను మరింత అభివృద్ధికి సాధ్యమవుతుందనే విషయాన్ని ఓటర్ల దృష్టికి విస్తృతంగా తీసుకపోవాలని సూచించారు. సమావేశం అనంతరం మంత్రుల నివాస ప్రాంగణాల్లో మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకటస్వామిలు తమకు అప్పగించిన స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఎవరికి వారికి బాధ్యతలను విభజించి, అప్పచెప్పారు. పోలింగ్ శాతం పెరిగేందుకు నాయకులు కృషి చేయాలని మంత్రులు సూచించారు. ప్రతి 100 మంది ఓటర్లకు ఒకరిని ఇన్‌చార్జ్‌గా నియమించుకొని, ఎప్పటికప్పుడు పర్యవేక్షించుకునే కార్యాచరణ రూపొందించాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రోడ్ షోలను విజయవంతం చేయడం ద్వారా ప్రచారంలో మరింత జోష్ నింపాలని నాయకులు, కార్యకర్తలకు మంత్రులు పిలుపునిచ్చారు.

# దుసుకొస్తున్న 'మోంతా' తుపాను
(మొదటి పేజీ తరువాయి)

ప్రయాణం చేయాలని దక్షిణ మధ్య రైల్వే పేర్కొంది. విజయవాడలో కంట్రోల్ రూమ్ ద్వారా రైళ్ల రాకపోకలు, పరిస్థితులను పర్యవేక్షిస్తున్నట్లు తెలిపింది. ప్రయాణికులు ఆయా రైళ్ల పరిస్థితులను తెలుసుకుని బయలుదేరాలని సూచించింది. భద్రత దృష్ట్యా తీసుకుంటున్న చర్యలకు ప్ర యాణికులు సహకరించాలని కోరింది. మరోప్రక్క విజయవాడ వి మానాశ్రయం మీదుగా రాకపోకలు సాగించే విమానాలను రద్దు చేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. ఢిల్లీ వెళ్లే విమానాలు మినహా.. మి గిలిన ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ సర్వీసులన్నింటినీ రద్దు చేశారు. ఈ మేరకు ఇప్పటికే ప్రయాణికులకు సమాచారం ఇచ్చినట్లు ఎయిరిండియా ప్రకటన విడుదల చేసింది.

మరోవైపు విశాఖ నుంచి వెళ్లే ఎయిరిండియా, ఇండిగో విమాన సర్వీసులు కూడా రద్దయ్యాయి. తుపాన్ ప్రభావిత జిల్లాల్లో ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా కాపాడేందుకు అధికారయంత్రాంగం విస్తృత ఏర్పాట్లు చేపట్టింది. తీర ప్రాంతమంతటా ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ దళాలు మోహరించాయి. సహాయక శిబిరాలు ఏర్పాటు చేసి, తుపాన్ ప్రభావిత ప్రజలను తరలిస్తున్నారు. ఈదురుగాలులతో కూడిన వర్షాలకు మాగాణి, మెట్ట పంటలకు భారీ నష్టం వాటిల్లింది. మొంతా తుపాను ప్రభావాన్ని, నెలకొన్న పరిస్థితులను ఎప్పటికప్పుడు ప్రజలకు చేరేలా రియల్ టైమ్‌లో సమాచారం అందించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. ఇందుకు సంబంధించి మంగళవారం ఉదయం నుంచి ప్రతీ గంటకూ తుపాను బులిటెన్లు విడుదల చేస్తూ, అప్రమత్తం చేయాలని సూచించారు.

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన చర్యలను ప్రధానికి వివరించగా, కేంద్రం నుంచి సహాయ సహకారాలు అందిస్తామని ప్రధాని భరోసా ఇచ్చారని తెలిపారు. ప్రధాని కార్యాలయంతో సమన్వయం చేసుకునే బాధ్యతను మంత్రి లోకేశ్‌కు ముఖ్యమంత్రి అప్పగించారు.

# నవంబరు 4నుంచి 'సర్'
(మొదటి పేజీ తరువాయి)

దేశంలో ఎనిమిదిసార్లు ఓటర్ల జాబితాల ముమ్మర తనిఖీ సమీక్షా కార్యక్రమాలను కేంద్ర ఎన్నికల సంఘం పూర్తిచేసిందని, ఈసారి తొమ్మిదో విడత ఈ కార్యక్రమాలను చేపట్టిందని చెప్పారు. ఇప్పటికే ఈ తొమ్మిదితో విడత 'సర్'లో మొదటి విడతను బిహార్ రాష్ట్రం లో పూర్తిచేశామని చెప్పారు. మొదటి దశలో ఎ లాంటి విజ్ఞప్తులూ లేకుండా పూర్తిచేసినట్లు చెప్పారు. ఎనిమిదో విడత ఓటర్ల జాబితాల ముమ్మర తనిఖీ సమీక్షా కార్యక్రమాలను 2002–04 సంవత్సరాలలో పూర్తి చేశామన్నారు.

**రాష్ట్రాలతో తగవులేదు...**

**ఇసి రాజ్యాంగ విధులు నిర్వహిస్తుంది**

''పశ్చిమ బెంగాల్‌లో ప్రభుత్వానికీ ఎన్నికల సంఘానికీ మధ్య ఎలాంటి ఆటంకాలు లేవు, ఎన్నికల సంఘం రాజ్యాంగబద్ధంగా తన విధులు తాను నిర్వహిస్తుంది, రాష్ట్ర ప్రభుత్వం తన బాధ్యతలు తను నిర్వహిస్తుంది'' అని సిఇసి జ్ఞానేశ్ కుమార్ అన్నారు. రాష్ట్రాలలో ప్రభుత్వాలు ఎన్నికల సంఘానికి తమ వంతు సహాయ సహకారాలను సమకూర్చాల్సి ఉంటుందని, ఎన్నికల సంఘం ఎన్నికల నిమిత్తం ఓటర్ల జాబితాలను సిద్ధం చేస్తుందని, పోలింగ్ ప్రక్రియను నిర్వహించి తన రాజ్యాంగ విధులు పాటిస్తుందని చెప్పారు.

స్థానిక ఎన్నికల జరిగేటట్లయితే కేరళలో 'సర్' ప్రక్రియను వాయిదా వేస్తారా? అని పాత్రికేయులు ప్రశ్నించగా, స్థానిక సంస్థల ఎన్నికలకు నోటిఫికేషన్‌ను ఇంకా జారీ చేయాల్సి ఉందన్నారు. బిహార్‌లో ఓటర్ల జాబితాల ప్రక్షాళన కార్యక్రమాన్ని పూర్తిచేశాం, ఆ రాష్ట్రంలో 7.42 కోట్లమందితో ఓటర్ల తుది జాబితాలు సెప్టెంబరు 30న ప్రచురించాం, ఇప్పుడు నవంబరు ఆరో తేదీన ఆ రాష్ట్రంలో ఎన్నికల ప్రక్రియ రెండు దశల్లో మొదలై 11వ తేదీ వరకూ జరుగుతుంది, నవంబరు 14న ఓట్లు లెక్కించి ఫలితాలు ప్రకటిస్తాం అని చెప్పారు.

ఎన్నికల సంఘం ఇప్పటికే రాష్ట్రాలలో ఉన్న ప్రధాన ఎన్నికల కమిషనర్లతో రెండుసార్లు సదస్సులు నిర్వహించిందని, ఇప్పటికే వారు ఓటర్ల జాబితాలను వెబ్‌సైట్లలో పొందుపరిచారని చెప్పారు.

# జస్టిస్ సూర్యకాంత్
(మొదటి పేజీ తరువాయి)

నియామకం కోసం పదవీవిరమణ చేయబోతున్న సిజెఐ సిఫారసును సముచిత సమయంలో నిర్వహిస్తారు అని కేంద్ర న్యాయ శాఖ మంత్రి చెప్పారు. ప్రస్తుత సిజెఐ పదవీ విరమణకు ఒక నెల రోజుల ముందు తన సహచర ప్రధాన న్యాయమూర్తి పేరును సిఫారసు చేయడం సాంప్రదాయకంగా వస్తోంది. హర్యానా రాష్ట్రంలోని హిస్సార్ జిల్లాలో ఒక మధ్యతరగతి కుటుంబంలో 1962 ఫిబ్రవరి 10న జన్మించారు, ఆయన సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా 2019 మే 24న అయ్యారు.

దేశంలోనే అత్యున్నత జ్యుడీషియల్ ఆఫీస్ అయిన సుప్రీంకోర్టు ధర్మాసనంలో రెండు దశాబ్దాల పాటు సేవలందించిన మంచి అనుభవం జస్టిస్ సూర్యకాంత్‌కు ఉన్నది. ఆర్టికల్ 370, వాక్‌స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్యం, అవినీతి, పర్యావరణం, లింగ సమానత్వంపై మైలురాయిగా నిలిచిపోయే తీర్పులను జస్టిస్ సూర్యకాంత్ ఇచ్చి ఉన్నారు. వలసరాజ్యాల కాలంనాటి దేశద్రోహ చట్టాన్ని నిలిపివేసిన ధర్మాసనంలో జస్టిస్ సూర్యకాంత్ ఒకరు. ప్రభుత్వ సమీక్ష జరిగే వరకూ దాని కింద కొత్త ఎఫ్ఐఆర్‌లు నమోదు చేయకూడదని ఆదేశించారు. బిహార్‌లో స్పె షల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) సమయంలో ముసాయిదా ఓటర్ల జాబితా నుండి మినహాయించబడిన 65లక్షళ మంది వివరాలను బహిర్గతం చేయాలని ఎన్నికల ప్రక్రియలో పారదర్శకతను నొక్కిచెప్పే ఒక ఉత్తర్వులో ఎన్నికల సంఘం ఆదేశించింది.

సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్లు సహా బార్ అసోసియేషన్లలో మూడింట ఒక వంతు సీట్లు మహిళల కోసం రిజర్వ్ చేయాలని ఆదేశించిన ఘనత జస్టిస్ సూర్యకాంత్‌దే అన్నారు. రక్షణ దళాల కోసం వన్ ర్యాంక్‌వన్ పెన్షన్ (ఓఆర్ఒపి) పథకాన్ని ఆయన సమర్థించారు.

1967 అలీఘర్ ముస్లిం విశ్వవిద్యాలయ మైనారిటీ హోదాను పున: పరిశీలించడానికి మార్గం సుగమం చేస్తూ ఇచ్చిన తీర్పును ఆమోదించిన ఏడుగురు న్యాయమూర్తుల ధర్మాసనంలో జస్టిస్ సూర్యకాంత్ ఒకరుగా ఉన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ 2022న పంజాబ్ పర్యటన సందర్భంగా జరిగిన భద్రతా ఉల్లంఘనను దర్యాప్తు చేయడానికి సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి ఇందు మల్హోత్రా నేతృత్వంలోని ఐదుగురు సభ్యుల కమిటీని నియమించిన ధర్మాసనంలో జస్టిస్ సూర్యకాంత్ కూడా ఒకరు. అలాంటి విషయాలకు 'ఒక జ్యుడీషియల్ శిక్షణ మైండ్ అవసరం' అని అన్నారు.

# చలనం లేదా?
(మొదటి పేజీ తరువాయి)

జరిమానాతో పాటు చర్యలకు ఆదేశిస్తామని పేర్కొన్నారు. ఢిల్లీ-ఎన్‌సిఆర్ రీజీయన్‌లో వీధి శునకాలకు సంబంధించిన అంశాన్ని కొన్ని నెలల కింద సుప్రీం కోర్టు సుమోటోగా తీసుకుంది. విచారణ సందర్భంగా దేశవ్యాప్తంగా ఈ సమస్య ఎలా ఉందనే అంశాన్ని తెలపాలని రాష్ట్రాలను, కేంద్రపాలిత ప్రాంతాలను సుప్రీంకోర్టు ఆదేశించింది. ఆదేశాలు పాటించని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. వీధి కుక్కల దాడుల వల్ల ఢిల్లీ, ఎన్‌సిఆర్ పరిధిలో రేబిస్ మరణాల సంఖ్య పెరుగుతోందని వార్తలు వచ్చాయి. దీనిని పరిగణనలోకి తీసుకున్న సుప్రీం కోర్టు, ఢిల్లీ, ఎన్‌సిఆర్ పరిధిలోని నగరాలు, పట్టణాల్లో వీధి కుక్కల కోసం 5వేలు చొప్పున శాశ్వత షెల్టర్లను ఏర్పాటు చేయాలని పేర్కొంది.

8 వారాల్లోపు అన్ని వీధి కుక్కలను షెల్టర్లకు తరలించాలని ఆగస్టు 11న జస్టిస్ జెబి పర్దీవాలా, ఆర్ మహదేవన్ ధర్మాసనం ఆదేశించింది. దీనిపై తీవ్రమైన తీవ్ర అభ్యంతరాలు, నిరసనలు వ్యక్తమవుతున్నాయి. అదే సమయంలో షెల్టర్ల నిర్వహణ కోసం భారీగా ఖర్చు అవుతుందని ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు అంచనా వేశారు. రోజూ వాటి నిర్వహణపై రూ.11 కోట్ల (ఒక్కో కుక్కపై రూ. 110) ఖర్చు వస్తుందని అన్నారు. వీధి కుక్కలకు సంబంధించిన ఆహారం, నీరు, సంరక్షణ, పారిశుధ్యం, వైద్య చికిత్స, రవాణా సౌకర్యం, విద్యుత్ సౌకర్యం, ఉద్యోగుల వేతనాలపై డబ్బును వెచ్చించాల్సి వస్తుందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలోనే క్రమంలోనే జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ సందీప్ మెహతా, జస్టిస్ ఎన్.వి.అంజరియాతో కూడిన త్రిసభ్య ధర్మాసనం ఆగస్టు 11న వచ్చిన అభ్యంతరాలపై విచారణ చేపట్టింది. రేబిస్ లక్షణాలు లేదా విపరీత ప్రవర్తన కలిగిన కుక్కలు మినహా ఇప్పటివరకు షెల్టర్లకు తరలించిన వాటిని విడుదల చేయాలని ఆదేశాలు జారీ చేసింది. వ్యాక్సినేషన్, స్టెరిలైజేషన్ చేసిన తర్వాత వాటిని ఎక్కడినుంచి తీసుకొచ్చారో అక్కడే విడిచి పెట్టాలని పేర్కొంది. షెల్టర్లకు తరలించాలని తీర్పును సవరించింది. అలాగే ఆదేశాల అమలుకు సంబంధించి అఫిడవిట్లు దాఖలు చేయాలని రెండు నెలల సమయం ఇచ్చింది.



# జనరల్
STATE & REGIONAL NEWS

## ఏం చర్యలు తీసుకునేదీ చెప్పండి

**ప్రజాపక్షం/హైదరాబాద్:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం నాగారంలోని భూదాన్, గైరాన్ భూములను ఐఏఎస్/ఐపీఎస్ ఆఫీసర్లు, వాళ్ల కుటుంబసభ్యుల పేరిట రిజిస్ట్రేషన్లు జరిగాయనే ఆరోపణల నేపథ్యంలో దీనిపై దర్యాప్తు చేయాలని ఈడీ పోలీసులకు రాసిన లేఖపై ఏం చర్యలు తీసుకున్నారో చెప్పాలని రాష్ట్రాన్ని హైకోర్టు ఆదేశించింది. దీనికి సంబంధించిన బాధ్యులపై చర్యలు ఏం తీసుకున్నారో చెప్పాలంది. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) లేఖ ఆధారంగా పోలీసులు ఏం చేయబోతున్నారో తదుపరి విచారణ నాటికి తెలియజేయాలంది. విచారణ నవంబర్ 3కు వాయిదా వేసింది. సర్వే నంబర్ 181లోని కొంత భూమిపై యాజమాన్య హక్కు ఉందని దస్తగిర్ షరీఫ్ వేసిన పిటిషన్‌ను జస్టిస్ ఎన్వీ శ్రవణ్‌కుమార్ సోమవారం విచారించారు. ఆరోపణలు ఎదుర్కొంటున్న వారంతా ప్రభుత్వంలో ఉన్నతాధికారులుగా ఉన్నారని, తప్పుడు పత్రాలు, ఫోర్జరీలతో భూదాన్ బోర్డు భూమిని కాజేసే ప్రయత్నాలను అడ్డుకోవాలని పిటిషనర్ వాదన. ఈడీ లేఖపై పోలీసులు ఏం చేయబోయేదీ తెలుసుకుని వివరాలు చెప్పేందుకు గడువు కావాలని ప్రభుత్వం కోరింది. దీంతో విచారణ వచ్చే వారానికి వాయిదా పడింది.

## మార్కెట్‌యార్డ్ కార్మికులకు న్యాయం జరిగేలా కృషి

ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో పనిచేస్తున్న కార్మికులకు న్యాయం జరిగేలా ప్రభుత్వంతో మాట్లాడి పరిష్కరిస్తానని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం తెలిపారు. వ్యవసాయ మార్కెట్ యార్డ్ హమాలీ, దడువాయి, చాటా, స్వీపర్స్ వర్కర్స్‌కు కర్నాటక రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న రూ.5 లక్షలు ఇన్సూరెన్స్ తరహాలోనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సైతం చెల్లించేలా ఒత్తిడి తీసుకురావాలని ఎంఎల్‌సి నెల్లికంటి సత్యంకు ఎఐటియుసి నేతలు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సోమవారం సిపిఐ రాష్ట్ర కార్యాలయం మఖ్దూంభవన్‌లో రాష్ట్ర అధ్యక్షులు ఎం.డి. యూసుఫ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.బాల్‌రాజ్, రాష్ట్ర కార్యదర్శులు ఎస్.విలాస్, వై.ఓమయ్య, నందూరి కరుణ కుమా రి, హమాలీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు మునీశ్వర్, ఖమ్మం జిల్లా ఎఐటియుసి కార్యదర్శి రామాంజనేయులు ఎంఎల్‌సి సత్యంను కలిసి వినతిపత్రం అందజేశారు. దీంతో ఎంఎల్‌సి సత్యం స్పందిస్తూ రాష్ట్రంలోని వ్యవసాయ మార్కె ట్ యార్డ్ హమాలీ, దడువాయి, చాటా, స్వీపర్స్ కార్మికులకు రూ.5లక్షల ఇన్సూరెన్స్‌ను అందించేలా శాసనమండలి వేదికగా తనవంతు కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా ముందువ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో పనిచేస్తున్న కార్మికుల రిటైర్‌మెంట్ వయస్సును 58 ఏళ్ల నుంచి 65 సంవత్సరాలకు పెంచడంతో వారి సమస్యలను ఎఐటియుసి ప్రతినిధుల బృందం ఎంఎల్‌సి సత్యం దృష్టికి తీసుకువచ్చారు. గత ప్రభుత్వం వ్యవసాయ మార్కెట్ యార్డులో పనిచేస్తున్న కార్మికుల ఆడపిల్లల చదువుకు రూ.5 లక్షల వరకు ఆర్థిక సహాయం చేస్తామని గొప్ప చెప్పి, అమలు మాత్రం చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి మార్కెట్ యార్డులోని పాలకవర్గంలో చట్టం ప్రకారం నియామకాలలో భాగంగా హమాలీ, దడువాయి కార్మికులను మార్కెట్ కమిటీలో నియమించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాల్సిందిగా ఎంఎల్‌సిని కోరారు.

## డ్రగ్స్‌ను నిర్మూలించేందుకు నిరంతర పోరాటం

ప్రొఫెసర్ ఎం.కోదండరామ్



**ప్రజాపక్షం/హైదరాబాద్:** సామాజిక రుగ్మతలకు మూల కారణమైన గంజాయి, డ్రగ్స్‌ను నిర్మూలించేందుకు నిరంతర పోరాటం చేయాలని టిజెఎస్ అధ్యక్షుడు, తెలంగాణ రాష్ట్ర భాష, సంస్కృతిక, సామాజిక, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు సలహా కమిటీ ఛైర్మన్ ప్రొఫెసర్ ఎం. కోదండరామ్ పిలుపునిచ్చారు. గ్రామంలో ఒకరిద్దరు చొప్పున డ్రగ్స్‌కు బానిసలవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ, తెలంగాణ ప్రజా నాట్య మండలి సంయుక్త ఆధ్వర్యంలో ''ఎంజాయ్ పేరుతో గంజాయ్'' వద్దు అనే నినాదంతో హైదరాబాద్‌లోని నిజాం కళాశాల ఆడిటోరియంలో సోమవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం 'బస్సు కళా జాత' పేరుతో రాష్ట్రవ్యాప్తంగా చేపట్టనున్న బస్సు యాత్రను కోదండరామ్ జెండా ఊపి ప్రారంభించారు. అంతకుముందు ఆడిటోరియంలో 'మనిషి విలువలు, డ్రగ్స్ భారిన పడుతున్న విద్యార్థులు' ఆ కుటుంబ పరిస్థితులపైన ప్రదర్శించిన వీది నాటకం విద్యార్థులను ఎంతో ఆకట్టుకున్నది. డ్రగ్స్‌కు సంబంధించి పలు గేయాలను ఈ సందర్భంగా తెలంగాణ ప్రజా నాట్య మండలి కళాకారులు ఆలపించారు. అనంతరం కోదండరామ్ మాట్లాడుతూ డ్రగ్స్, గంజాయి పిలువని చెడు స్నేహితులని, ఈ వ్యసనాలు మనిషి శరీరాన్ని, మెదడును, మనసును నియంత్రిస్తాయని తెలిపారు. ఒకసారి డ్రగ్స్‌కు అలవాటు పడితే జీవితాలు నాశనం అవుతాయని, ఆ వ్యసనం నుంచి బయటపడడం చాలా కష్టమని, వ్యాసనాలకు యువత, విద్యార్థులు దూరంగా ఉండాలని సూచించారు. ఈ వ్యసనాలు ఆర్థిక విధ్వంసాన్ని సృష్టిస్తుందని, పర్యావరణానికి నష్టం కలిగిస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో అతి కొద్ది మంది సంపన్నులకే పరిమితమైన డ్రగ్స్ ప్రస్తుతం గ్రామాలకు కూడా చేరిందని, వీటి నిర్మూలనకు విస్తృతమైన ప్రచారం చేపట్టాలని కోదండరామ్ సూచించారు. డ్రగ్స్, గంజాయి నిర్మూలనకు బస్సుజాత చేపడుతున్న ప్రజా నాట్య మండలిని ఆయన అభినందించారు. నిజాం కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎ.వి.రాజశేఖర్ మాట్లాడుతూ డ్రగ్స్, గంజాయికి అలవాటు పడితే భవిష్యత్ అంధాకారంగా మారుతుందని, వ్యసనాలకు అంద రూ దూరంగా ఉండాలని సూచించారు. తెలంగాణ ప్రజా నాట్య మండలి రాష్ట్ర అధ్యక్షుడు కె.శ్రీనివాస్ మాట్లాడుతూ డ్రగ్స్, గంజాయి పట్ల రాష్ట్ర వ్యాప్తంగా మరింత అవగాహన కల్పించేందుకు బస్సుజాతను నిర్వహిస్తున్నామన్నారు. తెలంగాణ ప్రజా నాట్య మండలి ప్రధాన కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర భాష, సంస్కృతిక, సామాజిక, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు సలహా కమిటీ సభ్యులు పల్లె నర్సింహా మాట్లాడుతూ డ్రగ్స్, గంజాయిని నిర్మూలించేందుకు రాష్ట్రవ్యాప్తంగా బస్సు జాతను నిర్వహిస్తున్నామని, పాలమూరు, మహాత్మాగాంధీ, కాకతీయ, శాతవహన, తెలంగాణ యూనివర్సిటీలో అవగాహన కార్యక్రమాలను నిర్వహించనున్నట్టు వివరించారు. ఈ కార్యక్రమంలో నిజాంకళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.రేణుక, కళాశాల కో ఆర్డినేటర్లు మంజుల, వెంకటేశ్వర్లు, సుదర్శన్, తెలంగాణ ప్రజా నాట్యమండలి ఉపాధ్యక్షులు కె.లక్ష్మీనారాయణ, కె.ఉప్పలయ్య, సహాయ కార్యదర్శి ఎ.రవి, కళాకారులు రాము, సైదులు, విజయ్, శ్యామ్, రాము పాల్గొన్నారు.

## రక్తదానం ప్రాణదానంతో సమానం..



మెగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన డిజిపి శివధర్‌రెడ్డి

**ప్రజాపక్షం/హైదరాబాద్:** 'రక్తదానం చేయడం ప్రాణదానంతో సమానం. ప్రజలు ఈ విషయాన్ని గుర్తించి, ఏడాదికి కనీసం 2 నుండి 4 సార్లు స్వచ్ఛందంగా రక్తదానం చేయాలి. రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాల ద్వారా ప్రతి సంవత్సరం దాదాపు 8,000 మంది ప్రాణాలు కోల్పోతున్నారు, వారిలో చాలా మందికి సకాలంలో రక్తం అందకపోవడం ఒక కారణం' అని రాష్ట్ర డిజిపి బి.శివధర్‌రెడ్డి అన్నారు. ఈ నెల 21 నుంచి 31 వరకు పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల నేపథ్యంలో హైదరాబాద్ పోలీసుల ఆధ్వర్యంలో పేట్లబురుజులో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరంకు ముఖ్యఅతిథిగా హాజరైన బి.శివధర్‌రెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా డిజిపి మాట్లాడుతూ.. పోలీసు అమరవీరుల సంస్మరణ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన పోలీసు అమరవీరుల మహోన్నత త్యాగాలకు నివాళిగా.. సామాజిక సేవ పట్ల తమ నిబద్ధతను చాటుతూ ఈ కార్యక్రమాన్ని చేపట్టారన్నారు. తలసేమియా రోగులకు ప్రతి 15 రోజులకు ఒకసారి రక్తం అవసరం అవుతుందని. థలసేమియా అనేది అవగాహనతో నివారించదగిన వ్యాధి అని పేర్కొంటూ, కోవిడ్ సమయంలో సైబరాబాద్ కమిషనర్‌గా విసి సజ్జనార్ గారు చేసిన సేవలను స్మరించుకుంటూ, ఇంత పెద్ద ఎత్తున రక్తదాన శిబిరాలు నిర్వహించడంపై ఆయన సంతోషం వ్యక్తం చేస్తూ, దాతలను అభినందించారు. హైదరాబాద్ సిటీ పోలీసు కమిషనర్ వి.సి. సజ్జనార్ మాట్లాడుతూ.. 'యువత రక్తదానంలో స్వచ్ఛందంగా పాల్గొని, థలసేమియా నివారణపై అవగాహన కార్యక్రమాలలో చురుకుగా ఉండాలి' అని విజ్ఞప్తి చేశారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన అమరవీరుల త్యాగాలకు నివాళిగా ఈ మెగా శిబిరం ఏర్పాటు చేసినట్లు పునరుద్ఘాటించారు. ఈ రోజు సేకరించిన బ్లడ్ యూనిట్లను తలసేమియా రోగులకు అందజేస్తాం,' అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ సిపి (క్రైమ్) ఎం.శ్రీనివాస్, జాయింట్ సిపి తఫ్సీర్ ఇక్బాల్, సిఎఆర్ డిసిపి రక్షిత కృష్ణమూర్తి, ఎస్‌బి డిసిపి కె.అపూర్వారావు, ట్రాఫిక్ డిసిపి అర్.వెంకటేశ్వర్లు, సౌత్‌వెస్ట్ జోన్ డిసిపి జి.చంద్రమోహన్,ఉమెన్ సేఫ్టి డిజిపి పి.లావణ్య నాయక్ జాదవ్ లతో పాటు డాక్టర్లు పాల్గొన్నారు.


ఫారం-సి
(చట్టంలోని సెక్షన్-11 కింద 10A మినహాయింపు ఇవ్వబడింది)
(రూల్ 6/12 చూడండి)
తెలంగాణ ప్రభుత్వం
రెవిన్యూ (LA) విభాగం

గెజిట్ నెంబర్: GHMC-43 — తేది: 15.10.2025
No. B/497/2025. — తేది: 15.10.2025

తెలంగాణ ప్రభుత్వం/ కలెక్టర్ దృష్టికి హైదరాబాద్ జిల్లాలోని అమీర్‌పేట మండలం, బేగంపేట్ గ్రామంలో ప్రజా ప్రయోజనాల ఉద్దేశం కోసం అంటే హైదరాబాద్ జిల్లాలోని బేగంపేట్ ఫ్లైఓవర్ వెంబడి 22 అడుగుల వెడల్పుగల సర్వీస్ రోడ్డు కోసం మొత్తం **35.87 చదరపు గజాల** కంటే ఎక్కువ లేదా అంతకంటే తక్కువ విస్తీర్ణంలో ఉన్న ప్రామాణిక కొలత భూమిని అక్విజీషన్ చేయడానికి దీని సమగ్ర వివరాల వివరణ క్రింది విధంగా ఉన్నది. ఇది నిర్ణయం కోసం ప్రతిపాదించబడింది.

| క్ర. సం. | ఆవరణనెం. | టైటిల్ రకం | భూమి రకం | విస్తీర్ణం చ.గ.లలో | ఆసక్తిగల వ్యక్తి పేరు & చిరునామా | సరిహద్దులు: ఉత్తరం | దక్షిణం | తూర్పు | పడమర | చెట్లు: [illegible] | [illegible] | నిర్మాణములు: రకం | [illegible] |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 |
| 1 | 7-1-22/8 /A,B,C & D | - | - | 35.87 | ఆనంద్ సింగ్ | స్కెచ్ ప్రకారం | | | | - | - | - | - |

ఈ నోటిఫికేషన్ భూసేకరణ, పునరావాసం, పునరావాసంలో న్యాయమైన పరిహారం,పారదర్శకత హక్కు చట్టం 2013 (సెంట్రల్ యాక్ట్ నెం.30/2013)లోని సెక్షన్-11(1) నిబంధనల ప్రకారం చేయబడింది. ఇది భూసేకరణ, పునరావాసం, పునరావాసంలో పరిహారం, పారదర్శకత హక్కు (తెలంగాణ సవరణ)చట్టం 2016 (2017 చట్టం నెంబర్ 21) ద్వారా సవరించబడింది.
పనివేళల్లో ఏపని దినంలోనైనా జిల్లా కలెక్టర్ & జిల్లా మెజిస్ట్రేట్ కార్యాలయంలో భూమి యొక్క ప్లాన్‌ను తనిఖీ చేయవచ్చు. తెలంగాణ ప్రభుత్వం / కలెక్టర్-కమ్-సముచిత ప్రభుత్వ అధికారికి అంటే GHMC, హైదరాబాద్‌లోని ప్రత్యేక భూసేకరణ ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ మరియు అతని సర్వే సిబ్బంది భూమిలోకి ప్రవేశించి సర్వే చేయాలి. ఏదైనా భూమిని చదును చేయడం, భూగర్భంలో తవ్వాలి లేదా బోర్ వేయడం మరియు ఆ చట్టంలోని సెక్షన్-12లో పేర్కొన్న విధంగా వారి పనిని సరిగ్గా అమలుచేయడానికి అవసరమైన అన్ని ఇతర చర్యలను చేపట్టాలి.
చట్టంలోని సెక్షన్ 11 (4) ప్రకారం, నోటిఫికేషన్ ప్రచురించిన తేదీ నుండి కలెక్టర్ ముందస్తు అనుమతి లేకుండా ఏ వ్యక్తి కూడా భూమిని విక్రయించడం లేదా కొనుగోలు చేయడం లేదా లావాదేవికి పాల్పడకూడదు.
ఈ అక్విజేషన్‌కు సంబంధించి ఏవైనా అభ్యంతరాలు ఉంటే మరియు ఈ నోటిఫికేషన్ ప్రచురించబడిన తేదీ నుండి 60 (అరవై రోజులు)లోపు భూమిపై ఆసక్తి ఉన్న వ్యక్తితో చర్చల ద్వారా పరిష్కారం కోసం ఆసక్తి ఉన్న / ప్రభావితమైన అందరు వ్యక్తుల నుండి క్లైయిమ్‌లను కలెక్టర్ లేదా ఆథరైజ్డ్ అధికారికి సెక్షన్ 15 కింద అందించాలి.
**గమనిక : గౌరవనీయ హైకోర్టు, హైదరాబాద్ ఆదేశానికి అనుగుణంగా 2006 యొక్క W.P.No. 26701, తేదీ : 06-06-2022, ఈ ఫారం-C నోటిఫికేషన్ జారీ చేయబడింది.**

సం/- స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (LA), GHMC, హైదరాబాద్.
సం/- స్పెషల్ కలెక్టర్ (LA) & కమిషనర్, GHMC,హైదరాబాద్
DIPR RO NO. 766/LA/PP/ADVT/AGENCY/2025-26


## మూడు రోజుల పాటు రాష్ట్రస్థాయి వర్క్‌షాప్




డిసెంబర్ 12–14 వరకు ఎఐవైఎఫ్ రాష్ట్రస్థాయి వర్క్‌షాప్

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** సిపిఐ శత జయంతి వార్షికోత్సవాలను జయప్రదం చేయాలని కోరుతూ అఖిల భారత యువ జన సమాఖ్య (ఎఐవైఎఫ్) రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు రాష్ట్ర స్థాయి వర్క్ షాప్‌ను నిర్వహించనున్నట్లు రాష్ట్ర అధ్యక్షుడు, వలి ఉల్లా ఖాద్రీ, ప్రధాన కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర తెలిపారు. హైదరాబాద్ హిమాయత్‌నగర్‌లోని సత్య నారాయణ రెడ్డి భవన్‌లో డిసెంబర్ 12–14 వరకు జరగనున్న వర్క్‌షాప్‌కు సంబంధించిన వాల్ పోస్టరును సోమవారం సిపిఐ రాష్ట్ర కార్యాలయంలోని రాజ్ బహదూర్ హాల్లో విడుదల చేశారు. ఈ సందర్భంగా వలి ఉల్లా ఖాద్రీ, కల్లూరు ధర్మేంద్రలు మాట్లాడుతూ సిపిఐ 1925 డిసెంబర్ 26న కాన్పూర్‌లో స్థాపించన నాటి నుండి నేటి వరకు అంతరాలు లేని సమసమాజ స్థాపనే ధ్యేయంగా మొక్కవోని ధైర్యంతో అనేక కష్ట నష్టాలను ఎదుర్కొంటూ ప్రజా సమస్యలపై రాజీ లేని ఉద్యమాలను నిర్మిస్తున్నదన్నారు. మహత్తర పోరాట పటిమ కలిగిన సిపిఐ ఈ 100 ఏళ్ల చరిత్రను ప్రజలకు తెలియజేసి ప్రజా బాహుల్యంలో ఎర్రజెండాను ముందుకు తీసుకెళ్లడానికి ఎఐవైఎఫ్ కృషి చేస్తుందని తెలిపారు. యువ కమ్యూనిస్టులుగా ఈ దేశంలోప్రజల జీవన పరిస్థితులను, ఆర్థిక వనరులను మెరుగుపర్చాలని సిపిఐ ఆధ్వర్యంలో నిరంతరం అనేక పోరాటాలు నిర్మిస్తున్నదన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల యువజన వ్యతిరేక విధానాలపై పోరాటాలు నిర్వహించాలని నిర్ణయించినట్లు వారు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎఐవైఎఫ్ రాష్ట్ర కార్యనిర్వహక అధ్యక్షులు నెర్లకంటి శ్రీకాంత్, రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ బిజ్జ శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, లింగం రవి, శ్రీమాన్, చేపూరి కొండల్, కార్యవర్గ సభ్యులు రాజేష్ పాల్గొన్నారు.


## శాంతిభద్రతలు క్షీణిస్తున్నాయ్

మహిళా అధికారులను ఇంటికి పిలిపించుకుని అవమానిస్తారా?
కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండిసంజయ్





**ప్రజాపక్షం/కరీంనగర్ :** రాష్ట్ర కేబినెట్ లోని కొందరు మంత్రులు మహిళా అధికారులను ఇంటికి పిలిపించుకుని ఇబ్బంది పెడుతున్నారని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ మండిపడ్డారు. తక్షణమే ఈ అంశంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విచారణ జరిపి నివేదిక తెప్పించుకోవాలని కోరారు. అలాంటి మంత్రులను కేబినెట్ నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పాలనలో ప్రజలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. ఎంఐఎంకు చెందిన రౌడీషీటర్లు పోలీసులను చంపినా, హత్యాయత్నం చేసేస్థాయికి పేట్రేగిపోతున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం చేష్టలుడిగి చూస్తోందన్నారు. జూబ్లీహిల్స్‌లో ఒక వర్గం ఓట్ల కోసం ఎంఐఎం కాళ్లు పట్టుకునే స్థాయికి కాంగ్రెస్ దిగజారిపోయిందని విమర్శించారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు అదుపులోకి రావాలంటే యూపి తరహాలో రౌడీషీటర్లపై ఉక్కు పాదం మోపాలని డిమాండ్ చేశారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం అక్టోబర్ 31 నుంచి నవంబర్ 25 వరకు దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేపడుతున్న నేపథ్యంలో సోమవారం కరీంనగర్‌లోని మేరా యువ భారత్ కార్యాలయంలో మాజీ మేయర్ సునీల్‌రావు, బిజెపి కరీంనగర్, రెడ్డబోయిన గోపి తదితరులతో కలిసి మీడియాతో మాట్లాడారు. భారతదేశ ఐక్యత కోసం తన జీవితాన్ని ధారపోసిన మహనీయుడు, ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ అని కొనియాడారు. భారత్‌తోనే కాకుండా తెలంగాణతోనూ ఉన్న అనుబంధం గురించి ఈ తరానికి తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి జిల్లాలో విద్యార్థులు, యువతతో కలిసి పాదయాత్రలు చేయాలని సంకల్పించిందని పేర్కొన్నారు. సర్దార్ పటేల్ కార్యక్రమాలకు విస్తృత ప్రచారం కల్పించి యువతలో ఐక్యతా స్ఫూర్తిని నింపాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఓట్ల రాజకీయం మానుకోవాలని, డిసిపి చైతన్యపై హత్యాయత్నం చేసిన రౌడీషీటర్‌పై కఠినంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

## ఎఐ మార్ఫింగ్ వీడియోలపై చిరంజీవి ఫిర్యాదు



**ప్రజాపక్షం/హైదరాబాద్:** టాలీవుడ్ అగ్ర నటుడు, మెగాస్టార్ చిరంజీవి తన ప్రతిష్ఠకు భంగం కలిగించేలా కొన్ని వెబ్‌సైట్లు వ్యవహరిస్తున్నాయని ఆరోపిస్తూ హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) టెక్నాలజీని ఉపయోగించి, తన ముఖాన్ని మార్ఫింగ్ చేసి అశ్లీల వీడియోలను సృష్టిస్తున్నారని ఆయన తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. చిరంజీవి ఫిర్యాదు మేరకు పోలీసులు ఐటి చట్టంలోని సెక్షన్లు 67, 67ఏ, భారతీయ న్యాయ సంహిత (బిఎన్ఎస్)లోని సెక్షన్లు 79, 294, 296, 336(4)తో పాటు పలు ఇతర చట్టాల కింద కేసు నమోదు చేశారు. తన పేరు, ఫొటోలు, పోలికలను ఉపయోగించి కొన్ని వెబ్‌సైట్లు ఏఐ టెక్నాలజీతో నకిలీ అశ్లీల వీడియోలను రూపొందించి, ప్రచురించి, ప్రచారం చేస్తున్నాయని చిరంజీవి ఆరోపించారు. 'మీ నాక్షి' అనే మహిళతో పాటు ఇతరులతో తాను అసభ్యకరమైన లైంగిక చర్యలలో పాల్గొన్నట్లుగా ఈ వీడియోలను సృష్టించారని ఆయన తెలిపారు. 'ఈ వీడియోలు పూర్తిగా నకిలీవి. వీటిని డీప్‌ఫేక్ పోర్నోగ్రఫీగా పిలిచే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీతో సృష్టించారు. నా ముఖ కవళికలను, రూపాన్ని చట్టవిరుద్ధంగా మార్ఫింగ్ చేసి అశ్లీల కంటెంట్‌గా మార్చారు' అని చిరంజీవి తన ఫిర్యాదులో వివరించారు. ఈ వీడియోలను రూపొందించడం, అప్‌లోడ్ చేయడం, ప్రచారం చేయడంలో పాలుపంచుకున్న అన్ని వెబ్‌సైట్లు, వ్యక్తులు, సంస్థలపై తక్షణమే క్రిమినల్, టెక్నికల్ విచారణ చేపట్టాలని ఆయన పోలీసులను కోరారు. ఇంటర్నెట్ నుంచి ఈ కంటెంట్‌ను వెంటనే బ్లాక్ చేసి, తొలగించాలని డిమాండ్ చేశారు. తాను ఒక ప్రముఖ సినీ నటుడిగా, ప్రజా ప్రతినిధిగా, కేంద్ర మాజీ మంత్రిగా చిత్ర పరిశ్రమకు, సమాజానికి ఎనలేని సేవలందించానని చిరంజీవి గుర్తుచేశారు. 'దశాబ్దాలుగా ఎంతో కష్టపడి, నిజాయితీతో పనిచేసి ఒక కళాకారుడిగా, పౌరుడిగా గౌరవాన్ని, మర్యాదను సంపాదించుకున్నాను. నా సినిమాలు కూడా ఎప్పుడూ సమగ్రత, కరుణ వంటి విలువలను ప్రతిబింబిస్తాయి. సామాజిక సేవ ఫ్యాషన్‌గా మారక ముందే నేను ఆరోగ్య సంరక్షణ, విద్య, రక్తదానం, విపత్తు సహాయం వంటి కార్యక్రమాలు చేపట్టాను' అని ఆయన పేర్కొన్నారు. ఈ డీప్‌ఫేక్ వీడియోల వల్ల తాను కష్టపడి సంపాదించుకున్న కీర్తి ప్రతిష్ఠలకు తీవ్రమైన, కోలుకోలేని నష్టం వాటిల్లుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల్లో తనపై ఉన్న సద్భావాన్ని దెబ్బతీయాలనే దురుద్దేశంతోనే ఈ నకిలీ వీడియోలను ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. ఇది తన గోప్యత, గౌరవం, మర్యాదలకు భంగం కలిగించడమేనని, భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 కింద లభించిన హక్కులను ఉల్లంఘించడమేనని స్పష్టం చేశారు. ఈ వీడియోల ప్రచురణ వెనుక వ్యవస్థీకృత, హానికరమైన కుట్ర దాగి ఉందని ఆయన అనుమానం వ్యక్తం చేశారు.

## ప్రెస్‌క్లబ్ ఎన్నికల్లో 'ఫ్రెండ్స్ ప్యానల్' ఘన విజయం



**ప్రజాపక్షం/హైదరాబాద్:** హైదరాబాద్ ప్రెస్ క్లబ్ ఎన్నికలలో టియుడబ్ల్యుజె మద్దతు ఇచ్చిన 'ఫ్రెండ్స్ ప్యానల్' ఘన విజయం సాధించింది. హైదరాబాద్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా ఎస్.విజయకుమార్ రెడ్డి (774ఓట్లు), ప్రధాన కార్యదర్శిగా వరికుప్పల రమేశ్ (472 ఓట్లు), ఉపాధ్యక్షులుగా ఎ.రాజేష్ (395 ఓట్లు), అత్తలూరి అరుణ (మహిళా విభాగం – 532 ఓట్లు), సంయుక్త కార్యదర్శులుగా చిలుకూరి హరిప్రసాద్ (600 ఓట్లు), వి.బాపురావు (443 ఓట్లు), కోశాధికారిగా వైట్ల రమేశ్ (457 ఓట్లు) ఎన్నికయ్యారు. మొత్తం 15 స్థానాలకు ఆదివారం జరిగిన ఎన్నికలలో అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి స్థానాలతో సహా 11 స్థానాలను ఫ్రెండ్స్ ప్యానల్ కైవసం చేసుకోగా కేవలం మూడు స్థానాలలో ఇతరులు గెలిచారు. పోలింగ్ తరువాత ఆదివారం అర్ధరాత్రి వరకు జరిగిన ఓట్ల లెక్కింపు అనంతరం ఫలితాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారి డి.శ్రీనివాస్ రెడ్డి ప్రకటించారు. ప్రెస్‌క్లబ్ కార్యవర్గ సభ్యులు (జనరల్) మర్యాద రమాదేవి (625 ఓట్లు), శిగ శంకర్ (456 ఓట్లు), కస్తూరి శ్రీనివాస్(448 ఓట్లు), వనం నాగరాజు(390 ఓట్లు), ఎన్.శ్రీనివాస్ రెడ్డి (367ఓట్లు), ఎం.రచన (361 ఓట్లు), డి.అశోక్ (336 ఓట్లు) గెలిచారు. కాగా 8వ స్థానంలో అమిత్‌భట్టు, ఎన్‌వివి.సత్యనారాయణకు సమానమైన 329 ఓట్లు వచ్చాయి. కాగా కార్యవర్గ సభ్యులుగా మహిళా విభాగంలో ఎన్.ఉమాదేవి (608 ఓట్లు), కళ్యాణం రాజేశ్వరి (544 ఓట్లు) ఎన్నికయ్యారు.

**జర్నలిస్టులకు టియుడబ్ల్యుజె కృతజ్ఞతలు**

ప్రతిష్టాత్మకంగా, హోరాహోరీగా జరిగిన హైదరాబాద్ ప్రెస్‌క్లబ్ కార్యవర్గ ఎన్నికల్లో టియుడబ్ల్యుజె మద్దతుతో పోటీ చేసిన ఫ్రెండ్స్ ప్యానెల్ ఘన విజయం సాధించించడం పట్ల తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టియుడబ్ల్యుజె) రాష్ట్ర అధ్యక్షులు కె.విరాహత్ అలీ హర్షం వ్యక్తం చేశారు. ఎన్నికల్లో ఫ్రెండ్స్ ప్యానెల్ మొత్తాన్ని అనూహ్య మెజారిటీతో గెలిపించుకుని, టియూడబ్ల్యూజె పట్ల ఉన్న విశ్వాసాన్ని, అభిమానాన్ని చాటుకున్న హైదరాబాద్ జర్నలిస్టులకు ఆయన హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ప్రెస్ క్లబ్ సభ్యుల విశ్వాసాన్ని వమ్ము చేయకుండా జర్నలిస్టుల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తామని విరాహత్ అలీ తెలిపారు.


శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం (పర్ణశాల)
ఇందిరానగర్ కాలనీ, ఖమ్మం పట్టణం మరియు జిల్లా.

ఆర్.సి.నెం. SSRCSD/2025 — టెండర్-కం-బహిరంగ వేలం ప్రకటన — తేది: 24.10.2025

శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానం (పర్ణశాల), ఖమ్మం జిల్లా, ఖమ్మం పట్టణం, ఇందిరానగర్ కాలనీ దేవాలయమునకు చెందిన ఈ క్రింద తెలిపిన షాపులను కిరాయికి యిచ్చుట కొరకు తేది 04.11.2025 మంగళవారం నాడు ఉదయం 11.00 గంటలకు దేవాలయ ఆవరణలో టెండర్-కం-బహిరంగ వేలం నిర్వహించబడును.

| క్ర.సం. | వివరములు | డిపాజిట్ రూ. | కాలపరిమితి |
|---|---|---|---|
| 01 | షాపు నెం. 2 | 50,000/- | 01.01.2026 నుండి 31.12.2028 వరకు (మూడు సంవత్సరములు) |
| 02 | షాపు నెం. 4 | 50,000/- | |
| 03 | షాపు నెం. 7 | 50,000/- | |
| 04 | షాపు నెం. 8 | 50,000/- | |

టెండరుకం-బహిరంగ వేలం షరతులు
1) ఇట్టి టెండరులో పాల్గొను వారు పైన తెలిపిన డిపాజిట్ డి.డి. ద్వారా/నగదు రూపేణా కార్యనిర్వహణాధికారి, శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానం (పర్ణశాల), ఇందిరానగర్ కాలని, ఖమ్మం పట్టణం వారి పేరున చెల్లించి పాటలో పాల్గొనవలెను.
2) బకాయిదారులు పాటలో పాల్గొనుటకు అనర్హులు.
3) పాట నిలిపివేయుటకు, రద్దు చేయుటకు దేవస్థానము నిర్వహణాధికారికి పూర్తి అధికారము కలదు.
మిగతా షరతులు పాటముందు ప్రకటించబడును. వివరములకు 8374998709 ద్వారా గాని, కార్యలయములో గాని సంప్రదించగలరు.
సం/- కార్యనిర్వహణాధికారి,
శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం (పర్ణశాల), ఇందిరానగర్ కాలనీ, ఖమ్మం పట్టణం
మొబైల్ : 8374998709
DIPR R.O. No. : 9757-PP/CL/ADVT/1/2025-26, Date: 27-10-2025

ఎండోమెంట్ విభాగం
శ్రీ పబ్బతి ఆంజనేయస్వామి దేవస్థానము
మద్దిమడుగు గ్రామం, పదర మండలం, నాగర్‌కర్నూల్ జిల్లా.

No. 81/SPASD/2025 — ఇ-ప్రొక్యూర్‌మెంట్-సీల్డ్ టెండర్-కమ్-బహిరంగ వేలము ప్రకటన — తేది: 27.10.2025

ఇందుమూలముగా సమస్త వ్యాపారులకు, స్థానికులకు, భక్తులకు తెలియచేయునది ఏమనగ! శ్రీ పబ్బతి ఆంజనేయస్వామి దేవస్థానము నందు 2025-2026 సం.నకు గాను ఇ-ప్రొక్యూర్‌మెంట్-సీల్డ్ టెండర్-కమ్-బహిరంగ వేలము ప్రక్రియలు ఈ క్రింద పేర్కొన్న హక్కులకి గాను ఐదవ మారు తేది: 07.11.2025, శుక్రవారము ఉ॥ 11.00 గం.లకు శ్రీయుత సహాయ కమీషనరు, దేవాదాయ ధర్మాదాయ శాఖ, మహబూబ్ నగర్ వారి కార్యాలయము నందు నిర్వహించబడును. ఆసక్తిగల వారు ఇట్టి ప్రక్రియలలో పాల్గొనగలరని కోరుచున్నాము.

| క్ర.సం. | పద్దుల వివరములు | కాల పరిమితి | డిపాజిట్ |
|---|---|---|---|
| 1. | కొబ్బరికాయలు అమ్ముకొను హక్కు | 15-11-2025 నుండి 14-11-2026 వరకు | రూ.5,00,000/- |
| 2. | పాదరక్షలు భద్రపరచు కౌంటరు నిర్వహణ హక్కు | 15-11-2025 నుండి 14-11-2026 వరకు | రూ.20,000/- |

వేలము ప్రక్రియలో పాల్గొనువారు ఈ క్రింది నిబంధనలకు లోబడి వేలము పాటలో పాల్గొనవలసి యుంటుంది.
1. వేలమునకు ముందుగా నిర్ణీత డిపాజిట్ డి.డి. రూములో మాత్రమే చెల్లించి వేలములో పాల్గొనవలెను.
2. ఇట్టి వేలము పాటలో పాల్గొనదలచిన వారు వేలము గురించి http://tender.telanganagov.inలో చూడవచ్చును.
3. తేది: 07-11-2025, శుక్రవారము రోజున ఉ. 11.00 గం.లకు సీల్డు టెండర్లు, 12.00 గం.లకు బహిరంగ వేలము తదుపరి మ. 1.00 గం.కు ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్రైస్ బిడ్డింగ్ చూడబడును.
4. ఆసక్తిగలవారు - ఇ-ప్రొక్యూర్‌మెంట్, సీల్డు టెండరు, బహిరంగ వేలము మూడు పద్ధతులలో దేనిలోనైనా పాల్గొనవచ్చును.
5. ఇ-ప్రొక్యూర్‌మెంట్, సీల్డు టెండరు, బహిరంగ వేలము (3) పద్ధతులలో అధిక మొత్తాన్ని మాత్రమే అంగీకరించబడును.
6. మిగతా పూర్తి వివరములకు కార్యనిర్వహణాధికారి కార్యాలయములో సంప్రదించగలరు.
నోట్: 1. డిపాజిట్ రూపాయలు డి.డి. ద్వారా మాత్రమే చెల్లించవలెను. నగదు స్వీకరించబడదు.
2. డి.డి. తీయవలసిన చిరునామా: 'కార్యనిర్వహణాధికారి, శ్రీ పబ్బతి ఆంజనేయ స్వామి దేవస్థానము, మద్దిమడుగు గ్రా., పదర మం., నాగర్ కర్నూల్ జిల్లా.
కార్యనిర్వహణాధికారి
సెల్: 9949446308, 9676619532

ఎండోమెంట్ విభాగం
శ్రీ పబ్బతి ఆంజనేయస్వామి దేవస్థానము
మద్దిమడుగు గ్రామం, పదర మండలం, నాగర్‌కర్నూల్ జిల్లా.
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన
Rc. No. 82/SPASD/2025 — తేది: 28.10.2025
నాగర్‌కర్నూల్ జిల్లా, పదర మండలం, మద్దిమడుగు గ్రామంలో శ్రీ పబ్బతి ఆంజనేయ స్వామి వారి దేవస్థానమునకు ఒక (1) సంవత్సర కాలానికి అనగా 01.12.2025 నుండి 30.11.2026 వరకు **ప్రొవిజన్ల సరఫరా** కోసం ఇ-ప్రొక్యూర్‌మెంట్ పై టెండర్లను ఆహ్వానించడమైనది. వివరాలకు ఈ క్రింది వెబ్‌సైట్‌ను సందర్శించండి: **https://tender.telangana.gov.in** (లేదా) **9949446308, 9676613532** నంబర్లలో సంప్రదించవచ్చు.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్
DIPR R.O. No. : 9809-PP/CL/ADVT/1/2025-26, Date: 27-10-2025

## అనూషరెడ్డి కుటుంబానికి మంత్రి పరామర్శ



**ప్రజాపక్షం/గుండాల:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కర్నూల్ శివారు టేకూర్ వద్ద ఈనెల 25న వేమూరి కావేరి బస్సు ప్రమాదంలో 19 మంది సజీవ దహనం కాగా అందులో యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం వస్తాకొండూరు గ్రామానికి చెందిన మహేశ్వరం అనూషరెడ్డి మరణించిన వార్త తెలిసిందే. డిఎన్‌ఏ పరీక్షల నిమిత్తం సోమవారం అనూష రెడ్డి పార్థివ దేహాన్ని స్వగ్రామానికి తీసుకువచ్చిన నేపథ్యంలో వారి కుటుంబాన్ని తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ప్రభుత్వ విప్, ఎంఎల్‌ఏ బీర్ల అయిలయ్య, భువనగిరి ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి అనూషరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, వారి కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలిపి, ప్రభుత్వం పరంగా వారి కుటుంబానికి అండగా ఉంటామన్నారు.

## విద్యార్థులకు ఓపెన్ హౌస్



**ప్రజాపక్షం/దేవరకొండ:** దేవరకొండ పోలీస్ స్టేషన్ 125 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా, పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం పాఠశాల విద్యార్థులకు ప్రత్యేకంగా ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా దేవరకొండ ఏఎస్పి మౌనిక హాజరై ఓపెన్ హౌస్ సందర్భంగా పాఠశాలల నుండి వచ్చిన విద్యార్థులకు పోలీస్ స్టేషన్ పనితీరు, పోలీస్ విభాగాలు, ఆయుధాలు, సాంకేతిక పరికరాలపై అవగాహన కల్పించారు. పోలీస్ స్టేషన్‌లో రిసెప్షన్, లాకప్, రికార్డు రూం, ఆయుధగారం వంటి ముఖ్యమైన విభాగాలను పోలీస్ అధికారులు తమ విధులు, బాధ్యతలను గురించి విద్యార్థులకు తెలియజేశారు.

## వేతనాల చెల్లింపులు ప్రకటనలకే ప్రభుత్వం పరిమితం

### ఎఐటియుసి జిల్లా ఉపాధ్యక్షుడు ఎండి.సయీద్



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** మధ్యాహ్న భోజన కార్మికుల వేతనాల చెల్లింపులు ప్రభుత్వాలు ప్రకటనలకే పరిమితం చేశాయని, చెల్లింపులకు సత్వరమే చర్యలు చేపట్టాలని ఎఐటియుసి జిల్లా ఉపాధ్యక్షుడు ఎండి.సయీద్ డిమాండ్ చేశారు. దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని కార్మికులతో కలిసి సోమవారం సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేతనాల చెల్లింపుకు నిధులు విడుదల చేశామని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ అట్టి సొమ్మును ఖాతాలో జమా కావడం లేదన్నారు. సంవత్సరకాలం నుంచి వంట బిల్లులు, గౌరవ వేతనాలు చెల్లించకపోవడంతో కార్మికులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురి అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మానిఫెస్టోలో వేతనం రూ.వెయ్యి చెల్లిస్తామని హామి ఇచ్చిందని మాట నిలబెట్టుకోవాలని సూచించారు. ప్రభుత్వం కోడిగుడ్లను సరఫరా చేయాలన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు పెంచాలన్నారు. వంట గ్యాస్, సరుకులను ప్రభుత్వమే సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా 9, 10వ తరగతి బడ్జెటను పీఎంఎస్ ద్వారా చెల్లింపులకు చర్యలు చేపట్టాలన్నారు. ఆయన వెంట మధ్యాహ్న భోజన యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బంటు రాజేశ్వరి, జిల్లా నాయకురాలు విజయలక్ష్మి, కార్మికులు వెంకటమ్మ, రహీమున్నీసా, సుజాత, జి.రమేష్, విజయకుమారి, లీల, నాగమణి తదితరులు ఉన్నారు.

## రైతులు, ప్రజలకు ఇబ్బందులు ఉండొద్దు

### మిర్యాలగూడ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** పట్టణంలోని రైతు బజార్‌ను పరిశుభ్రంగా ఉంచి రైతులకు, ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మున్సిపల్ అధికారులను ఆదేశించారు. సోమవారం తెల్లవారుజామున స్థానిక రైతు బజార్‌ను ఆయన ఆకస్మికంగా సందర్శించి పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మున్సిపల్ అధికారులకు పలు సూచనలు చేశారు. నిత్యం వేలాది మంది ప్రజలు కూరగాయల కోసం రైతు బజార్‌కు వస్తుంటారని, వారికి ఇబ్బందులు లేకుండా రైతు బజార్ పరిసరాలను పరిశుభ్రంగా చేయాలన్నారు. రోడ్లపై కాకుండా రైతు బజార్ దుకాణాల్లో కూరగాయలు పెట్టుకోని అమ్ముకోవాలని రైతులకు సూచించారు. రైతు బజార్‌లో నిల్వ ఉన్న వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించాలని మున్సిపల్ సిబ్బందికి సూచించారు. ఇబ్బందులు ఏమైనా ఉంటే రైతులు నేరుగా తన దృష్టికి తీసుకొస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## బాధితులకు అండగా ఉంటాం



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** ప్రజా సమస్యల పరిష్కారానికి బాధితులకు అండగా ఉంటూ, ఫిర్యాదుల పై వెంటనే స్పందిస్తూ చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్‌పి శరత్ చంద్ర పవర్ అన్నారు.సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వివిధ సమస్యల పై వచ్చి న దాదాపు 55 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి సమస్యల తెలుసుకొని సంబంధిత అధికారులతో మాట్లాడి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించడం జరిగింది. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ పోలీసు పరిధిలోని ప్రతి అంశాన్ని చట్ట పరిదిలో పరిష్కరించడంలో,బాధితులకు న్యాయం చేయడంలో వేగంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఎస్‌పి ఆదేశించారు. బాధితులకు ఖచ్చితంగా న్యాయం జరుగుతుందని భరోసా కల్పించారు. అలాగే చట్టవ్యతిరేకంగా వ్యవహరిస్తూ, శాంతిభద్రతల పరిస్థితులకు భంగం కలిగించేవారి పట్ల,నేరాల పట్ల కఠినంగా వ్యవహరించాలన్నారు.

## శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** నేషనల్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ (ఎన్‌ఎస్‌డిసి) ద్వారా స్వల్పకాలిక నైపుణ్యాభివృద్ధి శిక్షణ అందించడం కొరకు ప్రభుత్వ, ప్రైవేటు శిక్షణా సంస్థల ద్వారా దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి ఎల్ శ్రీనివాస్ సోమవారం ఒక ప్రకటనలో కోరారు. సూర్యాపేట జిల్లాలోని ముస్లింలు, బౌద్ధులు, పార్సీలు, సిక్కులు, జైనులు వంటి మైనార్టీ వర్గాలకు చెందిన విద్యావంతులైన నిరుద్యోగ యువతకు జాతీయ నైపుణ్యాభివృద్ధి సంస్థ అనుబంధమైన ప్రభుత్వ, ప్రైవేటు శిక్షణా సంస్థల ద్వారా ఐటి నైపుణ్యాభివృద్ధి ఉచిత శిక్షణ అందించడం జరుగుతుందన్నారు. ఎంపికైన సంస్థలు శిక్షణ ఇవ్వడమే కాకుండా, శిక్షణ పూర్తి చేసిన అభ్యర్థులకు ఉపాధి అవకాశాలు కూడా కల్పించవల్సి ఉంటుందని సూచించారు. మైనార్టీ యువతకు శిక్షణ ఇవ్వడానికి సిద్ధంగా ఉన్న శిక్షణా సంస్థలు గత 3 సంవత్సరాల పనితీరుకు సంబంధించిన డాక్యుమెంట్‌లను ప్రాజెక్ట్ రిపోర్టుతో జతచేసి హార్డ్ కాపీలను తేది.06.11.2025 సాయంత్రం 5 గంటల లోపు జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ, మొదటి అంతస్తు రూమ్ నం. ఎఫ్5 నందు సమర్పించాలని కోరారు.

## సిఇఐఆర్ పోర్టల్ వరం లాంటిది

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** సెల్ ఫోన్ పోగొట్టుకున్న బాధితులకు సి.ఇ.ఐ.ఆర్ పోర్టల్ వరం లాంటిదని నల్లగొండ డిఎస్‌పి కె.శివరాంరెడ్డి అన్నారు. నల్లగొండ వన్ టౌన్ పరిధిలో మొబైల్ ఫోన్‌లు పోగొట్టుకున్న బాధితులు,మీసేవ ఆన్లైన్ ద్వారా చేసుకోగా వచ్చిన ఫిర్యాదులను వన్ టౌన్ పోలీస్ వారు, అఫిర్యాదులను సిఈఐఆర్ పోర్టల్ ద్వారా ఆన్లైన్ చేసిన 47 సెల్ఫోన్లను ట్రేస్ చేసి, రికవరీ చేసి బాధితులకు సోమవారం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఏమిరెడ్డి రాజశేఖర్ రెడ్డి తో కలసి డిఎస్పి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెల్ ఫోన్ అనేది మనిషి అత్యవసర వస్తువులలో ఒకటిగా మారిపోయిందని నేటి డిజిటల్ యుగంలో చాలా శాతం సైబర్ క్రైమ్ మొబైల్స్ ద్వారానే జరుగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసులకు అభినందనలు తెలియజేశారు. అనంతరం సైబర్ వారియర్ పని చేస్తూ47 మొబైల్ ఫోన్లను రికవరీ చేసిన కానిస్టేబుల్ సత్యనారాయణకు శాలువా కప్పి సత్కరించారు.



# ప్రతీ గింజను కొంటాం

### మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

### మిల్లర్లు ధాన్యం సేకరణలో ఇబ్బందులు పెడితే కేసులు



**ప్రజాపక్షం/యాదాద్రి :** రైతులు పండించిన ధాన్యాన్ని ఏ యొక్క గింజ కూడా వదలకుండా ధాన్యం, పత్తి కొనుగోలు చేస్తామని రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. సోమవారం యాదాద్రి భువనగిరి కలెక్టరేట్ మీటింగ్ హాల్‌లో ధాన్యం కొనుగోలు, పత్తి కొనుగోలు కేంద్రాలపై సమీక్ష సమావేశంలో భువనగిరి ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ విప్, ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య, జిల్లా కలెక్టర్ హనుమంత రావు, రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, ఏసిపి రాహుల్ రెడ్డి, సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జిల్లాలో 329 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారు. జిల్లాలో సుమారు 3 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కోసం అంచనా వేయడం జరిగిందని, అలాగే పత్తి కూడా 90 లక్షల క్వింటాల పత్తి వస్తుందని అంచనా వేశారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. ఇప్పటి వరకు ఎంత మేరకు ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తెచ్చిన వెంటనే కాంటా వేసి వెంటనే మిల్లులకు తరలించాలన్నారు. ప్రభుత్వం తరపు నుండి టార్పలిన్ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఇంకో రెండు, మూడు రోజులు వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున రైతులు ధాన్యం విషయంలో జాగ్రత్త వహించాలన్నారు. రైతులు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, కొనుగోలు కేంద్రాలకి వచ్చిన ధాన్యాన్ని తేమ శాతం వచ్చిన వెంటనే కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. తేమ శాతం వచ్చిన ధాన్యం కుప్పలను ఎప్పటికపుడు నైట్ కూడా హమాలీలతో పని చేయించి తూకం వేసి లారీలో లోడ్ చేసి సంబంధిత మిల్లులకు పంపించాలని అన్నా రు. ఎటువంటి అలసత్వం వహించరాదన్నారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం నిల్వలు ఉండటానికి వీలు లేదని అన్నారు. ధాన్యం వచ్చిన వెంటనే రెండు పూటలా లోడింగ్ చేసి ఎప్పుడు వచ్చిన ధాన్యాన్ని అప్పుడే పంపాలన్నారు. రైతులు టార్పలిన్ కవర్లను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. మిల్లర్లు ధాన్యం సేకరణ విషయంలో ఇబ్బందులు పెడితే కేసులు పెడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణా రెడ్డి, జిల్లా గ్రామీనాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, జిల్లా సివిల్ సప్లై జిల్లా మేనేజర్ హరి కృష్ణా, సివిల్ సప్లై అధికారి రోజా రాణి, వ్యవసాయ అధికారి రమణా రెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## నల్లగొండలో ప్రశాంతంగా మద్యం దుకాణాల లక్కీ డ్రా

### 154 మద్యం దుకాణాలకు..4906 టెండర్ల దాఖలు

### లక్కీ డ్రా ద్వారా ఎంపిక చేసిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**ప్రజాపక్షం/నల్లగొండ:** జిల్లాలో మద్యం దుకాణాల ఎంపిక కార్యక్రమాన్ని లక్కీ డ్రా ద్వారా పారదర్శకంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మద్యం దుకాణాలను లక్కీ డ్రా ను తీసి దుకాణదారులను ఎంపిక చేశారు .సోమవారం ఆమె నల్గొండ జిల్లా కేంద్రంలోని లక్ష్మీ గార్డెన్స్‌లో 2025 /27 సంవత్సరానికి సంబంధించి జిల్లాలోని( 154) మద్యం దుకాణాలకు వచ్చి(4906) దరఖాస్తుల నుండి లక్కీ డ్రా ద్వారా ఎంపిక కార్యక్రమాన్ని ప్రత్యక్షంగా నిర్వహించారు .ఈ సందర్భంగా ఒక్కో షాపుకు లక్కీ డ్రా ను తీసి దుకాణదారులను ఎంపిక చేశారు . ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని మొత్తం 154 మద్యం దుకాణాలకు 4906 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ప్రభుత్వానికి దరఖాస్తుల ఫీజు రూపేనా 147 కోట్ల 18 లక్షల రూపాయల ఆదాయం వచ్చిందని వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా మద్యం దుకాణాల దరఖాస్తుల లో జి హెచ్ ఎం సి తర్వాత నల్లగొండ జిల్లా రెండవ స్థానాన్ని పొందిందని అన్నారు.మద్యం దుకాణాల ఎంపిక ప్రక్రియ కార్యక్రమం మొత్తాన్ని వీడియోగ్రఫీ ద్వారా రికార్డు చేయడం జరిగిందని,మద్యం దుకాణాలకు ఎంపికైన వారు సంవత్సరం లైసెన్స్ ఫీజులో 1/6 వ వంతు ఈనెల 28 లోగా చెల్లించాలని చెప్పారు. మద్యం దుకాణాల ఎంపిక కార్యక్రమాన్ని పూర్తి చేసిన అనంతరం నివేదికను ప్రభుత్వానికి పంపడాం జరుగుతుందని ఆమె వెల్లడించారు.కాగా గౌడ సామాజిక వర్గానికి (34)మద్యం దుకాణాలు, ఎస్‌సిలకు (14 )ఎస్‌టిలకు(4) దుకాణాలను కేటాయించడం జరిగిందన్నారు.కార్యక్రమంలో జిల్లా ఎక్సైజ్ సూపరింటిండెంటెంట్ సంతోష్,ఆర్‌డిఓ వై.అశోక్ రెడ్డి,డిఎస్ పి శివరాం రెడ్డి,ఎక్సైజ్ పోలీస్ అధికారులు ఉన్నారు.

## ఎకరాకు రూ.20వేల నష్టపరిహారం చెల్లించాలి

### పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

### రాష్ట్ర రైతు సంఘం జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ డిమాండ్



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్ :** అకాల వర్షాల కారణంగా పంటలు దెబ్బతిన్న రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా కార్యదర్శి కంబాల శ్రీనివాస్, సిపిఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. సోమవారం తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం, సిపిఐ ఆధ్వర్యంలో హుజూర్‌నగర్ ఏడి కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి ఏడి కి వివిధ డిమాండ్లతో కూడిన మెమోరాండాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల కురిసిన అకాల వర్షాలతో వరి పంట పడిపోవడంతో రైతులు లక్షలాది రూపాయలు నష్టపోయారన్నారు. నష్టపోయిన రైతులలో సన్న, చిన్న కారు రైతులు, కౌలు రైతులు ఎక్కువగా ఉన్నారని, వ్యవసాయ అధికారులు తక్షణమే క్షేత్రస్థాయిలో పరిశీలించి నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వారికి ఎకరాకు రూ.20వేల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సంవత్సరం యూరియా కొరతతో అనేక ఇబ్బందులు పడి పంట చేతికి వచ్చే సమయానికి పంట నష్టపోవడం వలన రైతులు ఆర్థికంగా కృంగిపోతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన బోనస్ రూ.500లు యాసంగివి నేటికి కూడా చెల్లించలేదని, తక్షణమే రైతుల ఖాతాలలో జమ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జక్కుల రమేష్, మామిడి వెంకయ్య, సోమగాని కృష్ణ, జడ వెంకన్న, చెన్నగాని సైదులు, బత్తిని మల్లయ్య, బాలబోయిన సత్యనారాయణ, బత్తిని శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, గుజ్జుల శంభిరెడ్డి, దేవరం శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

## అత్యాచారయత్నం కేసులో నిందితుడికి 10 ఏళ్ల జైలు

**ప్రజాపక్షం/నల్లగొండ :** మైనర్ బాలికపై అత్యాచారయత్నం కేసులో నిందితునికి 10 ఏళ్ల జైలు, 50 వేల జరిమాన విధించడం జరిగిందని జిల్లా ఎస్‌పి శరత్ చంద్ర పవర్ తెలిపారు.తిప్పర్తి మండలం కేసరాజుపల్లి గ్రామానికి చెందిన గొర్ల సైదులు 8 సంవత్సరాల మైనర్ బాలికపై అత్యాచారయత్నం చేసిన ఘటనపై తిప్పర్తి పోలీస్ స్టేషన్లో నిందితుడి పైన 2019లో పోక్సో యాక్ట్ కింద కేసు నమోదు చేసి విచారణ అనంతరం కోర్టులో ఛార్జ్ సీట్ దాఖలు చేయడం జరిగిందని తెలిపారు. సోమవారం ఏడిజెటు కమ్ ఎస్‌సి, ఎస్‌టికోర్టు అత్యాచారం, పోక్సో కేసుల కోర్ట్ నిందితునికి దోషిగా నిర్ధారించి,పోక్సో యాక్ట్ క్రింద 5 సంవత్సరాలు, అదేవిధంగా 25 వేల జరిమాన విధించడం జరిగిందన్నారు. సెక్షన్ ఏ, ఐపిసి క్రింద 5 సంవత్సరాలు జైలు, 25 వేల రూపాయల జరిమాన మొత్తం కలిపి 10 సంవత్సరాల జైలు 50 వేల రూపాయల జరిమాన విధించడం జరిగిందని తెలిపారు. అదే విధంగా బాధితురాలికి డి.ఎస్ ఎల్ఏ. ద్వారా 5 లక్షల రూపాయలు పరిహారం అందించాలని తీర్పు వెలువడించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కేసులో సరి అయిన సాక్ష్యదారాలు సేకరించి కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు సమర్పించి నిందితునికి శిక్ష పడే విధంగా చేసిన ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ మధు సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్.అలాగే ప్రాసెక్యూషన్ కు సహకరించిన నల్లగొండ డిఎస్‌పి కె.శివరాం రెడ్డి, సిఐ కొండల్ రెడ్డి శాలిగౌరారం,ఎస్. ఐ శంకర్ తిప్పర్తి పోలీస్ స్టేషన్ పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ వేముల రంజిత్ కుమార్, సి డి ఓ కిరణ్ కుమార్,లీగల్ ఆఫీసర్ బరోసా సెంటర్ కె.కల్పన,లైజెన్ అధికారులు పి.నరేందర్, ఎన్.మల్లికార్జున్ లను జిల్లా ఎస్‌పి అభినందించారు.

## లక్కీ డ్రా ద్వారా పారదర్శకంగా మద్యం దుకాణాల ఎంపిక : కలెక్టర్




**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సూర్యాపేట జిల్లాలో లక్కీ డ్రా ద్వారా మద్యం దుకాణాలను పారదర్శకంగా ఎంపిక చేసినట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ తెలిపారు. సోమవారం ఆయన సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలోని సమావేశ మందిరంలో లక్కీ డ్రా ద్వారా మద్యం దుకాణాల ఎంపిక కార్యక్రమాన్ని నిర్వహించారు. లక్కీ డ్రా అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మద్యం దుకాణాల టెండర్ లక్కీ డ్రా పారదర్శకంగా నిర్వహించామని స్పష్టం చేశారు. 2025/27 సంవత్సరానికి సంబంధించి జిల్లాలో మొత్తం 93 దుకాణాలు ఉన్నాయని, వాటిలో గౌడ్లకు 27 షాప్‌లు, ఎస్‌సిలకు 10, ఎస్‌టిలకు 3 రిజర్వేషన్ ప్రకారం కేటాయించామని వెల్లడించారు. సెప్టెంబర్ 26న టెండర్ నోటిఫికేషన్, అప్లికేషన్ల స్వీకరణ మొదలు పెట్టామని, దరఖాస్తులు అక్టోబర్ 23 వరకు స్వీకరించామని తెలిపారు. మొత్తం 2771 దరఖాస్తులు వచ్చాయని వెల్లడించారు. లక్కీ డ్రాలో మద్యం షాపులు పొందిన వారు డిసెంబర్ 1 నుండి నూతన లైసెన్స్‌లతో మద్యం దుకాణాలు నిర్వహించవచ్చని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం దుకాణాలు నిర్వహించాలని ఆదేశించారు. మద్యం షాపులు పొందిన వారు నిర్ధేశించిన సమయంలోగా లైసెన్స్ ఫీజు చెల్లించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్‌పి కె నరసింహ, జిల్లా ఎక్సైజ్ అధికారి లక్ష్మానాయక్, ఎక్సైజ్ సిఐలు మల్లయ్య, శంకర్, నాగార్జున్ రెడ్డి, రజిత, స్టీఫెన్ సన్, ఎస్‌ఐలు సిబ్బంది పాల్గొన్నారు.

## అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం



**ప్రజాపక్షం/సూర్యాపేట :** పోలీసు అమరవీరులు చేసిన త్యాగాలను ప్రతి ఒక్కరు స్మరించుకోవాలని జిల్లా ఎస్‌పి కె నరసింహ కోరారు. పోలీసు అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలలో భాగంగా సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించిన బైక్‌ర్యాలీని ప్రారంభించిన ఆయన మాట్లాడారు. పోలీసు అమరవీరులు చేసిన త్యాగాలను ప్రజలకు తేలియజేయాలనే సదుద్దేశంతో ఈ ర్యాలీ చేపట్టామన్నారు. ప్రస్తుతం సమాజంలో డ్రగ్స్ అత్యంత ప్రమాదకరంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. వీటిని క్షేత్రస్థాయిలో నిర్మూలించడంలో పోలీసులతో ప్రజలు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. జిల్లా పోలీస్ కార్యాలయం నుండి ప్రారంభమైన బైక్‌ర్యాలీ ఎస్‌పి ఇంజనీరింగ్ కళాశాల, కల్నల్ సంతోష్ బాబు చౌరస్తా, పిఎస్‌ఆర్ సెంటర్, శంకర్ విలాస్ సెంటర్, ఎంజి రోడ్డు మీదుగా కొత్త బస్టాండ్ వరకు జరిగింది. ఈ కార్యక్రమంలో అడ్మిన్ అదనపు ఎస్‌పి రవీందర్ రెడ్డి, ఏఆర్ అదనపు ఎస్‌పి జనార్థన్ రెడ్డి, సూర్యాపేట డివిజన్ డిఎస్‌పి ప్రసన్నకుమార్, ఏఆర్ డిఎస్‌పి నరసింహచారి పాల్గొన్నారు.

### పత్తి రైతులకు శాపంగా

# కపాస్ కిసాన్ యాప్

### స్వేచ్ఛగా అమ్ముకునే వెసులుబాటు కల్పించాలి : మైనోద్దిన్



**ప్రజాపక్షం/డిండి:** కపాస్ కిసాన్ యాప్‌తో పత్తి రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎండి. మైనోద్దిన్ అన్నారు. సోమవారం ఆయన స్థానికంగా మాట్లాడుతూ ప్రభుత్వం వ్యవసాయ శాఖ పత్తి రైతుల పంటను సిసిఐ కొనుగోలు కేంద్రాల్లో మిల్లుల్లో అమ్ముకోవాలంటే కపాస్ కిసాన్ యాప్ రైతుల పట్ల శాపంగా మారిందని అన్నారు. రైతుల వివరాలు నమోదు చేసుకోవాలంటే పత్తి పండించిన రైతులు తమ పత్తిని సిసిఐ కొనుగోలు కేంద్రాల్లో అమ్మాలంటే ముందుగా రైతులు వ్యక్తిగతంగా కపాస్ కిసాన్ మొబైల్ యాప్ ప్లే స్టోర్ నుండి డౌన్‌లోడ్ చేసుకొని తమ మొబైల్ నెంబర్‌తో లాగిన్ అవ్వాలని అనంతరం స్లాట్ బుక్ చేసుకొని మిల్లుకు పత్తిని తీసుకుపోవాలనే నిబంధనల వల్ల రైతులు సిసిఐ కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకోలేని పరిస్థితి నెలకొందని, ఫోన్ నెంబర్ ఆక్టివేషన్ లేనివారు ఫోన్ నెంబర్ ఆప్డేషన్ కోసం వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించాలంటే అవగాహన లేని రైతులు తమ పంటను మిల్లులకు తీసుకెళ్ళి నిబంధనల మూలంగా మళ్ళీ వెనుదిరిగే పరిస్థితి ఉందని అన్నారు. రైతులు దాదాపు నిరక్షరాస్యులని అందులో మొబైల్ సైతం ఉండదని అలాంటప్పుడు ఇలాంటి నిబంధనలతో రైతులకు ఎం ఉపయోగమో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆలోచించాలని అన్నారు. ఇప్పటికే వర్షాల మూలంగా రైతులు పత్తి పంటను కోల్పోయారని ఉన్న పంట ఇప్పటికి సరిగ్గా ఆర లేదని అలాంటి పరిస్థితిలో ఉన్న రైతులను సిసిఐ నిబంధనలతో ఇబ్బంది పెట్టడం సరికాదని, తడిసిన పత్తిని సైతం సిసిఐ కేంద్రాల్లో కొనుగోలు చేయాలని కపాస్ కిసాన్ యాప్‌తో సంబంధం లేకుండా నేరుగా మిల్లర్లు కొనుగోలు చేసేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ అధికారులు నిబంధనలు సడలించి రైతులకు శాపంగా మారిన కపాస్ కిసాన్ యాప్‌ను తొలగించాలని డిమాండ్ చేశారు.

**రైతులకు శాపంగా నిబంధనలు....**

ఇప్పటికే వర్షాలకు పంట నష్టపోయామని, ఉన్న పత్తిని సైతం అమ్ముకోవాలని సిసిఐ అధికారులు కేంద్ర ప్రభుత్వం పెట్టిన నిబంధనలతో సిసిఐ మిల్లుల్లో పత్తిని అమ్ముకోలేక మళ్ళి దళారులనే ఆశ్రయించే విధంగా నిబంధనలు రైతుల పాలిట శాపంగా ఉన్నాయని రైతు వడ్లకొండ జంగయ్య ఆవేదన వ్యక్తం చేశారు.


## రిటైర్డ్ హెడ్ కానిస్టేబుల్ పెద్ద సైదులుకు నివాళి



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** స్వాతంత్ర సమరయోధుడు నేలపట్ల రామలింగయ్య కుమారుడు రిటైర్డ్ హెడ్ కానిస్టేబుల్ నేలపట్ల పెద్ద సైదులు మరణం పట్ల తెలంగాణ గీత పనివారల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బొమ్మగాని ప్రభాకర్ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. నల్లగొండ పట్టణానికి చెందిన రిటైర్డ్ హెడ్ కానిస్టేబుల్ సైదులు అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన భౌతికకాయానికి బొమ్మగాని ప్రభాకర్ పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం సానుభూతిని వ్యక్తం చేశారు. అనంతరం జరిగిన అంత్యక్రియలో పాల్గొన్న ప్రభాకర్ మాట్లాడుతూ పొనుగోడు వాస్తవ్యుడైన కాంగ్రెస్ కుటుంబానికి చెందిన పెద్ద సైదులు చిన్న వయసులోనే సామాజిక కార్యక్రమాలలో క్రియాశీలకంగా వ్యవహరిచేవారని గుర్తు చేశారు. పోలీస్ శాఖలో కానిస్టేబుల్ ఉద్యోగం పొందిన సైదులు తన విధులు నిర్వహిసూ, సమాజంలో ప్రజలు, గీత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం తన వంతు ప్రయత్నం చేసే వారిని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గీత పనివారల సంఘం రాష్ట్ర కో ఆర్డినేటింగ్ సెక్రటరి బి. నాగభూషణం, అయిపోస్ రాష్ట్ర సమన్వయ ప్రధాన కార్యదర్శి కెవిఎల్, బొమ్మగాని శ్రీనివాస్,పండ్ల రాములు, బబ్బూరి దేవేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## తుపాన్ దృష్ట్యా రైతులు జాగ్రత్తలు పాటించాలి

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** మొంథా తుపాన్ దృష్ట్యా సూర్యాపేట వ్యవసాయ మార్కెట్‌కు వచ్చే రైతులకు కమీషన్‌దారులు వర్షప్రభావంపై పలు సూచనలు ఇవ్వాలని సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ కొప్పుల వేణారెడ్డి సోమవారం ఒక ప్రకటనలో కోరారు. కమీషన్‌దారులందరూ రైతు సోదరులకు మార్కెట్ యార్డుకు ధాన్యం తీసుకొని వచ్చే విషయంలో తగు జాగ్రత్తలు సూచించాలని పేర్కొన్నారు. ఎవరైనా రైతులు ధాన్యం తీసుకొని వస్తే వాటిని షెడ్లలో మాత్రమే పోయించాలన్నారు. ధాన్యమును ఆరు బయట పోయించకూడదని ఆ ధాన్యం వర్షంకు తడిస్తే మీరే వ్యక్తిగత బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. అంతేగాకుండా కమీషన్‌దారుడిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోబడుతాయని తెలిపారు. రైతులకు టార్బలీన్లు మార్కెట్‌లో అందుబాటులో ఉంచాలన్నారు. వర్షం వస్తే ధాన్యంపై కప్పుకునేలా సూచనలు ఇవ్వాలని కమీషన్‌దారులకు సూచించారు.



# జాతీయం
NATIONAL & GENERAL NEWS

## ముస్తఫాబాద్ ఇకపై కబీర్‌ధామ్ ..

**లక్నో:** ఉత్తరప్రదేశ్‌లో మరో గ్రామం పేరు మారనుంది. లఖింపూర్ ఖేరి జిల్లాలోని ముస్తఫాబాద్ గ్రామం పేరును 'కబీర్‌ధామ్'గా మార్చనున్నట్లు ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ తెలిపారు. ఈ మేరకు తమ ప్రభుత్వం ఒక అధికారిక ప్రతిపాదనను కోరుతుందని, అవసరమైన పరిపాలనా చర్యలు తీసుకుంటుందని చెప్పారు. అప్పటి పాలకులు మార్చిన పేర్లను తిరిగి పునరుద్ధరించడం గతంలోనూ తమ ప్రభుత్వం చేసిందని తెలిపారు. స్మృతి మహోత్సవ్‌మేళా2025లోయోగి అదిత్యానాథ్ సోమవారం మాట్లాడుతూ, గతంలో పాలకులు ప్రభుత్వ ధనంతో శానవాటికలకు సరిహద్దు గోడలను నిర్మించే వారని, ఇప్పుడు ప్రభుత్వ ధనాన్ని మత, సాంస్కృతిక ప్రాధాన్యత ఉన్న స్థలాలనుఅభివృద్ధి చేసేందుకు వినియోగిస్తున్నామని చెప్పారు. సెక్యులరిజం పేరుతో ఒక ప్రాంతం పేరును మార్చడం హిపోక్రసీ అనీ, సెక్యులరిజం సాకుతో వారసత్వాన్ని తుడిచివేసేశకంముగిసిందన్నారు. ఇటీవల తాను వచ్చినప్పుడు ఇక్కడి గ్రామం పేరు ముస్తఫాబాద్ అని చెప్పారని, ఎంతమంది ముస్లింలు నివసిస్తున్నారనిఅడిగినప్పుడుఒక్కరుకూడా లేరని చెప్పారని యోగి అన్నారు.

సిజెఐపై షూ విసిరిన లాయర్ రాకేశ్ కిషోర్‌పై...

## కోర్టు ధిక్కార చర్యలకు 'నో' : 'సుప్రీం'

### అతడిపై చర్యలకు సిజెఐ బి.ఆర్.గవాయ్ విముఖత చూపారని ధర్మాసనం వెల్లడి



**న్యూఢిల్లీ:** భారత ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్. గవాయ్‌పై 'షూ' విసరడం ద్వారా దాడికి యత్నించిన న్యాయవాది రాకేశ్ కిషోర్‌పై కోర్టు ధిక్కార చర్యలకు అనుమతించబోమని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఈ విషయమై సిజెఐ బి.ఆర్.గవాయ్ ఎటువంటి కేసు నమోదు చేయలేదని, అతడిపై చర్యలు చేపట్టడానికి సిజెఐ బి.ఆర్.గవాయ్ విముఖత చూపారని సుప్రీంకోర్టు తెలిపింది. కోర్టులో నినాదాలు చేయడం, బూట్లు విసరడం కోర్టు ధిక్కార కేసు అని, కానీ అదంతా చట్ట ప్రకారం ముందుకు వెళ్లాలా ? వద్దా? అనేది జడ్జిపై ఆధారపడి ఉంటుందని న్యాయమూర్తులు జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్యా బాగ్చీ ద్విసభ్య ధర్మాసనం తెలిపింది.కోర్టు ధిక్కార నోటీసు జారీ చేయడం వల్ల సిజెఐపై షూ దాడికి యత్నించిన వ్యక్తికి అనవసర ప్రాధాన్యత పెరుగుతుందని, ఆ సంఘటన జీవితకాలం గుర్తుంచుకునేలా ప్రాధాన్యత పెంచినట్లు అవుతుంది అని ధర్మాసనం తెలిపింది. ఈ సంఘటన దాని సహజ మరణాన్ని పొందేందుకు తప్పకుండా అనుమతించాలని కూడా ధర్మాసనం వివరించింది.అక్టోబరు 6న సుప్రీంకోర్టు కార్యకలాపాల సమయంలో సిజెఐ వైపు షూ విసిరిన 71ఏళ్ల న్యాయవాది రాకేశ్ కిషోర్‌పై సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్ (ఎస్‌సిబిఎ) దాఖలు చేసిన పిటిషన్‌ను ధర్మాసనం విచారణకు స్వీకరించింది. ఇలాంటి సంఘటనలను నివారించడానికి మార్గదర్శకాలను రూపొందించే విషయాన్ని పరిశీలిస్తామని అత్యున్నత న్యాయస్థానం తెలిపింది. వివిధ కోర్టులలో షూ విసిరే సంఘటనల వంటి వివరాలను క్రోడీకరించాలని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతాను అత్యున్నత న్యాయస్థానం కోరింది. అక్టోబరు 6న దిగ్భ్రాంతికర భద్రతా ఉల్లంఘనలో న్యాయవాది రాకేశ్ కిశోర్ కోర్టు గదిలో సిజెఐ వైపునకు షూ విసిరేందుకు యత్నించాడు. దీంతో బార్ కౌన్సిల్ ఇండియా అతడి లైసెన్స్‌ను తక్షణమే సస్పెండ్ చేసింది. కోర్టు కార్యకలాపాల సమయంలో జరిగిన ఆకస్మిక సంఘటన సమయంలో, అనంతరం కూడా అవాక్కైన సిజెఐ బి.ఆర్.గవాయ్ కోర్టు అధికారులు, కోర్టు గదిలోని భద్రతా సిబ్బందితో దానిని 'విస్మరించమని', తప్పు చేసిన న్యాయవాదిని హెచ్చరికతో విడుదల చేయాలని కోరారు. ఈ ఘటనపై ప్రధానమంత్రి భారత ప్రధాన న్యాయమూర్తితో మాట్లాడారు. ఈ సంఘటన వివిధ వర్గాలలో విస్తృత ఖండనకు దారితీసింది.

## డిజిటల్ అరెస్ట్ మోసాలపై 'సుప్రీం' తీవ్ర ఆందోళన



**న్యూఢిల్లీ :** దేశవ్యాప్తంగా పెరుగుతున్న 'డిజిటల్ అరెస్ట్' మోసాలపై సుప్రీంకోర్టు తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఈ మోసాల్లో డిజిటల్ కేటుగాళ్లు.. తమను తాము పోలీసు, సిబిఐ, ఇడి అధికారులుగా ప్రదర్శించుకుని, తప్పుడు కోర్టు ఆదేశాలు చూపించి అమాయకుల నుంచి డబ్బు దోచేస్తున్నారు. ఈ సైబర్ క్రైమ్‌లు 'సిస్టమ్‌లో ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీస్తాయి' అని సుప్రీంకోర్టు హెచ్చరించింది. సుమోటోగా కేసును విచారణకు తీసుకున్న జస్టిస్ సూర్య కాంత్, జయమల్య బాగ్చీలతో కూడిన బెంచ్, అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు నోటీసులు జారీ చేసింది. ఈ మోసాలకు సంబంధించి తమ పరిధిలో నమోదైన ఎఫ్ఐఆర్‌ల వివరాలు, దర్యాప్తు పురోగతి, ఫిర్యాదుల సంఖ్య వంటి సమాచారాన్ని అందించాలని కోర్టు రాష్ట్రాల్నీ, యుటిలను ఆదేశించింది. నవంబర్ 3న మరోసారి విచారణ జరుపుతామని చెప్పింది. ఈ అంశం మీద సిబిఐ దర్యాప్తు చేపట్టాలా, లేదా? అనే అంశంపై కోర్టు నిర్ణయాన్ని వెలువరించనుంది. ఈ క్రైమ్‌లు పాన్‌ఇండియా స్థాయిలో, అంతర్జాతీయ లింకులతో (మయన్మార్, థాయ్‌లాండ్ నుంచి) జరుగుతున్నాయని గుర్తించి, అన్ని కేసులను సబిఐకి అప్పగించే అవకాశం ఉందని సూచించింది. సబిఐకి ఈ కేసులను డీల్ చేయడానికి అదనపు వనరులు, సైబర్ ఎక్స్‌పర్టులు అవసరమా? అని కూడా కోర్టు ప్రశ్నించింది. సబిఐ ప్రతినిధి, సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా కొన్ని కేసులపై ఇప్పటికే దర్యాప్తు జరుగుతోందని కోర్టుకు తెలిపారు. ఈ మోసాలు ప్రత్యేకించి సీనియర్ సిటిజన్స్‌ను లక్ష్యంగా చేసుకుంటున్నాయి. ఉదాహరణకు హర్యానా అంబాలాలో ఒక వృద్ధ దంపతుల నుంచి రూ.1.05 కోట్లు మోసం చేసిన కేసు (సెప్టెంబర్ 2025) ఆధారంగా కోర్టు స్పందించింది.

## ఎస్ఐఆర్‌పై తొందరొద్దు

### ఇసికి జమ్ముకశ్మీర్ సిఎం సూచన



**శ్రీనగర్ :** దేశవ్యాప్తంగా నిర్వహించ తలపెట్టిన ఓటర్ల జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్)కు ఎన్నికల కమిషన్ తొందరపడకూడదని జమ్ముకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా సూచించారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికలు ముగిసే వరకు వేచి ఉండాలన్నారు. ఎస్ఐఆర్‌కు సంబంధించి ఇసి కీలక ప్రకటన చేయడానికి ముందు జమ్ముకశ్మీర్ సిఎం స్పందించారు. అసెంబ్లీ సభ కార్యకలాపాలు సోమవారం వాయిదా పడిన తర్వాత తన కార్యాలయ ఛాంబర్‌లో విలేకరులతో మాట్లాడారు. బిహార్‌లో ఎస్ఐఆర్ గురించి ఇప్పటికే భయాలు ఉన్నాయని, ఈ ప్రక్రియ వల్ల దీన్ని చేపట్టే వారికి ఏమైనా ప్రయోజనాలు ఉంటాయో లేదో ఇంకా స్పష్టంగా తెలియదన్నారు. బిహార్‌లో ఎన్నికలు పూర్తి చేయనివ్వండి, అప్పుడు అది ప్రయోజనకరంగా ఉందో లేదో చూద్దాం. అప్పుడు దేశంలోని మిగిలిన ప్రాంతాలలో దీనిని అమలు చేయడం గురించి మనం మాట్లాడుకోవచ్చు అని ఆయన అన్నారు. దేశవ్యాప్త ఎస్ఐఆర్‌కు తొందరపడవద్దని ఆయన పోల్స్ సంఘానికి సూచించారు. లేకపోతే భారత ఎన్నికల సంఘం తన స్వాతంత్ర్యాన్ని కోల్పోయి, ఒక నిర్దిష్ట రాజకీయ పార్టీ ఒత్తిడిలో పనిచేస్తున్నట్లు అనిపిస్తుందని, ఇంతకు ముందు కూడా దీనిని చూశామని అన్నారు. జమ్ముకశ్మీర్‌లో సరిహద్దుల పునర్విభజన ప్రజల ప్రయోజనం కోసం కాదు, ఒక రాజకీయ పార్టీ కోసం జరిగిందన్నారు. కొత్త సీట్ల విభజన, వాటిని సృష్టించబడిన విధానం నేరుగా ఒక రాజకీయ పార్టీకి మాత్రమే ప్రయోజనం చేకూర్చిందని, ఇసి ఇలాంటి తప్పు చేయకూడదన్నారు. జమ్ముకశ్మీర్‌లోని నాలుగు రాజ్యసభ స్థానాలకు ఎన్నిక కోసం నేషనల్ కాన్ఫరెన్స్ (ఎన్‌సి), బిజెపి మధ్య అవగాహన ఉందనే కథనాలను అబ్దుల్లా తోసిపుచ్చారు. ఎన్‌సి మూడు సీట్లు గెలుచుకున్నప్పటికీ, గత వారం జరిగిన పోలింగ్‌లో బిజెపి ఒక స్థానంలో విజయం సాధించింది. కాగా, అబ్దుల్లా అలాంటి కథనాలను తిరస్కరిస్తూ తమ మధ్య ఎటువంటి అవగాహన లేదని స్పష్టం చేశారు. జమ్ముకశ్మీర్‌లో బిజెపిని నేరుగా ఎదుర్కొనే ఏకైక పార్టీ నేషనల్ కాన్ఫరెన్స్ అని అర్థం చేసుకోవాలని, మరెవరి వల్లా అది సాధ్యం కాదన్నారు. తాము రహస్య ఒప్పందాలు కుదుర్చుకునే వారిం కాదన్నారు. ఒకవేల అలా చేయాల్సి వస్తే బహిరంగంగా చేసి ఉండేవాళ్ళమన్నారు. పాలన దెబ్బతినకుండా తన ప్రభుత్వం, కేంద్రం మధ్య సంబంధాలు స్నేహపూర్వకంగా ఉండాలని తాను కోరుకుంటున్నానని అబ్దుల్లా అన్నారు. అయితే, ప్రభుత్వాల మధ్య సంబంధాలలో, ఎన్‌సి, బిజెపి మధ్య సంబంధాలలో భారీ వ్యత్యాసం ఉందని ఆయన ఎత్తి చూపారు. ఎన్‌సి, బిజెపి మధ్య ఎటువంటి సంబంధం లేదు, భవిష్యత్తులోనూ ఏర్పడదన్నారు. రాజ్యసభ ఎన్నికలు 'ఫిక్స్‌డ్ మ్యాచ్' అని హంద్వారా ఎమ్మెల్యే సజాద్ గని లోన్ చేసిన ఆరోపణకు స్పందిస్తూ, తాను పాల్గొనడానికి కూడా సిద్ధంగా లేనప్పుడు ఒక వ్యక్తి ఎన్నికలపై ఎందుకు వ్యాఖ్యానిస్తాడో తనకు అర్థం కావడం లేదని అబ్దుల్లా అన్నారు. రాజ్యసభ ఎన్నికల ఫలితంపై మీడియా ఆశ్చర్యంగా వ్యవహరిస్తున్నట్లు అబ్దుల్లా అన్నారు. క్రాస్ ఓటింగ్ చేసిన లేదా ఉద్దేశపూర్వకంగా తమ ఓట్లను వృథా చేసిన ఎమ్మెల్యేల పేర్లు బహిరంగంగా బయటకు రావాలని తాను కోరుకుంటున్నానని ఎన్‌సి నాయకుడు అన్నారు. 'నాలుగు ఓట్లు బిజెపికి అనుకూలంగా పడ్డాయి, బిజెపి ప్రజలను ఆకర్షించడానికి ప్రయత్నించిందని, వారు ఏ ప్రాతిపదికన ఆకర్షితులయ్యారో, కాషాయ పార్టీ మాత్రమే సమాధానం చెప్పగలదన్నారు.

## తొక్కిసలాట బాధిత కుటుంబాలతో విజయ్ భేటీ



**చెన్నై :** తమిళనాడులోని కరూర్‌లో తొక్కిసలాట జరిగిన నెల రోజుల తరువాత బాధిత కుటుంబాలను నటుడు, టివికె చీఫ్ విజయ్ సోమవాం మహాబలిపురంలో కలిశారు. సమావేశ వేదిక అయిన ఓ రిసార్ట్‌కు కరూర్ నుండి మొత్తం 37 కుటుంబాలను తరలించినట్లు తమిళగ వెట్రీ కజగం (టివికె) వర్గాలు తెలిపాయి.ఇది ఒక రహస్య సమావేశమని, తమ నాయకుడు వారిని వ్యక్తిగతంగా కలిశారని, బాధిత కటుంబాలకు భోజనం కూడా ఏర్పాటు చేశారని చెప్పారు. ఆ కుటుంబాలకు విద్య, స్వయం ఉపాధి, గృహనిర్మాణంతో పాటు ఆర్థిక సహాయం అందిస్తామని విజయ్ హామీ ఇచ్చారని వర్గాలు తెలిపాయి. అయితే బాధిత కుటుంబాలను మహాబలిపురానికి తరలించినందుకు వారికి విజయ్ క్షమాపణలు చెప్పారు. అధికారుల నుండి అనుమతి పొందలేకపోయినందున తాను కరూర్‌ను సందర్శించలేనన్నారు. త్వరలోనే కరూర్‌లో వారిని తప్పకుండా సందర్శిస్తానని ఆయన హామీ ఇచ్చారు. భావోద్వేగానికి గురైన టీవీకే చీఫ్.. ఈ విషాద ఘటనకు వారి క్షమాపణ కోరారు. తమ ప్రియమైన వారి నష్టాన్ని తాను ఎప్పటికీ భర్తీ చేయలేకపోయినా, బాధిత కుటుంబాలను తన సొంత కుటుంబాలలా చూసుకుంటానని మూడు గంటలకు పైగా జరిగిన వ్యక్తిగత సమావేశంలో ఆయన చెప్పారని పార్టీ వర్గాలు తెలిపాయి. ముందుగా, బాధితుల కుటుంబ సభ్యులను ఐదు బస్సుల్లో తీసుకువచ్చి. మధ్యాహ్నం ఇక్కడి నుండి దాదాపు 400 కి.మీ దూరంలో ఉన్న కరూర్‌కు తిరిగి తీసుకువెళతారని ఆ వర్గాలు తెలిపాయి. విజయ్ తన ప్రియమైన వారిని విడిచి వెళ్ళిన కు టుంబాలను వ్యక్తిగతంగా కలవడానికి, తన సంతాపాన్ని తెలియజేయడానికి వీలుగా రిసార్ట్‌లో విజయ్ టివికె సమావేశాన్ని ఏర్పా టు చేసింది. సెప్టెంబర్ 27న విజయ్ ప్రసంగించిన టివికె సమావేశంలో జరిగిన తొక్కిసలాటలో 41 మందిప్రాణాలుకోల్పోగా,60మందికి పైగా గాయపడ్డారు. విజయ్ తన సంతాపాన్ని, సానుభూతిని ప్రకటించిన రిసార్ట్‌ను సందర్శించవద్దని టివికె నాయకత్వం అంతకుముందు తన కార్యకర్తలను ఆదేశించింది. తొక్కిసలాట కారణంగా నిలిపివేయబడినతనరాజకీయ ప్రచార కార్యక్రమాన్ని విజయ్ తిరిగిప్రారంభించేఅవకాశంఉందని తెలిపింది.

## అంబులెన్స్‌లు ఎద్దులబండ్లుగా మారాయ్

### ఉత్తరప్రదేశ్ ప్రభుత్వంపై ఎస్‌పి చీఫ్ అఖిలేశ్ యాదవ్ ధ్వజం




**హమిర్‌పూర్/లక్నో :** ఉత్తరప్రదేశ్ హమీర్‌పూర్ జిల్లాలో ఒక గర్భిణి బురద, నీటితో నిండిన, చదును చేయని రోడ్డు గుండా ఎద్దుల బండిపై ఆసుపత్రికి తీసుకెళ్తున్న వీడియో వైరల్ కావడంపై సమాజ్‌వాది పార్టీ చీఫ్ అఖిలేశ్ యాదవ్ స్పందించారు. రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్రంగా మండిపడ్డారు. రోడ్డు పూర్తిగా దెబ్బతినడంతో అంబులెన్స్ బాధిత ఇంటివరకుచేరుకోలేకపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉత్తరప్రదేశ్ ఆరోగ్య మంత్రి ఉత్సవ ప్రదర్శనలకు వెళ్లడం మానుకుని ప్రజల కష్టాల పట్ల శ్రద్ధ చూపాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం అంబులెన్స్‌లను ఎద్దులబండ్లు మారుస్తుందని ఆరోపిస్తూ అఖిలేశ్ ఒక వీడియోను ఎక్స్‌లో షేర్ చేశారు. ఉత్తర ప్రదేశ్‌లో ఎలాంటి అభివృద్ధి జరుగుతుందని ప్రశ్నించారు. బిజెపి దుష్ట పాలనలో అంబులెన్స్‌లు ఎద్దులబండ్లుగా మారాయని,ట్రిలియన్‌డాలర్ల ఆర్థిక వ్యవస్థ ఎద్దుల బండ్లపై నడుస్తుందా అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి తన తదుపరి క్షేత్ర పర్యటనలో రోడ్లు, అంబులెన్స్‌ల పరిస్థితిని పరిశీలించాలని, అవసరమైతే ఢిల్లీ బైనాక్యులర్లు లేదా డ్రోన్‌లను ఉపయోగించాలని డిమాండ్ చేశారు. కాగా, రోడ్డు సరిగా లేక ఓ గర్భిణి ఆసుపత్రికి ఎద్దులబండిలో వెళ్లిన ఘటన శనివారం పర్సద్వా డేరా గౌ ఘాట్ చాని గ్రామం లో జరిగింది. బురదమయమైన, చదును చేయని రోడ్డు కారణంగా అంబులెన్స్ చిక్కుకుపోవడంతోగర్భిణినిఆమె 60ఏళ్ల మామ కృష్ణ కుమార్ కేవత్ ఎద్దుల బండిపై ఏడు కిలోమీటర్ల దూరంలో ఉన్న సిసోలోర్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌కు తీసుకెళ్లాడు. చిత్తడినేలలు, అసమానమైన ట్రాక్ ద్వారా ప్రయాణం దాదాపు మూడు గంటలు పట్టింది. ప్రసవానికిఇంకా రెండు రోజులుమాత్రమే ఉందని వైద్యులు కుటుంబ సభ్యులకు తెలియజేసి, ప్రాథమిక చికిత్స తర్వాత ఆమెను డిశ్చార్జ్ చేశారు. ప్రతి వర్షాకాలంలో ఈ ప్రాంతంలోని దాదాపు 500 మంది నివాసితులు ఇలాంటి ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, రోడ్డు బురదమయంగా మారి, సమీప పట్టణాల నుండి వారిని వేరు చేస్తుందని స్థానికులు తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో తమ భుజాలపై లేదా ఎద్దుల బండ్లపై రోగులను మోసుకెళ్లడం తప్ప తమకు వేరే మార్గం లేదని సామాజిక కార్యకర్త అరుణ్ నిషాద్ పేర్కొన్నారు. గత సంవత్సరంమార్చిలోగ్రామస్తులు సరైన రోడ్డును డిమాండ్ చేస్తూ ఆరు రోజుల నిరసన చేపట్టారు. లోక్‌సభ ఎన్నికల తర్వాత నిర్మాణం ప్రారంభమవుతుందని అప్పటి సబ్‌డివిజనల్ మేజిస్ట్రేట్ వారికి హామీ ఇచ్చారని, కానీ ఒక సంవత్సరం కంటే ఎక్కువ కాలం గడిచినా ఎటువంటి పని ప్రారంభించలేదని ఆయన అన్నారు. తమ గ్రామాన్ని ప్రధాన రహదారినెట్‌వర్క్‌కుఅనుసంధానించే రహదారి నిర్మాణం జరిగేలా చూడాలని జిల్లా యంత్రాంగం, స్థానిక ఎమ్మెల్యేకు గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు.

## డిఎంకె, కాంగ్రెస్ ఒకే మార్గంలో ప్రయాణం

**చెన్నై :** డిఎంకె, తమ మిత్రపక్షమైన కాంగ్రెస్ ఒకప్పుడు వేర్వేరు మార్గాల్లో నడిచి ఉండవచ్చు కానీ ఇప్పుడు దేశ ప్రయోజనాల దృష్ట్యా ఒకే వైపు ఉన్నాయని అధికార డిఎంకె అధ్యక్షుడు, తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ స్పష్టం చేశారు. లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీతో తనకున్న స్నేహపూర్వక సంబంధాలను డిఎంకె చీఫ్ హైలైట్ చేస్తూ, కాంగ్రెస్ నాయకుడు తనను అన్నయ్యగా భావిస్తున్నారని అన్నారు. విరుధునగర్ జిల్లా కాంగ్రెస్ నాయకుడి కుమారుడి వివాహ కార్యక్రమానికి హాజరైన సిఎం మీడియాతో మాట్లాడారు.

## యుద్ధ తరహా పరిస్థితులకు సిద్ధం

### సరిహద్దుల్లో ఎప్పుడైనా, ఏదైనా జరగొచ్చు : రాజ్‌నాథ్‌సింగ్



**న్యూఢిల్లీ:** యుద్ధ తరహా పరిస్థితులు ఎదుర్కోవడానికి దేశం ఎల్లప్పుడూ అనివార్యంగా సిద్ధంగా ఉండాలని రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. న్యూఢిల్లీలో సోమవారం ఒక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, ఈ ఏడాది మే నెలలో పాకిస్థాన్‌తో జరిగిన నాలుగు రోజుల సైనిక సంఘర్షణ తరహా పరిస్థితులేవైనా సరిహద్దుల వెంట ఎప్పుడైనా జరగవచ్చుననీ, అందువల్ల అలాంటి వాటిని ఎదుర్కోవడానికి దేశం సిద్ధంగా ఉండాలని అన్నారు.'ఆపరేషన్ సిందూర్' సందర్భంగా భారతదేశం స్పందించి గట్టి సమాధానం చెప్పినప్పటికీ కూడా దీనిని ఒక ఉదాహరణగా తీసుకుని అధ్యయనం చేసి భవిష్యత్తులో ఎదురయ్యే జాతీయ భద్రతా సవాళ్ళ ప్రతిఘటన కార్యాచరణకు ఒక ప్రణాళికగా పాఠాలు నేర్చుకోవాల్సిన అవసరం ఉందని రాజ్‌నాథ్‌సింగ్ అన్నారు. ఈ ఏడాది మే 7 నుండి 10వ తేదీ వరకూ నిగిప శక్తిమంతమైన సైనికచర్య సందర్భంగా దేశీయంగా ఉత్పత్తి చేసిన సైనిక పరికరాలనే సమర్థవంతంగా ఉపయోగించామని చెప్పారు. ఈ పరికరాలే దేశానికి ప్రాంతీయంగా, అంతర్జాతీయంగా కీర్తిని తెచ్చిపెట్టాయన్నారు.''ఆపరేషన్ సిందూర్''ను ఒక ఉదాహరణగా తీసుకుని అధ్యయనం చేయాలి, భవిష్యత్ కార్యాచరణకోసం పాఠాలు నేర్వాలి, మరోసారి సరిహద్దుల్లో ఎక్కడైనా, ఎప్పుడైనా, ఇలాంటి ఘటన ఏదైనా జరగవచ్చుననే విషయాన్ని ఈ సైనిక చర్యరుజువుచేసింది''అన్నారు.అందువల్ల మనం యుద్ధంతరహాపరిస్థితులనుఎదుర్కోవడానికిఎల్లప్పుడూ సిద్ధంగా ఉండాలి, ప్రస్తుతం ప్రపంచంలో అనిశ్చిత పరిస్థితులు నెలకుని ఉన్నాయి, ఈ పరిస్థితులపై ప్రతి రంగంలోనూ చాలా లోతైన అధ్యయనం చేయాల్సిన అవసరం ఉంది, ఈ అనిశ్చితికి దేశీయీకరణ సాధించడం ఒక్కటే ప్రధాన మార్గం, అందుకు మనం సన్నాహాలు చేసుకోవాలి,సవాళ్ళు ఎదుర్కోవాలంటే దేశీయంగా మనల్ని మనం సిద్ధం చేసుకోవడం ముఖ్యం అన్నారు. ''బాగా వేళ్ళూనుకున్న ప్రపంచవ్యవస్థ ఇప్పుడు బలహీనంగా ఉంది, రోజు రోజుకూ అనేక ప్రాంతాలలో సంఘర్షణాత్మక మండలాలు పెరుగుతున్నాయి, అందువల్ల భారతదేశం తన భద్రతను, భద్రతా వ్యూహాలను పునర్నిర్వచించుకోవాల్సిన అవసరం ఉంది, భారతదేశ 'ఆకాశ్' క్షిపణ వ్యవస్థ శక్తిసామర్థ్యాలను యావత్ ప్రపంచం కళ్ళారా చూసింది, బ్రహ్మోస్,అక్షతీర్ గగనతల రక్షణ నియంత్రణ వ్యవస్థను, ఇతర దేశీయ పరికరాల సామర్థ్యాలను యావత్ ప్రపంచం గమనించింది, దేశీయంగా మనం తయారు చేసుకున్న పరికరాలు, వేదికలను ఆపరేషన్ సిందూర్ సందర్భంగా సమర్థంగా ఉపయోగించుకుని చూపిం చాం'' అన్నారు. ఎంతో పరాక్రమవంతులైన భారతదేశ సైనికబలగాలకే ఈ సైనిక చర్యల విజయ ఘనత చెందుతుందన్నారు. దేశ సైన్యం, నావికాదళం, వైమానికదళంతోపాటుమరోవైపు భారత పరిశ్రమ కూడా ఒక కీలక మూలస్తంభం, పెద్ద కవచం అన్నారు.


**PRATAP NARENDER REDDY COLLEGE OF PHARMACY**
( Approved by AICTE, PCI and Affiliated to JNTUH )
1-117&1-118 Peddashapur (Vill) Shamshabad (M), Rangareddy (Dist) - 509329
Ph: 08413-255255, 99129140488, 9441113576, 95733064547

B.PHARMACY/ PHARMA-D/. M.PHARMACY Spot / Category-B Adnissions - 2025 - 26

| COURSE | B.Pharmacy | Pharma - D | EAMCET CODE |
|---|---|---|---|
| Intake | 100 | 30 | PNRP |
| 'B' Cat. Seats | 30 | 09 | |

PEGCET - Category - B Admissions - 2025 - 26

| COURSE (M. Pharmacy) | Intake | 'B' Cat | PGECET CODE |
|---|---|---|---|
| Pharmaceutics | 15 | 04 | PNRP1 |
| Pharmaceutical Analysis | 15 | 04 | |

Application forms and instructions to the candidates can be obtained from the College office, filled application forms can be submitted in the college office , admission will be made as per the guidelines of TGCHE and Govt of TG.
Sd/- Principal

**CHILKUR BALAJI COLLEGE OF PHARMACY**
( Approved by AICTE, PCI and Affiliated to JNTUH )
Azeeznagar (Vill) Moinabad (M), Rangareddy (Dist) - 509325
Ph: 9290403667, 6302464946

B.PHARMACY/ PHARMA-D/. M.PHARMACY Spot / Category-B Adnissions - 2025 - 26

| COURSE | B.Pharmacy | Pharma - D | EAMCET CODE |
|---|---|---|---|
| Intake | 100 | 30 | CBCP |
| 'B' Cat. Seats | 30 | 09 | |

PEGCET - Category - B Admissions - 2025 - 26

| COURSE (M. Pharmacy) | Intake | 'B' Cat | PGECET CODE |
|---|---|---|---|
| Pharmaceutics | 15 | 04 | CBCP1 |
| Pharmaceutical Analysis | 15 | 04 | |

Application forms and instructions to the candidates can be obtained from the College office, filled application forms can be submitted in the college office , admission will be made as per the guidelines of TGCHE and Govt of TG.
Sd/- Principal

**VISION College Of Pharmacy Sciences & Research**
( Approved by AICTE, PCI and Affiliated to JNTUH )
RNS. Colony, Boduppal, Medipally (M), Medchal - Malkajgiri (Dist) - 509329
Ph:82297101215,8297101206

B.PHARMACY/ PHARMA-D/. M.PHARMACY Spot / Category-B Adnissions - 2025 - 26

| COURSE | B.Pharmacy | Pharma - D | EAMCET CODE |
|---|---|---|---|
| Intake | 100 | 30 | VPRG |
| 'B' Cat. Seats | 30 | 09 | |

PEGCET - Category - B Admissions - 2025 - 26

| COURSE (M. Pharmacy) | Intake | 'B' Cat | PGECET CODE |
|---|---|---|---|
| Pharmaceutics | 15 | 04 | VPRG1 |
| Pharmaceutical Analysis | 15 | 04 | |
| Regulatory Affairs | 15 | 04 | |

Application forms and instructions to the candidates can be obtained from the College office, filled application forms can be submitted in the college office , admission will be made as per the guidelines of TGCHE and Govt of TG.
Sd/- Principal



**BEFORE THE HON'BLE CHIT ARBITRATOR THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT WARANGAL**
**ABR. NO. 332 OF 2025**
Between:-
**M/s. Shriram chits (India) Pvt Ltd., Warangal-I Branch, Rep by its GPA Holder cum Legal Managar,** .....Disputant
VERSUS
**M.BHARATH & OTHERS** ...Opponents
1. Mudigonda Bharath S/O Sarvesham Aged About 47 Years Occ: Business. R/O. H.No.5-1- 3,Kothur, Hanamkonda.
2. Adluri Ramesh Chary S/O Rajamouli Aged About 60 Years Occ: Medical officer Damera . R/O. H.No. 7-3-31,Machilibazar, Hanamkonda.
Take notice that the above Dispute is filed against you and others for recovery of money, summon were issued on you, but you failed to receive the same, The above dispute is posted on. **07.11.2025** for your appearance. On that day you have you appear in person at **11-00 a.m** before the Deputy Registrar referred above other-wise the case, will be decided ex-parte.
**CHIT ARBITRATOR/ DEPUTY REGISTRAR OF CHITS, WARANGAL**

**BEFORE THE HON'BLE CHIT ARBITRATOR THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT WARANGAL**
**ABR. NO. 333 OF 2025**
Between:-
**M/s. Shriram chits (India) Pvt Ltd., Warangal-I Branch, Rep by its GPA Holder cum Legal Managar,** ..... Disputant
VERSUS
**D.PADMA & OTHERS** ......Opponents
1. Deshaboina Padma W/O Rammurthy Aged About 46 Years Occ: Business. R/O. H.No. 2-9-697/3, NGO's Colony, Hanamkonda.
2. Deshaboina Rammurthy S/O Narsaiah Aged About 59 Years Occ:Driver Kakathiya University Warangal. R/O. H.No. 2-9-697/3, NGO's Colony, Hanamkonda.
3. Nakkala Yadagiri S/O Ilaiah Aged About 50 Years Occ:Book Keeper Kakathiya University Warangal. R/O. H.No. 2-4-1326/1, Gandhinagar, Hanamkonda.
4. Chigiri Pranaykumar S/O Mondaiah Aged About 55 Years Occ:Asst.Registrar Kakathiya University Warangal. R/O. H.No.2-1-1267;Naimnagar, Hanamkonda.
5. Thota Prabhakar S/O Ilaiah Aged About 58 Years Occ:Care Taker-II Kakathiya University Warangal. R/O. H.No.55-1-451, Bheemram, Hanamkonda.
Take notice that the above Dispute is filed against you and others for recovery of money, summon were issued on you, but you failed to receive the same, The above dispute is posted on. **07.11.2025** for your appearance. On that day you have you appear in person at **11-00 a.m** before the Deputy Registrar referred above otherwise the case will be decided ex-parte.
**CHIT ARBITRATOR/ DEPUTY REGISTRAR OF CHITS WARANGAL.**

**BEFORE THE HON'BLE CHIT ARBITRATOR THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT WARANGAL**
**ABR. NO. 334 OF 2025**
Between:-
**M/s. Shriram chits (India) Pvt Ltd., Warangal-I Branch, Rep by its GPA Holder cum Legal Managar,** ..... Disputant
VERSUS
**G.SHIVA & OTHERS** ...Opponents
1.Gottimukkula Shiva S/O Srinivas Aged About 32 Years Occ: Business. R/O. H.No.10- 11-102, Ramavari Street, Girmajipet, Warangal.
2. Konda Kiran S/O Narsaiah Aged About 35 Years Occ:Business.R/O. H.No.2- 18, Shayampet, Jagampalli, Peddakodepaka, Warangal.
3.Gottimukkula Srinivas S/O Laxminarayana Aged About 53 Years Occ: Chainman at Director of Town & Country Plainning at warangal.R/O. H.No. 10-11-102, Ramavari Street, Girmajipet, Warangal.
4. Mittapalli Venugopal Rao S/O Janardhan Aged About 57 Years Occ: Superintendent at Director of Town & Country Plainning at warangal. R/O. H.No.8-7-17/B,Girmjipet, Opp: CKM Hospital, Warangal.
Take notice that the above Dispute is filed against you and others for recovery of money, summon were issued on you, but you failed to receive the same, The above dispute is posted on. **07.11.2025** for your appearance. On that day you have you appear in person at **11-00 a.m** before the Deputy Registrar referred above otherwise the case will be decided ex-parte.
**CHIT ARBITRATOR/ DEPUTY REGISTRAR OF CHITS WARANGAL.**

**BEFORE THE HON'BLE CHIT ARBITRATOR THE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR AT WARANGAL**
**ABR. NO. 335 OF 2025**
Between:-
**M/s. Shriram chits (India) Pvt Ltd., Warangal-I Branch, Rep by its GPA Holder cum Legal Managar,** .....Disputant
VERSUS
**M.SAMPATH & OTHERS** .....Opponents
1. Muddangula Sampath S/O Kommalu Aged About 40 Years Occ: Civil Contractor. R/O. H.No. 4-85/1, Ashoknagar, Khanapur, Pakal ashoknagar, Warangal.
2. Vattam Veeraswamy S/O Kannaiah Aged About 43 Years Occ: Teacher MPPS Masamally. R/O. H.No. 2-35-1,Sadhireddy Pally, Warangal.
3. Vattam Venkatesh S/O Laxmaiah Aged About 38 Years Occ: Teacher Govt. TWAHS Sadhireddy pally. R/O. H.No. 2-47, Sadhireddy Pally, Warangal.
4. Goggali Venkanna S/O Veeraiah Aged About 41 Years Occ:Teacher. R/O. H.No. 6-15, Ashoknagar, Khanapur, Pakal ashoknagar, Warangal.
Take notice that the above Dispute is filed against you and others for recovery of money, summon were issued on you, but you failed to receive the same, The above dispute is posted on. **07.11.2025** for your appearance. On that day you have you appear in person at **11-00 a.m** before the Deputy Registrar referred above otherwise the case will be decided ex-parte.
**CHIT ARBITRATOR / DEPUTY REGISTRAR OF CHITS WARANGAL.**

**BEFORE THE HON'BLE CHIT ARBITRATOR THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT WARANGAL**
**ABR. NO. 336 OF 2025**
Between:-
**M/s. Shriram chits (India) Pvt Ltd., Warangal-I Branch, Rep by its GPA Holder cum Legal Managar,** .....Disputant
VERSUS
**M.BHARATH & OTHERS** ......Opponents
2. Mudigonda Thirupathi S/O Sarvesham Aged About 43 Years Occ: Business. R/O. H.No. 5-1-3, Kothur, Hanamkonda.
Take notice that the above Dispute is filed against you and others for recovery of money, summon were issued on you, but you failed to receive the same, The above dispute is posted on. **07.11.2025** for your appearance. On that day you have you appear in person at **11-00 a.m** before the Deputy Registrar referred above other-wise the case will be decided ex-parte.
**CHIT ARBITRATOR/ DEPUTY REGISTRAR OF CHITS WARANGAL.**

**BEFORE THE HON'BLE CHIT ARBITRATOR THE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR AT WARANGAL**
**ABR. NO. 337 OF 2025**
Between:-
**M/s. Advaita Chit Funds India Pvt. Ltd., Hanamkonda Branch, Rep by its GPA Holder cum Foreman,** .....Disputant
VERSUS
**G.PRADEEP REDDY & OTHERS** ......Opponents
1. Sri. Gottimukkula Pradeep Reddy, S/o, Sambireddy, Age: 25 Yrs, Occu: Business, R/o:H.No:5-9-93/1, Sikhwada, Kishanpura, Hnaumakonda.
2. Sri. Siripuram Chandra Mouli, S/o, Rajaiah, Age: 52 Yrs, Occu: S.G.T, R/o: H.No: 8-4-90/A, Gandhinagar, Near Lic Office, Siricilla, Karimnagar.
3.Sri. Nalla Bhoomaiah, S/o, Gangaram, Age: 50 Yrs, Occu: G.H.M. R/o:H.No:5-83. Vill: Manoharraopet, Mdl: Korutla, Dist: Jagtyal.
4. Sri. Madagani Raghu Nandan, S/o, Narsimha, Age: 51 Yrs, Occu: S.A, R/o: H.No: 4-3-180/2, Padmanagar, Jagityal.
5. Sri. Chitti Jagadish, S/o, Rajanna, Age: 52 Yrs, Occu: Asst. Director, R/o:H.No:1-9-1117/A, Postal Colony, Hanumakonda.
6. Sri. Bochu Prasada Rao, S/o, Saraiah, Age: 44 Yrs, Occu: S.A.R/o:H.No:2-1-761, Lashkarbazar, Naimnagar, Hanumakonda.
Take notice that the above Dispute is filed against you and others for recovery of money, summon were issued on you, but you failed to receive the same, The above dispute is posted on. **07.11.2025** for your appearance. On that day you have you appear in person at **11-00 a.m** before the Deputy Registrar referred above otherwise the case will be decided ex-parte.
**CHIT ARBITRATOR/ DEPUTY REGISTRAR OF CHITS WARANGAL.**

ప్రజాపక్షం
మంగళవారం, 28 అక్టోబరు

# చైనా 15వ పంచవర్ష ప్రణాళిక

ప్రణాళికాబద్ధ అభివృద్ధికి పంచవర్ష ప్రణాళికలు సరైన మార్గసూచికలు. మన దేశంలో స్వాతంత్ర్య పోరాటకాలంలో మొగ్గతొడిగిన ప్రణాళికావిధానం, స్వాతంత్ర్యానంతరం ప్రాణం పోసుకుంది. నవ స్వతంత్ర దేశాలకు ఆశాజ్యోతిగా వెలుగొందిన సోవియట్ యూనియన్ అనుసరించిన ప్రణాళికా విధానం భారత్ లాంటి దేశాలకు ప్రేరణ అయింది. పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ ప్రభుత్వం మిశ్రమ ఆర్థిక వ్యవస్థతోపాటు పంచవర్ష ప్రణాళిక విధానం ఎంచుకుంది. దేశ అవసరాలు, అవకాశాలు, సమగ్రాభివృద్ధి లక్ష్యంగా ప్రణాళికా సంఘం దేశాభివృద్ధికి రూపశిల్పి అయింది. నెహ్రూ పొడగిట్టని బిజెపివారు కేంద్రంలో అధికారంలోకి వచ్చాక ప్రణాళికా సంఘాన్ని రద్దుచేసి నీతి ఆయోగ్ ఏర్పాటు చేసుకున్నారు. దేశ ఆర్థిక వ్యవస్థలో ఆదేశిక శిఖరాలకు చేరిన ప్రభుత్వరంగాన్ని ధ్వంసం చేస్తూ ప్రైవేటురంగానికి పెద్దపీట వేస్తున్నారు. కాగా మన పొరుగు దేశమైన సోషలిస్టు చైనా ప్రజా రిపబ్లిక్ ప్రణాళికాబద్ధ ఆర్థికాభివృద్ధిని కొనసాగిస్తూ ప్రపంచంలో అమెరికా తదుపరి రెండవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగింది. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలు ద్రవ్యోల్బణ భారం, వాణిజ్య యుద్ధాలు, భౌగోళిక–రాజకీయ సంఘర్షణలతో సతమతమవుతున్న వాతావరణంలో చైనా కమ్యూనిస్టు పార్టీ 20వ కేంద్ర కమిటీ నాల్గవ ప్లీనరీ సమావేశం అక్టోబర్ 23న 15వ పంచవర్ష ప్రణాళిక( 2026–2030) సిఫారసులు ఆమోదించింది. అది గత 5సంవత్సరాల విజయాలను పటిష్టం చేసుకుంటూ స్వావలంబన, సమష్టి సంక్షేమంతో కూడిన భవిష్యత్ నిర్మాణానికి బాటలు వేస్తుంది. 2035 నాటికి సోషలిస్టు ఆధునికీకరణ చైనా లక్ష్యం. ప్రపంచం అనిశ్చితిలో కొట్టుమిట్టాడుతుండగా, క్రమశిక్షణాయుత పరిపాలనకు, దీర్ఘకాలిక దృష్టికి, లాభాలకన్నా ప్రజలకు ప్రాధాన్యత ఇవ్వటానికీ ఇది సాక్ష్యంగా నిలుస్తుంది.

చైనా 14వ ప్రణాళిక కాలంలో (2021–2025)5.5 శాతం చొప్పున సగటు వార్షిక వృద్ధి రేటు నమోదు చేసింది. అంటే ఆర్థిక వ్యవస్థకు 35ట్రిలియన్ యువాన్‌లు జతచేసిం ది. కోట్లాది మందిని దారిద్ర్యం నుండి గట్టెక్కించటంలో, విద్య, ఆరోగ్య సదుపాయాలు పెంపుచేయటంలో, పారిశ్రామికాభివృద్ధిలో అది ప్రతిఫలించింది.

15వ పంచవర్ష ప్రణాళికకు ఆరు మార్గదర్శక సూత్రాలపై ఆధారపడింది. స్థూలం గా పార్టీ నాయకత్వం, ప్రజలకు ప్రథమ ప్రాధాన్యత, అధిక నాణ్యతతో కూడిన అభివృద్ధిని అనుసరించటం, సంస్కరణలు ముందుకు తీసుకెళ్లటం, శక్తిమంతమైన పాలనతో మార్కెట్లను సమర్థవంతంగా సమతౌల్యంతో నిర్వహించటం, వృద్ధి, భద్రత రెండింటినీ పరిరక్షించటం. బయటనుండి ఎదురవుతున్న సుంకాల సవాళ్లు, సరఫరా చెయిన్‌లకు అంతరాయం వంటి ఇబ్బందులను ఎదుర్కొంటూనే జి జిన్‌పింగ్ నాయకత్వంలో పార్టీ దృఢసంకల్పంతో ముందుకు సాగుతుందని ప్లీనరీ పునరుద్ఘాటించింది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సహా ఆధునిక టెక్నాలజీలను ఉపయోగించుకుంటూ ఆధునిక పరిశ్రమల వ్యవస్థను నిర్మించాలని ఆదేశించింది. చైనాను అణచివేయటానికి బయటనుండి ఉత్పన్నమయ్యే తుపానులను తిప్పికొట్టటానికి సైన్స్ – టెక్నాలజీలో స్వావలంబన ఆవశ్యకతను వక్కాణించింది.

దేశీయ మార్కెట్‌ను బలోపేతం చేయటం, వ్యవసాయాన్ని వేగవంతంగా ఆధునికీకరించటం, పట్టణ–గ్రామీణ అభివృద్ధిని సంలీనం చేయటాన్ని ఈ ప్రణాళిక నిర్దేశించింది. అసమానతలు పెరుగుతున్న ప్రపంచంలో ఉమ్మడి సౌభాగ్యాన్ని సమకూర్చే అభివృద్ధి నమూనాను చైనా ఎంచుకుంది. 'అందమైన చైనాను నిర్మించుదాం' బ్యానర్ కింద హరిత పరివర్తనకు ప్రాధాన్యత ఇస్తున్నది. పునరుజ్జీవ ఇంధన వ్యవస్థల ఏర్పాటులో చైనా ఇప్పటికే ప్రపంచంలో ప్రథమ స్థానంలో ఉంది.

వాణిజ్యం, పెట్టుబడిలో కొత్త పుంతలు తొక్కటంతోపాటు జాతీయ భద్రత పటిష్టతకై భద్రతా వ్యవస్థను ఆధునికీకరించాలని ప్లీనరీ వక్కాణించింది. చైనా, ఆధిపత్యంకన్నా దౌత్యానికి ప్రాధాన్యత ఇస్తుందని చెప్పింది. ఆఫ్రికానుండి లాటిన్ అమెరికా వరకు బెల్ట్–రోడ్డు కారిడార్‌ల నిర్మాణ చొరవను రుణ ఉచ్చుగా విమర్శకులు ఆరోపణలు చేయటాన్ని ఖండిస్తూ, అది మౌలిక వసతులను, సామర్థ్యాలను నిర్మించే భాగస్వామ్యం అని నొక్కి చెప్పింది.

ఈ ప్రణాళికను నిరంకుశ పెత్తందారీ బ్లూప్రింట్‌గా వాషింగ్టన్, బ్రస్సెల్స్‌లో విమర్శకులు ఖండించవచ్చు. అయితే 140కోట్ల ప్రజల వాణిని, చరిత్ర పాఠాలను వినడంవల్ల చైనా నమూనా వర్ధిల్లుతున్నది. పశ్చిమ దేశాలు స్వల్పకాలిక ఎన్నికల విజయాలను ఉద్దేశించిన ప్రణాళికలు అనుసరిస్తుంటే, చైనా, పదేళ్ల ముందు అవసరాలతో ప్రణాళిక రచిస్తుంది. డిజిటల్ కాలానికి సోషలిజాన్ని అనువర్తింపజేస్తున్నది. ఈ ప్రయాణంలో 15వ ప్రణాళిక ఒక లింకు.

# దారుణాల భూమి...ఉత్తరప్రదేశ్



అరవింద్ రాజ్ స్వరూప్
సిపిఐ యుపి రాష్ట్ర సమితి కార్యదర్శి

భారతీయ జనతా పార్టీ పాలనలో దళితులపై పెరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఉత్తరప్రదేశ్ (యుపి) రాష్ట్రవ్యాప్తంగా అనేకచోట్ల నిరసన ప్రదర్శనలు నిర్వహిస్తోంది. రాష్ట్రస్థాయిలో కూడా ఇటువంటి దురాగతాలను సిపిఐ వ్యతిరేకిస్తోంది. దళితులపై పెరుగుతున్న దారుణాలకు వ్యతిరేకంగా పార్టీ జిల్లా శాఖల అధ్వర్యంలో 2025 అక్టోబర్ 16న ఉత్తరప్రదేశ్ అంత టా ధర్నాలు, ప్రదర్శనలు నిర్వహించి అధికారులకు మెమోరాండం సమర్పించడం ద్వారా పార్టీ శ్రేణులు నిరసన తెలిపారు. రాష్ట్రవ్యాప్తం గా ఉన్న పార్టీ జిల్లా శాఖలు జిల్లా యంత్రాంగం ద్వారా గౌరవ రాష్ట్రపతికి ఒక మెమోరాండం సమర్పించాయి. మీడియా, వార్తాపత్రికల లో దళితులు, మహిళలు లేదా మతపరమైన మైనారిటీలపై జరిగిన దారుణాల గురించి చదవకుండా లేదా వినకుండా ఒక్క రోజు కూడా గడవదని ఆ మెమోరాండం పేర్కొంది.

ఉత్తరప్రదేశ్‌లోని యోగి ప్రభుత్వం తన రోజువారీ ప్రచారంలో రాష్ట్రాన్ని ఆదర్శవంతమైన రాష్ట్రంగా చెప్పుకుంటోంది. వాస్తవానికి, క్షేత్రస్థాయిలో పరిస్థితి అలా లేదు. ప్రతిరోజూ, మీరు ఒక వార్తాపత్రికను తీసుకుంటే, ఎక్కడో ఒకచోట దళితులపై జరిగిన దారుణాలకు సంబంధించిన సంఘటనలు కనిపిస్తూనే ఉంటాయి. భూస్వామ్య, మనువాద, మతతత్వ, కార్పొరేట్ ఆధారిత వర్గ ఆలోచనలను జాతీయవాదం ముసుగులో ఉన్న రాష్ట్రంలోని యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వం నిజంగా అనుసరిస్తోంది. అక్టోబర్ మొదటి పక్షం రోజుల్లో యావత్ దేశాన్ని దిగ్భ్రాంతికి గురిచేసిన సంఘటనలు రాష్ట్రంలో చోటుచేసుకున్నాయి. రాయ్‌బరేలిలో హరిఓం వాల్మీకి అనే దళితుడిని దారుణంగా హత్య చేశారు. కులతత్వంతో నరనరాన విషం కమ్ముకున్న ఒక న్యాయవాది సాక్షాత్తు భారత ప్రధాన న్యాయమూర్తిపై బూటు విసిరే నేరానికి ఒడిగట్టాడు. హర్యానాలోని దళిత ఐపిఎస్ అధికారి పురాన్ కుమార్ ఎంతో మానసిక గాయానికి గురై ఆత్మహత్య చేసుకున్నాడు. లక్నో జిల్లాలోని బంత్రా పట్టణంలో 11వ తరగతి విద్యార్థినిపై సామూహిక అత్యాచారం జరిగినప్పటికీ యుపి ప్రభుత్వం కనీసం ఖండించలేదు.

''భారతదేశంలో నేరాలు 2023'' పేరుతో సెప్టెంబర్ 30, 2025న నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో (ఎన్‌సిఆర్‌బి) తాజా నివేదికలో, యుపిలో నేరాలు అత్యధికంగా జరిగినట్టు పేర్కొంది. ఉత్తరప్రదేశ్ (యుపి) భారతదేశంలో అత్యధిక జనాభా కలిగిన రాష్ట్రం. 2023లో యుపిలో దాదాపు 7.92 లక్షల మొత్తం గుర్తించదగిన నేరాలు నమోదయ్యాయి (దాని జనాభా నిష్పత్తిలో అత్యధికం), యుపిలో నేరాల రేటు 2022లో 171.6గా ఉంది. 2023లో నేరాల సంఖ్య భారీగా పెరిగింది. మొత్తం కేసులు 8 శాతం పెరిగాయి. తీవ్రమైన నేరాలలో హత్య, అటువంటి నేరాలకు పాల్పడిన వారి సంఖ్య: 3,206 కేసులు. కిడ్నాప్ కేసులు:16,663 (దేశంలో అత్యధికం, 2022లో 16,262 నుంచి పెరుగుదల). ఉత్తరప్రదేశ్‌లో నేరాల రేటు 2022 లో 171.6 గా ఉంది, ఇది 2023లో పెరిగింది. ఆ సంవత్సరం మొత్తం కేసులు ఎనిమిది శాతం పెరిగాయి. తీవ్రమైన నేరాలలో హత్య కేసులు 3,206; కిడ్నాప్ కేసులు 16,663 (దేశంలో అత్యధికం 2022 లో 16,262 నుంచి పెరుగుదల) నమోదయ్యాయి. ఈ రేటు జాతీయ సగటు కంటే అత్యధికం. మహిళలపై మొత్తం నేరం కేసులు యుపిలో దాదాపు 59,445 నమోదయ్యాయి. ఇంత పెద్ద సంఖ్యలో కేసులు నమోదుకావడం దేశంలోనే అత్యధికం. నేరాల రేటు లక్షకు 58.6 గా ఉంది. వరకట్న మరణాలు 7,151 కేసులు నమోదయ్యాయి. ఇవి కూడా దేశంలోనే అత్యధికం. భర్త, బంధువుల క్రూరత్వానికి సంబంధించిన కేసులు కూడా అత్యధికంగానే నమోదయ్యాయి. అత్యాచార కేసులు3,516చోటు చేసుకున్నాయి. ఇందుకు సంబంధించి రాజస్థాన్ తర్వాత యుపి అగ్రస్థానంలో ఉంది.రాజస్థాన్‌లో 5078 కేసులు నమోదయ్యాయి. కిడ్నాపింగ్, హైజాక్ కేసులు అత్యధిక సంఖ్యలోనే నమోదయ్యాయి.





పిల్లలపై నేరాలకు సంబంధించి చూస్తే మొత్తం 18,852 కేసులు నమోదయ్యాయి. ఇందుకు సంబంధించి మధ్యప్రదేశ్ 22,393, మహారాష్ట్ర 22,390 తర్వాత స్థానంలో యుపి ఉన్నది. నేరాల రేటు లక్షకు 22.1 గా ఉంది, పోక్సో చట్టం కింద 10,089 కేసులు నమోదయ్యాయి. సైబర్ నేరాలకు సంబంధించి మొత్తం 10,794 కేసులు నమోదయ్యాయి. (తెలంగాణ 18,236, కర్నాటక 21,889 తర్వాత యుపిది మూడో స్థానం). రాష్ట్రంలో ఈ నేరాల పెరుగుదల తీరు ఇలావుంది. 2022లో 10,117 కేసులు మాత్రమే నమోదయ్యాయి. షెడ్యూల్డ్ కులాలు, తెగలపై (ఎస్‌సి, ఎస్‌టిలు) నేరాలకు సంబంధించి ఎస్‌సిలపై 15,130 కేసులు (దేశంలోనే అత్యధికం. మొత్తం 57,789లో 26%).







ఎస్‌టిలపై కేసులకు సంబంధించి రాజస్థాన్, మధ్యప్రదేశ్ తర్వాత మూడో స్థానంలో ఉంది. అయితే, జాతీయ సగటు కంటే ఇక్కడి కేసుల రేటు ఎక్కువే. దిగ్భ్రాంతి కలిగించే ఈ గణాంకాలు స్వయంగా కేంద్ర హోం మంత్రిత్వ శాఖ అధ్వర్యంలో విడుదలయ్యాయి. ఈ గణాంకాలు చాలా భయపెడుతున్నాయి. అందువల్ల పైన పేర్కొన్న నేరాల సంఖ్యలు ఏమాత్రం ఊహాజనితంకాదు. భారత రాజ్యాంగంలో పొందుపరిచిన విలువలకు విరుద్ధమైన ఒక తత్వశాస్త్రం, కథనం, ఎస్‌సి, ఎస్‌టిలు, మహిళలపై జరిగే దారుణాల వెనుక ఉందని భారత కమ్యూనిస్టు పార్టీ గట్టిగా విశ్వసిస్తోంది. దేశ, రాష్ట్ర ప్రజలు ఈ విధమైన విచ్ఛిన్నకర, విధ్వంసకర కుయుక్తుల ను ఏమాత్రం అంగీకరించరనేది విస్పష్టం. ఈ విధమైన భయానక నేరాలకు అడ్డుకట్టవేయాలి. దోషులపై తక్షణం, కఠిన, చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. బాధిత ప్రజలకు అన్ని విధాలుగా తగినంత ఆర్థిక, సామాజిక, భావోద్వేగ మద్దతును అందించాలి.

*(న్యూయేజ్ అక్టోబర్ 26 నవంబర్1 సంచిక)*

# ప్రభుత్వ పనితీరులో పారదర్శకత, జవాబుదారీతనం ఎక్కడ?



ప్రొ.టి.ప్రభాకర్‌రెడ్డి
ఆర్థిక శాస్త్రవేత్త

ప్రజాస్వామ్యంలో ప్రభుత్వాల పనితీరు ఎంత పారదర్శకంగా ఉంటే ప్రజలు అంత నమ్మకాన్ని చూపిస్తారు. ప్రజలకు దగ్గరగా ఉండి, వారి అవసరాలను గుర్తించి, వాటికై పనిచేస్తే అవి మళ్లీమళ్లీ అధికారంలోకి రావడానికి అవకాశాలు మెండు. పదేళ్ల పరిపాలనలో బి.ఆర్.ఎస్ తన పెట్టుబడిదారి పోకడలతో, భూస్వామ్య లక్షణాలతో, కార్పొరేట్లతో స్నేహంచేసి సామాన్య ప్రజలని మరచిపోయింది. బి.ఆర్.ఎస్. ప్రభుత్వం లక్షల కోట్ల అప్పులు చేసి, అభివృద్ధి అంకెలగారడీతో ప్రజలను నమ్మించి రెండు మార్లు సఫలీకృతమైనప్పటికిని మూడోసారి బోర్లాపడింది. పరిపాలన డొల్లతనం ప్రజలకి అర్థమై బి.ఆర్.ఎస్ పైన ఏ మాత్రం నమ్మకం లేకుండా పోయింది. దీనికి తోడు కాళేశ్వరం ప్రాజెక్టులోని ఇబ్బందులు ప్రజలకు ఇప్పుడిప్పుడే ప్రస్ఫుటంగా కనబడుతున్నాయి.

ఇదిలా ఉంటే నిన్నటి వార్తల్లో కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల నియామకాల్లో దాదాపుగా 15,000 కోట్ల రూపాయలు దారిమళ్లినట్లుగా వార్తాకథనాలు మరొకవైపు కాంట్రాక్టు మరియు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకి పిఎఫ్, ఇపిఎఫ్‌లు లేవు. వారి జీతాలు సమయానికి రావు. ఎందుకీ వివక్ష?

బిఆర్‌ఎస్ చెప్పుకునే అభివృద్ధి వలన ఎవరికి మేలు జరిగింది? సామాన్య మానవునికి ఏమైనా ఒరిగిందా? భూమిలేని నిరుపేదలకి భూమి పంచి ఇచ్చారా? ధరణి వలన ఎన్ని లక్షల రైతులకి ఇబ్బందులు ఎదురయ్యాయి చెప్పగలరా? పరిపాలనలో పారదర్శకత ఏది? జవాబుదారీతనం ఎక్కడ? దీనికి బాధ్యులైన ప్రజాప్రతినిధులతో పాటు అధికారులని కూడా బాధ్యులని ఎందుకు చేయరు?

ప్రస్తుతం కాంగ్రెస్ (ఐ) ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 2సంవత్సరాలుగా 6 గ్యారంటీలు, సంక్షేమ కార్యక్రమాలని ఎంతవరకు అమలు చేసింది? ఇది ప్రజలకి తెలియాలి. అంతే కాకుండా ప్రభుత్వ ఖర్చులని రివ్యూ చేసి పారదర్శకంగా చూపినట్లయితే ప్రజలు పన్నులు చెల్లించడానికి వెనుకాడరు. దీనినే పబ్లిక్ ఎక్స్‌పెండీచర్ రివ్యూ అంటారు. దీని వలన ఏఏ స్కీముల ద్వారా ఎంత ఖర్చు చేశారు మరియు లబ్ధిదారులు ఎంతమంది తెలుస్తుంది.

ఇకపోతే ఒకవైపు యువత ఉపాధి అవకాశాలకై ఆశగా చూస్తుంటే రిటైర్డ్ ఉద్యోగుల నియామకాలు ఎందుకు? దీనికి కారకులు ఎవరు? నీళ్లు, నిధులు, నియామకాలు అనే సెంటిమెంట్‌తో తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని ఎలాంటి వ్యక్తులు పరిపాలిస్తున్నారు. తెలంగాణ మేధావులు, సామాజిక కార్యకర్తలు మరియు రాష్ట్రం కోసం అహర్నిశలు శ్రమించే వ్యక్తుల సలహాలు ఎందుకు తీసుకోకూడదు?

**నిధుల సమీకరణ మరియు లభివృద్ధి :**

రాష్ట్రాలు, నిధుల సమీకరణకై ప్రభుత్వ ఖర్చుల రివ్యూ (పిఇఆర్) ప్రతి సంవత్సరం జరిపించాలి. ద్రవ్యలోటుని పూడ్చటానికి చర్యలు చేపట్టాలి. కొత్తగా ఏర్పడిన చిన్న రాష్ట్రానికి కేంద్ర ఫైనాన్స్ కమిషన్ ద్వారా అధిక నిధులు పొందేట్లుగా కృషి చేయాలి. పనితీరు ఆధారిత గ్రాంటులని పొందాలి. రాజ్యాంగ పరంగా ఏర్పడిన రాష్ట్రానికి సమతుల్య అభివృద్ధికై అదనపు వనరులు వచ్చేలా కేంద్ర ప్రభుత్వాన్ని కోరాలి. (Need based) అవసరాలకి అనుగుణంగా నిధులకై కోరాలి. అంతేకాని ఇప్పటికే 37శాతం అప్పులతో సతమతమవుతున్నపుడు లీకేజీలను అరికట్టాలి. ప్రభుత్వ ధనాన్ని సద్వినియోగం చేసుకోవాలి. ప్రభుత్వ ఖర్చులతో లీకేజీలని అరికట్టినట్లయితే సాలీనా 30వేల కోట్ల రూపాయలు ఆదా అవుతాయని ఒక అంచనా.

> ప్రజలకి మెరుగైన వైద్య సౌకర్యాలు, విద్యార్థులకి నాణ్యమైన ప్రాథమిక, సెకండరీ విద్య కల్పించాలి. మార్కెట్ ఆధారిత స్కిల్ ట్రైనింగ్‌లని ప్రోత్సహించండి. ఉన్నత విద్య ఉపాధి పొందేట్లుగా డిజైన్ చేయండి. అంతర్జాతీయంగా ఉపయోగపడాలి. తెలంగాణ రాష్ట్ర విద్యాపాలసీపై మేధావుల సలహాలని తీసుకోండి. తెలంగాణ స్థితిగతులను అర్థం చేసుకున్న ఆర్థిక శాస్త్రవేత్తలని ప్లానింగ్ బోర్డులోకి ఆహ్వానించండి. తెలంగాణ SHG మోడల్‌ని ప్రపంచానికి చాటిచెప్పండి.


అంతే కాకుండా ప్రజావ్యయాలను సమీక్షించడం ద్వారా దాదాపుగా 25వేల కోట్ల నిధులు లభిస్తాయని ఒక అధ్యయనంలో వెల్లడైంది. కావున పాదర్శకత పాటిస్తూ సలహాలు స్వీకరించండి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విధిగా ప్రతి సంవత్సరం ప్రభుత్వ ఖర్చుల రివ్యూ జరిపి, ప్రజల కొరకై వెబ్‌సైట్‌లో పెట్టాలి. తద్వారా ప్రజలు ప్రభుత్వానికి చేరువవుతారు.

ఇకపోతే ప్రజలు పౌర ఆధారిత పరిపాలన కావాలని అడుగుతున్నారు. సంవత్సరానికి ఒక్కసారైనా ప్రజలకి ఎలాంటి అభివృద్ధి, సంక్షేమం, వీటి మధ్య సమతుల్యతకై సర్వేల ద్వారా తెలుసుకోవాలి. సమాజిక రిజిస్ట్రీని తయారు చేయాలి. తద్వారా నిజమైన లబ్ధిదారులు ఎవరో తెలుసుకోగలుగుతాం.

ప్రజలకి కావలసినవి ఇచ్చేటట్లుగా పరిపాలన సాగాలి. అంతే గాని ఫార్ములా రేసులు, ఫ్యూచర్ సిటీలు మరియు కృత్రిమ బీచ్‌లు అక్కరలేదు. ఉచితాలు వద్దు ఇతరులపై భారం అవుతాయి. రైతులకి సాగునీరు, పిదప గిట్టుబాటు ధర, రైతు కూలీలకి ఉపాధి, యువత మరియు మహిళలకి ఉపాధి అవకాశాలు, ప్రజలకి మెరుగైన వైద్య సౌకర్యాలు, విద్యార్థులకి నాణ్యమైన ప్రాథమిక, సెకండరీ విద్య కల్పించాలి. మార్కెట్ ఆధారిత స్కిల్ ట్రైనింగ్‌లని ప్రోత్సహించండి. ఉన్నత విద్య ఉపాధి పొందేట్లుగా డిజైన్ చేయండి. అంతర్జాతీయంగా ఉపయోగపడాలి. తెలంగాణ రాష్ట్ర విద్యాపాలసీపై మేధావుల సలహాలని తీసుకోండి. తెలంగాణ స్థితిగతులను అర్థం చేసుకున్న ఆర్థిక శాస్త్రవేత్తలని ప్లానింగ్ బోర్డులోకి ఆహ్వానించండి. తెలంగాణ SHG మోడల్‌ని ప్రపంచానికి చాటిచెప్పండి.

ఇదంతా అధికారులు ప్రజలతో మమేకమై చర్చించి రాబట్టాలి. ఈ ప్రక్రియలో సామాజిక శాస్త్రవేత్తలని భాగస్వాములు చేయండి. చివరగా, ప్రజల అభీష్టం మేరకే పరిపాలన సాగాలి. ప్రజలని కేంద్ర బిందువుగా తీసుకొని వారితో కలిసి పనిచేయాలి. ప్రతి పైసా లెక్క చూపాలి. అప్పుడే పౌరఆధారిత పరిపాలన ఇవ్వగలం. తద్వారా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడపడానికి సాధ్యపడుతుంది. వెనకబడిన, నిమ్న వర్గాలవారిని అభివృద్ధిలో భాగస్వాములని చేయాలి. ఆర్థిక సమానత్వానికి అందరం కలిసి పనిచేద్దాం.

# నిబద్ధత, సాధికారితకు పేరు 'రాఘవాచారి'



అక్టోబర్ 28, ఆరవ వర్ధంతి

లోతైన విశ్లేషణ, పదునైన వ్యాఖ్యానం, ఏ రంగంలో ఏ అంశంపైనైనా సాధికారిత, నిబద్ధత, అతి సాధారణ జీవి తం, కలుపుగోలుతనం, చక్కని స్నేహభావం తదితర ప్రత్యేకతలన్నీ కలగలిస్తే సి.రాఘవాచారి. నిబద్ధత, విశ్లేషణాత్మక జర్నలిజం ఆయన నైజం. స్నేహశీలి, ఆకర్షణీయమైన స్ఫురద్రూపి. పత్రికా రచనలో తానే మేటి చక్రవర్తిగా వెలుగొందారు. తెలుగు పత్రికారంగానికి ఆయన చేసిన సేవలను తెలుగువారు నిత్యం స్మరించుకుంటూనే ఉంటారు. తక్కువగా రాయడం నియమంగా పెట్టుకున్న సంపాదకుడు కనుక విశ్లేషణలో తొందరపాటు ఉండేదికాదు. రాయడంకన్నా ప్రసంగించడానికే ఎక్కువ ఇష్టపడేవారు.

సభారంజకంగా ఔచిత్యంతో మాట్లాడగల దిట్ట. విద్యార్థి దశలోనే ఆయనపై ముఖ్దూం మొహియుద్దీన్, శ్రీశ్రీ ప్రభావం పడింది. న్యాయ శాస్త్రంలో విద్యనభ్యసించిన రాఘవాచారి న్యాయవాద వృత్తిని కాకుండా పాత్రికేయ రంగాన్ని ఎంచుకున్నారు. తనదైన శైలిలో ఎన్నెన్నో వినూత్నమైన సంపాదకీయాలు రాసి 'విశాలాంధ్ర' పత్రికకు సొబగులు తెచ్చారు. చరిత్ర లోతుల్ని శోధించి గంభీరంగా మాట్లాడే నేర్పు ఆయన సొంతం. నిరంతర విద్యార్థి. ఆయన అధ్యయనం విస్తారం.. వైవిధ్యభరితం. సంస్కృతం, తెలుగు, ఆంగ్లం, ఉర్దూ భాషల్లో ఆయన పండితుడు. ప్రాచీన సాహిత్యం, మార్క్సిస్ట్ గ్రంథాలపై ఆయనకు గట్టి పట్టు.

వృత్తిలో, ప్రవృత్తిలోనూ సిద్ధాంతకర్తగా నిలిచి మూడు దశాబ్దాలు పైగా విశాలాంధ్ర సంపాదకులుగా చైతన్యం రగిలించి ఎందరిలోనూ స్ఫూర్తి నింపిన చక్రవర్తుల రాఘవాచారి వర్ధంతిన నేడు పత్రికాలోకం, పాఠకలోకం ఆయనను స్మరించుకుని నివాళులర్పిస్తున్నది. సిసలైన సంపాదకుడు, లోతయిన అధ్యయన శీలి, ఆకట్టుకునే వక్త, సంభాషణా చతురుడు, మృదువైన జీవితంలో విలువలకు గాక జీతమే విలువైనదనుకుని ఉంటే అయన ప్రధాన తెలుగు పత్రికలకే కాదు ఇంగ్లీషు పత్రికలకు సైతం ఎడిటర్ అయి ఉండేవారు. ఎక్కడికక్కడ త్యజిస్తూ, చాలా సాధారణ జీవితం సాగించారు. ఆయన జీవితాంతం కమ్యూనిస్టుగానే బతికారు. జీవితంలో, వృత్తిలో పాటించిన విలువలు చిరస్మరణీయం.

రాఘవాచారి సంపాదకీయాలపై విశ్వవిద్యాలయాల్లో పరిశోధనలు జరిగాయి. ఆయన జీవితకాలంలో ఎవరి పైనా ఆగ్రహం వ్యక్తం చేయడం, కేకలు వేయడం, నిష్ఠూరంగా మాట్లాడటం, ద్వేష పూరిత వ్యాఖ్యలు చేయడం, చెడు గా మాట్లాడటం చూడలేదని చెపుతారు. విలువలు, నైతికతలోనూ ఆయన ఎక్కడా రాజీ పడలేదు. ఏటా విజయవాడలో, హైదరాబాద్‌లో నిర్వహించే పుస్తక మహోత్సవాల్లో ప్రతీరోజు స్టాళ్లనూ సందర్శించి పుస్తక విక్రేతలను, పాఠకులనూ ప్రోత్సహించారు.

1939 సెప్టెంబరు 10వ తేదీన వరంగల్ జిల్లా శాతాపురంలో సంప్రదాయ కుటుంబంలో పుట్టినా కట్టుబాట్లను తెంచుకుని, కమ్యూనిస్టు భావజాలం వైపు ప్రయాణించి, పత్రికా రంగంలో వేలాది మందికి ఆదర్శప్రాయంగా నిలిచిన అక్షరాల చక్రవర్తి రాఘవాచారి. ఆయనది అక్షర తూణీరం. ఎవరినీ నొప్పించకపోవడం మాత్రమేకాదు అవసరమైనచోట పదునుగా సమయస్ఫూర్తితో ఛలోక్తి విసిరేవారు.

'విశాలాంధ్ర'దినపత్రిక బాధ్యతల నుంచి వైదొలిగిన తర్వాత కూడా విజయవాడలోనే ప్రధానంగా ఉన్నందున రాఘవాచారిని చాలామంది విజయవాడ వ్యక్తిగా పరిగణిస్తారు. ఆకాశవాణి విజయవాడ కేంద్రం వారికి చక్కని వేదిక. ఉషశ్రీ వారికి మంచి మిత్రులు. యువతరానికి ఆయన జీవితం ఎంతో స్ఫూర్తి.

ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్‌కు ప్రధాన కార్యదర్శిగా, సమాచార, పౌరసంబంధాల శాఖ పునర్వ్యవస్థీకరణకు ప్రభుత్వం నియమించిన డాక్టర్ నరేంద్ర లూథర్ కమిటీలో సభ్యులుగా వ్యవహరించారు.

చివరిదాకా ప్రజలకోసం అంకితమయ్యారు. నిత్య చైతన్యంతో నిలిచిన మనిషి. ఆధునిక రుషి. పాత్రికేయులకే కాదు, కమ్యూనిస్టులకు, మేధావులకు, నిజాయతీగా బతకాలని బలంగా నమ్మే ప్రతి ఒక్కరికీ ఆయన స్ఫూర్తి. కొంతకాలం అనారోగ్యంతో బాధపడి, 81వ ఏట 2019 అక్టోబర్ 28 తెల్లవారుఝామున ఆ హాసవదనం మాయమైంది. ఆ అధ్యయనం నిలిచిపోయింది, ప్రసంగాలు మూగవోయాయి. జర్నలిస్టుగా, సామాజిక వేత్తగా రాఘవాచారి అందించిన సేవలను గుర్తిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎపి ప్రెస్ అకాడమీకి చక్రవర్తుల రాఘవాచారి పేరు స్థిరపరచి ఆయనను గౌరవించింది.

నందిరాజు రాధాకృష్ణ,
98481 28215

# యానిమేషన్... ఓ కళ.. ఓ అద్భుతం..

మనకు సుపరిచితమైన స్పైడర్ మాన్, మిక్కీ మౌస్, డొనాల్డక్, టామ్ అండ్ జెర్రీ, ఫిలిమ్ అవతార్, బాహుబలి సినిమా, పౌరాణిక గాథల యానిమేషన్ చిత్రాలు లాంటి పాత్రల ప్రభావం మన మనసుల్లో సుస్థిరంగా నాటుకున్నాయి. షార్ట్ వాణిజ్య ప్రకటనలతో మొదలు పూర్తి నిడివిగల చలన చిత్రాల వరకు ఆనిమేషన్ కళకు సృజన జోడించి వినియోగించే స్థాయికి టెక్నాలజీ చేరడం సంతోషదాయకం. సమాజ శ్రేయ స్సు కోరే పలు అంశాలను ఆనిమేషన్ కళలో ప్రత్యేకతలుగా, సరళంగా, స్పష్టంగా, అర్థవంతంగా, ఆకర్షణీయంగా తక్కువ సమయంలో గొప్ప భావాలను వ్యక్తం చేయవచ్చు.

28 అక్టోబర్ 1892లో తొలి సారి పారిస్లో యానిమేషన్ చిత్రం ప్రదర్శించడం జరిగింది. దీనికి గుర్తుగా యానిమేషన్ కళకు పెరిగిన అపార ఆదరణను దృష్టిలో ఉంచుకొని వాణిజ్య, చలనచిత్ర రంగాల్లో దాని ప్రాముఖ్యతను వివరించే సదుద్దేశ్యంతో ఇంటర్నేషనల్ యానిమేటెడ్ ఫిలిమ్ అసోసియేషన్ నేతృత్వంలో 2002 నుండి ప్రతియేటా 28 అక్టోబర్ రోజున 'అంతర్జాతీయ యానిమేషన్ దినోత్సవం(ఇంటర్నేషనల్ యానిమేషన్ డే)' పాటిస్తున్నారు. యానిమేషన్ కళకు సృజనను జతకలిపి నూతనత్వాన్ని ఆపాదించడం, యానిమేషన్ కళ వైపుకు యువతను ఆకర్షించడం, యానిమేషన్లో వినూత్న భావాలను జోడించడం, యానిమేషన్ ఆర్ట్ గురించి కార్యశాలలు నిర్వహించడం, ప్రఖ్యాత యానిమేషన్ ఫిలిమ్‌లను ప్రదర్శించడం, యానిమేషన్ కళ వెనుక దాగిన వైజ్ఞానిక శాస్త్రాన్ని వివరించడం, యానిమేషన్ కళలో నిష్ణాతులను సన్మానించడం లాంటి అంశాలను చర్చించేందుకు అంతర్జాతీయ యానిమేషన్ దినోత్సవ వేదికలను వినియోగించుకుంటారు.

ప్రపంచవ్యాప్తంగా యానిమేషన్ ప్రక్రియకు విద్య, వినోదం, వాణిజ్యం, మార్కెటింగ్, శాస్త్రీయ అవగాహన, సృజనశీల కళ, గేమింగ్, సిమ్యులేషన్, సినిమా, షార్ట్ ఫిల్మ్, మెడికల్, రిటైల్, ఆర్కిటెక్చర్, ఇంజనీరింగ్, మాన్యుఫాక్చరింగ్ లాంటి రంగాల్లో అనంతమైన అవకాశాలు, ప్రయోజనాలు ఉన్నాయి. నిజ జీవితాన్ని నకలు చేస్తూ బొమ్మల కదలికలతో చిత్రాలు తీయడాన్ని యానిమేషన్ నైపుణ్య కళ అంటారు. వాస్తవికతకు ఊహను జోడించి అందరికీ అర్థం అయ్యేలా సరళ, వినోదాత్మక చిత్రాల ద్వారా సందేశాన్ని ఇవ్వడం యానిమేషన్ ప్రత్యేకత. స్వల్ప వ్యవధిలో అధిక ప్రభావం చూపగల సామర్థ్యం యానిమేషన్ కళకు ఉంటుంది. యానిమేషన్‌లో సంప్రదాయ, 2డి, 3డి, మోషన్ గ్రాఫిక్స్, స్టాప్ మోషన్, కటౌట్ అండ్ కల్లాజ్, రోటోస్కోపింగ్, సెల్ యానిమేషన్ మొదలగు రకాలు ఉన్నాయి. సాధారణ జనాలతో కాకుండా వ్యాపారవర్గాలలో కూడా ఆనిమేషన్ కళ ప్రధాన భూమికను నిర్వహిస్తున్నది. డిజిటల్ విప్లవం, అంతర్జాల ప్రభంజనం నేపథ్యంలో ఆనిమేషన్ కళకు అపార ఆదరణ లభించింది. ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా, ముఖ్యంగా సినిమాలు, టివీల్లో యానిమేషన్ కళ ప్రవేశంతో ఆ రంగంలో విప్లవాత్మకమైన మార్పులు చోటు చేసుకున్నాయి. అన్ని వర్గాల, వయసుల ప్రజలను యానిమేషన్ కళ ఆకర్షిస్తున్నది. యానిమేషన్ వీడియోలతో సందేశాలను సులభంగా ఇవ్వడం, ఊహాత్మక పరిధికి అవధులు లేకపోవడంతో సృజనశీలత పెరగడం, వైద్యరంగంలో వినియోగపడడం, ఆకర్షనీయంగా ఉండడం, సులభంగా అవగాహనకు రావడం, వాణిజ్య ప్రకటనలతో ఆకర్షించడం, తేలికగా వేగంగా ప్రజలకు చేరడం, కంటికి ఇంపైన రంగుల చిత్రాలు తీయగలగడం లాంటి ప్రయోజనాలు అనేకం ఉన్నాయి. 1906లో స్టువార్ట్ బ్లాక్టన్ మొదటి ఆనిమేషన్ చిత్రం 'హ్యూమరస్ ఫేజెస్ ఆఫ్ ఫన్నీ ఫేసెస్' తీయడం జరిగింది. 1928లో వాల్ట్ డీస్నీ 'స్టీంబోట్ విల్లి' అనబడే ప్రథమ యానిమేటెడ్ కార్టూన్ ఫిల్మ్ తీయడం జరిగింది. 1937లో మొదటి పూర్తి నిడివిగల యానిమేటెడ్ 'స్నోవైట్' అనే చలనచిత్రాన్ని వాల్ట్ డీస్నీ తీశారు. 1993లో 3డి యానిమేషన్ సాఫ్ట్‌వేర్ అందుబాటులోకి వచ్చింది. ఆధునిక డిజిటల్ యుగపు యువత యానిమేషన్ కళ పట్ల ఆసక్తిని పెంచుకొని, ఆ రంగాన్ని తమ వృత్తిగా ఎంచుకొని, మరింత సృజనను జోడించి ప్రపంచ మానవాళికి నవ్య యానిమేషన్ దృశ్య రుచులను చూపుతారని ఆశిద్దాం.

**(28 అక్టోబర్ 'అంతర్జాతీయ యానిమేషన్ దినోత్సవం' సందర్భంగా)**

## బస్సుఢీకొని పారిశుద్ధ్య కార్మికురాలు మృతి

**ప్రజాపక్షం/బోధన్ :** ఆర్‌టిసి బస్సు ఢీకొని బోధన్ మున్సిపాలిటీ పారిశుద్ధ్య కార్మికురాలు నాగమణి మృతిచెందింది. వివరాలు ఇలా ఉన్నాయి. బోధన్ మున్సిపాలిటీలో పని చేస్తున్న పారిశుద్ధ్య కార్మికురాలు నాగమణి పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో సోమవారం తెల్లవారు జామున మున్సిపల్ విధి నిర్వహణలో భాగంగా పట్టణంలోని చౌరస్తాలో రోడ్డు శుభ్రం చేస్తున్న క్రమంలో సంగారెడ్డి డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు అంబేద్కర్ చౌరస్తాలో నాగమణిని ఢీ కొట్టింది. తీవ్రగాయాల పాలైన నాగమణిని స్థానికులు పట్టణంలోని జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఆమె పరిస్థితి విషమించడంతో అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం నిజామాబాద్ ఆస్పత్రికి తరలించారు. నిజామాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ కార్మికురాలు నాగమణి మృతి చెందింది. మృతురాలి కుమారుడు రాజ్ కుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సిఐ వెంకట్ నారాయణ తెలిపారు.

## సన్న వడ్లకు రూ.500 బోనస్ ఇవ్వాలి : ఎమ్మెల్సీ యాదవరెడ్డి

**ప్రజాపక్షం/గజ్వేల్ :** ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలని ఎమ్మెల్సీ డాక్టర్ వంటేరు యాదవ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం వర్గల్ లో వంటిమామిడి మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ మోహన్, ప్యాక్స్ చైర్మన్ రామకృష్ణారెడ్డి, సిఈఓ జితేందర్‌రెడ్డిలతో కలిసి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. అన్నదాతలు ఆరుగాలం కష్టపడి పండించే పంటలు దళారులకు విక్రయించి నష్టపోవద్దని సూచించారు. గత రబీలో సన్న ధాన్యానికి ప్రభుత్వం ప్రకటించిన బోనస్ ఇవ్వలేదని, అయితే ప్రస్తుత ఖరీఫ్ లో నైనా సన్నధాన్యాన్ని విక్రయించిన రైతులకు క్వింటాలుకు రూ 500 చొప్పున బోనస్ వెంటనే చెల్లిస్తే వారికి ఆర్థికంగా ప్రయోజనం చేకూరుతుందన్నారు. కార్యక్రమంలో సందీప్‌రెడ్డి, నాగరాజు, రమేష్ గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, నర్సింహారెడ్డి, జనపకట్టే రాజు, కిట్టు, తదితరులు పాల్గొన్నారు.

## సిసిఐ ద్వారానే పత్తి కొనుగోలు చేయాలి : సిపిఐ వినతి



**ప్రజాపక్షం/వాంకిడి :** పత్తి కొనుగోళ్లను కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) ద్వారానే రైతుల నుండి కొనుగోలు చేయాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఆత్మకూరీ చిరంజీవి డిమాండ్ చేశారు. సోమవారం వాంకిడి మండల కేంద్రంలో సిపిఐ ఆధ్వర్యంలో చేసిన పత్రికా సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతులకు కాపాస్ కిసాన్ యాప్‌పై అవగాహన లేదని, స్థానిక వ్యవసాయ అధికారులు దృష్టి సారించి దీనిపై రైతులకు అవగాహన కల్పించాలని కోరారు. అనుమతి లేకుండా పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చే దళారుల దుకాణాల వలన రైతులు తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉందని, అనుమతి లేకుండా పత్తి కొనుగోలు చేసే దళారుల దుకాణాలపై వ్యవసాయ అధికారులు మార్కెట్ కమిటీ అధికారులు దృష్టి పెట్టి కఠిన చర్యలు తీసుకోవాలని సిపిఐ డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మహేష్, రాకేష్, వికాస్, తిరుపతి, రాకేష్ పాల్గొన్నారు.

## పారదర్శకత, నిజాయితీతో బాధ్యతలు



**ప్రజాపక్షం /కాసిపేట :** సింగరేణి కంపెనీలో విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. కాసిపేట వన్ ఇంక్లైన్‌లో అధికారులు కార్మికులతో కలిసి విజిలెన్స్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా గని మేనేజర్ డి. సతీష్, గుర్తింపు కార్మిక సంఘం ఎఐటియుసి బెల్లంపల్లి బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేష్ మాట్లాడారు. చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ బి. వెంకన్న యాదవ్ ఆదేశాల మేరకు సింగరేణి వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు. ఈ సంవత్సరం నినాదం 'విజిలెన్స్ మన అందరి ఉమ్మడి బాధ్యత' అని పేర్కొన్నారు. అవినీతి నిర్మూలనలో ప్రతి ఉద్యోగి, పౌరుడు చురుకైన పాత్ర వహించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎస్ఓ నిఖిల్ అయ్యార్, వెంటిలేషన్ ఆఫీసర్ హిమాలయ, ఇంజనీర్, సర్వే ఆఫీసర్, వెల్ఫేర్ ఆఫీసర్స్, మురళి, పార్వతి సురేష్, పిట్ సహాయ కార్యదర్శి, ఆడేపు రవీందర్ పాల్గొన్నారు.

## సకాలంలో 'ఇందిరమ్మ' బిల్లులు

ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు



**ప్రజాపక్షం/దహేగాం :** మండలంలోని ఇట్యాల గ్రామంలో గిరిజన మహిళ కొత్తపల్లి భారతికి మంజూరైన ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి సిర్పూర్ ఎమ్మెల్యే డా.పాల్వాయి హరీష్ బాబు సోమవారం భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలం ముగిసినందున లబ్ధిదారులు వెంటనే పనులు ప్రారంభించాలని, బిల్లుల మంజూరు విషయంలో ఎటువంటి అనుమానాలు అవసరం లేదని, అందరికీ సకాలంలో బిల్లులు వచ్చేలా చూస్తామని తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సాయి, నాయకులు వసాకే సాంబయ్య, దీకొండ సత్తయ్య, సందేల భగవంత్, మురళి, మధుకర్ పాల్గొన్నారు.

## రైతులను అధికారులు ఇబ్బంది పెడితే సహించేది లేదు

ఎంపి రఘునందన్‌రావు హెచ్చరిక



**ప్రజాపక్షం/గజ్వేల్:** రైతులను ఇబ్బందులకు గురి చేసే అధికారులను ఉపేక్షించేది లేదని మెదక్ ఎంపీ రఘునందన్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం మండల పరిధిలోని అనంతరావుపల్లిలో ఎమ్మెల్సీ డాక్టర్ వంటేరు యాదవ రెడ్డి, డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డితో కలిసి పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రభుత్వ నిబంధనల పేరిట అన్నదాతలకు అధికారులు సమస్య కావద్దని, ప్రతి రైతు నుండి పత్తి కొనుగోలు చేయాలని సూచించారు. రైతులు సైతం మధ్య దళారీలను ఆశ్రయించకుండా సిసిఐ ఏర్పాటు చేసిన పత్తి కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి ఆర్థికంగా ప్రయోజనం పొందాలని సూచించారు. రైతులకు న్యాయం జరిగేలా చూడాలని, దళారీ వ్యవస్థను ప్రోత్సహించకుండా అధికారులు పంట కొనుగోలు చేపట్టాలని స్పష్టం చేశారు. బహిరంగ మార్కెట్లలో దళారీ వ్యవస్థకు ఆస్కారం ఇవ్వడంపై సిసిఐ, మార్కెటింగ్ అధికారులను ఎంపీ రఘునందన్ రావు నిలదీశారు. రైతుల పట్ల నిర్లక్ష్యం చూపే అధికారులను వదిలిపెట్టమని కఠినంగా హెచ్చరించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ మద్దూరి మల్లారెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, మార్కెట్ కమిటీ సెక్రటరీ జాన్ వెస్లీ పాల్గొన్నారు.

## నీట మునిగి వ్యక్తి మృతి

**ప్రజాపక్షం/నిజాంసాగర్ :** నిజాంసాగర్ మండలంలోని మాంజీరా నది పెద్ద పూల్ బ్రిడ్జి వద్ద నీట మునిగి వ్యక్తి మృతిచెందిన ఘటన చోటు చేసుకుంది. గత రెండు రోజుల క్రితం ప్రమాదవశాత్తు నీటిలో పడిపోయిన బంజపల్లి గ్రామానికి చెందిన రాథోడ్ రవి మాంజీరా నదిలో శవమై తేలాడు. మృతదేహాన్ని గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు మృతదేహాన్ని బయటకు తీయించి పూర్తి వివరాలు సేకరించారు.

# ప్రభుత్వ విద్య బలోపేతానికి సహకారం

ఎమ్మెల్యేలు పోచారం శ్రీనివాస్‌రెడ్డి, పైడి రాకేష్‌రెడ్డి, ఎంపి సురేష్‌రెడ్డి



**ప్రజాపక్షం/మాక్లూర్ :** గ్రామీణ ప్రాంతాలలో ప్రభుత్వ విద్య బలోపేతానికి సహకారం అభినందనీయమని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి, మాజీ స్పీకర్, ఎంపి సురేష్‌రెడ్డి అన్నారు. నిజామాబాద్ జిల్లా మాక్లూర్ మండల కేంద్రంలో సకల సదుపాయాలతో ఏర్పాటు చేసిన ప్రభుత్వ పాఠశాల భవనాన్ని మాజీ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తా, మహేష్ గుప్తా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా స్థానిక ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి, రాష్ట్రప్రభుత్వ సలహాదారుడు పోచారం శ్రీనివాస్‌రెడ్డి, మాజీ స్పీకర్, ఎంపి సురేష్‌రెడ్డి, అడిషనల్ కలెక్టర్ కిరణ్ కుమార్, డిఇఒ అశోక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిగాల గణేష్‌గుప్తా, మహేష్ గుప్తా మాట్లాడుతూ జన్మనిచ్చిన గ్రామానికి సేవ చేయాలని తమ తల్లిదండ్రులు చెబుతూ ఉండేవారని, ఈ గ్రామానికి మొట్టమొదటి సర్పంచ్ తమ తాత బిగాల గంగారాం అని గుర్తు చేశారు. గ్రామంలో గుడి, బడి, రోడ్లు, డ్రైనేజీలు స్మశానవాటికలు నిర్మించామన్నారు. అమెరికా పర్యటనలో భాగంగా తన తమ్ముడు మహేష్, కెటిఆర్ పిలుపు మేరకు తన గ్రామాన్ని దత్తత తీసుకుని అభివృద్ధి చేయాలని అనగానే ఎన్‌ఆర్ఐ కోఆర్డినేటర్ మహేష్ ఉండటంతో గ్రామానికి కోటి రూపాయల విరాళం అందిస్తామని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో రూ.4.70లక్షలు మంజూరు చేయగా, తన తమ్ముడు మహేష్ కోటి విరాళంతో రూ.ఐదు కోట్ల 70లక్షలతో సకల సదుపాయాలతో పాఠశాల నిర్మాణాన్ని పూర్తి చేశామని తెలిపారు. ప్రస్తుతం పాఠశాలలో 300 మంది విద్యార్థులు ఉండగా వచ్చే సంవత్సరం నాటికి 600 మంది విద్యార్థులు పాఠశాలలో విద్యనభ్యసిస్తారన్నారు. కార్పోరేట్ స్కూళ్లకు ధీటుగా పాఠశాల నిర్మాణాన్ని చేపట్టడం ఆనందంగా ఉందని తెలిపారు. 20 రూపాయల ఫీజుతో మేము ఈ పాఠశాలలో చదివామని గుర్తు చేశారు. సమావేశంలో ఎమ్మెల్యేలు పోచారం శ్రీనివాస్‌రెడ్డి, పైడి రాకేష్‌రెడ్డి, ఎంపి సురేష్‌రెడ్డి మాట్లాడుతూ సమాజ అభివృద్ధికి విద్య క్లిష్టమైన అంశమన్నారు. గ్రామంలో ప్రభుత్వ విద్య అభివృద్ధికి బిగాల బ్రదర్స్ చేస్తున్న సేవలు అభినందనయమన్నారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# నాణ్యమైన విత్తనాలతో రైతులకు మేలు

టిజిఐఐసి చైర్మన్ నిర్మలారెడ్డి

**ప్రజాపక్షం/కొండాపూర్ :** నాణ్యమైన విత్తనాలతో రైతులకు మేలు చేకూరుతుందని టిజిఐఐసి చైర్మన్ నిర్మాల జగ్గారెడ్డి అన్నారు. మండల పరిధిలోని తొగర్‌పల్లిలో సోమవారం వ్యవసాయ శాఖ సంగారెడ్డి జిల్లా ప్రొపెసర్ జయశంకర్ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో నాణ్యమైన విత్తనంపై క్షేత్ర దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. క్షేత్ర దినోత్సవంలోభాగంగా రైతులు తమ అనుభవాలను పంచుకున్నారు. వ్యవసాయ శాస్త్రవేత్తలు నాణ్యమైన విత్తనాలు తయారు చేసే విధానం పంట సాగులో పాటించవలసిన యాజమాన్యం పద్దతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలిపారు. కార్యక్రమానికి టిజిఐఐసి చైర్మన్ నిర్మలారెడ్డి హాజరై మాట్లాడుతూ రైతులు పాతపద్దతిలో నాణ్యమైన విత్తనాలను నిలువ ఉంచుకొని అధిక దిగుబడులు పొందాలని, వ్యవసాయ శాఖ అధికారుల సలహాలు సూచనలు పాటించి అధిక దిగుబడులు పొందాలని రైతులకు తెలిపారు. శాస్త్రవేత్తలు రైతులకు నాణ్యమైన విత్తనాలను అందించాలని కోరారు. జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్ మాట్లాడుతూ రైతులు సన్న రకాలను తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడి వచ్చేలా పండించాలని సూచించారు. కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ వై.ప్రభ సిడిసి చైర్మన్ రాంరెడ్డి, సొసైటీ చైర్మన్లు శ్రీకాంత్‌రెడ్డి, మాణిక్‌రెడ్డి, వ్యవసాయ అదికారులు, మండల వ్యవసాయఅధికారి గణేష్ పాల్గొన్నారు.



### సిసిఐ పత్తి కొనుగోలు కేందం ప్రారంభం

సదాశివపేట : సదాశివపేట మార్కెట్ కమిటీ పరిధిలో గల మంజీత్ కాటన్ మిల్ లో సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని టిజి ఐఐసి చైర్‌పర్సన్ నిర్మల జయప్రకాశ్‌రెడడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పత్తి రైతులెవరు తక్కువ ధరకు పత్తిని విక్రయించొద్దని గవర్నమెంట్ మద్దతు ధరకు అమ్ముకోవాలని సూచించారు. కార్యక్రమంలో సిడిసి చైర్మన్ గడీల రామ్‌రెడ్డి, ఆత్మకమిటీ చైర్మన్, ఎల్లకొండ ప్రభు, మార్కెట్ కమిటీ చైర్మన్ సదాకుల కుమార్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సిద్ధన్న, మార్కెట్ కమిటీ సిబ్బంది, పత్తి రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు పూర్తయ్యే వరకు పర్యవేక్షణ : కలెక్టర్

**ప్రజాపక్షం/మెదక్ :** ధాన్యం కొనుగోలు పూర్తయ్యే వరకు అధికారులు పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ రాహుల్‌రాజ్ అన్నారు. సోమవారం మెదక్ మండలం రాయనపల్లి గ్రామంలో ఐకెపి ధాన్యం కొన్నిగోలు సెంటర్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్నదాతలు ఎంతో శ్రమించి పండించిన ధాన్యానికి మద్దతు ధర కల్పించి, ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కేంద్రాలకు వచ్చే చివరి గింజను కొనుగోలు చేసేందుకు జిల్లాలో498 కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. అధికారులు కేంద్రాలను పర్యవేక్షణ చేస్తారని,రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా దాన్యం కొనుగోలు పక్కాగా జరిగేలా చూడాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట అధికారులు సిబ్బంది తదితరులు ఉన్నారు.



## బస్సుఢీకొని 20 గొర్రెలు మృతి

**ప్రజాపక్షం/కొల్చారం :** గొర్రెల మందపైకి ఆర్‌టిసి బస్సు దూసుకెళ్లడంతో 20 గొర్రెలు మృత్యువాత పడగా మరో ఏడు గొర్రెలు, రెండు మేకలు తీవ్రగాయాల పాలైన ఘటన కొల్చారం పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం చోటుచేసుకుంది. నారాయణపేట జిల్లా జాజాపూర్ గ్రామానికి చెందిన కురుమ నర్సింలకు చెందిన గొర్రెల మందను కాపరులు కౌడిపల్లి నుండి కొల్చారం మండలంలోని ఏడుపాయలకు మేత కొరకు తోలుకపోతున్నారు. జేబీఎస్ నుండి మెదక్ డిపోకు వెళుతున్న ఆర్టీసీ పల్లె వెలుగు బస్సు అతివేగంగా వచ్చి జాతీయరహదారిపై కొల్చారం శివారులోని చిన్న గుబ్బడి కల్వర్టు వద్ద గొర్రెల మంద పైకి దూసుకెళ్లింది. దీంతో 20 గొర్రెలు ప్రాణాలు కోల్పోగా, మరో ఏడుగొర్రెలు రెండు మేకలు తీవ్ర గాయాల పాలయ్యాయి. కాపరి అంజప్ప మంద వెనకాల నడు స్తూ వేగంగా దూసుకొస్తున్న బస్సును గమనించి పక్కకు దూకి తృటిలో ప్రాణాలు రక్షించుకున్నాడు. గొర్రెల కాపరి అంజప్ప మాట్లాడుతూ ప్రమాదంలో మూడు లక్షల వరకు నష్టపోయానన్నారు. ప్రభుత్వం ఆదుకొని నష్టపరిహారం ఇప్పించాలని కోరారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని కొల్చారం ఎస్సై మొయినుద్దీన్ తెలిపారు.



## త్వరితగతిన ప్రజావాణి దరఖాస్తులు పరిష్కరించాలి







**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :** ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్ తో కలిసి ఆయన ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ,ప్రతి దరఖాస్తును పరిశీలించి,తక్షణమే స్పందించాలని అధికారులకు సూచించారు.ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజలు విద్య, వైద్యం, ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు, భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తులను అదనపు కలెక్టర్‌కు సమర్పించారు.కార్యక్రమంలో ఆర్డీవో రత్నకళ్యాణి, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**నిజామాబాద్ :** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అంకిత్ అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 104 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్‌తో పాటు డీపీఓ శ్రీనివాస్, డీఆర్‌డీఓ సాయగౌడ్, బోధన్ ఏసీపీ ఎనివాస్‌లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. అర్జీలనుపెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు.

**సంగారెడ్డి :** జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్ చంద్రశేఖర్‌తోపాటు అదనపు కలెక్టర్ మాధురి, నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి, జిల్లా అధికారులు ప్రజావాణి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమానికి 59 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. కార్యక్రమంలో వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా మద్యం దుకాణాలకు డ్రా

### జిల్లాలో 101 షాపులకు 4,432 దరఖాస్తులు

సంగారెడ్డి కలెక్టర్ పి.ప్రావీణ్య





**ప్రజాపక్షం/సంగారెడ్డి :** నూతన ఎక్సైజ్ పాలసీ నిబంధనలను అనుసరిస్తూ సంగారెడ్డి జిల్లాలో మద్యం దుకాణాల కేటాయింపును పూర్తిగా పాదర్శకంగా నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య తెలిపారు. జిల్లాలో 2025–2027 సంవత్సరం వరకు కొనసాగనున్న మద్యం దుకాణాల లైసెన్సుల కేటియింపు ప్రక్రియ సోమవారం సంగారెడ్డి పట్టణంలోని జెఎస్ఆర్ గార్డెన్‌లో లాటరీ పద్దతిలో నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని 101 మద్యం షాపుల కేటాయింపునకు మొత్తం 4,432 దరఖాస్తులు అందాయన్నారు. ఏలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ జె.హరికిషన్, సూపరింటెండెంట్ నవీన్, చంద్ర, ఎక్సైజ్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

### మెదక్ జిల్లాలో 49 మద్యం షాపులకు 1420 దరఖాస్తులు

**మెదక్ :** మద్యం దుకాణాల లైసెన్సుల జారీ కోసం సోమవారం మెదక్ బోధన్ రోడ్‌లోని వెంకటేశ్వర గార్డెన్‌లో లాటరీ పద్దతిలో వైన్ షాపుల కేటాయింపు నిర్వహించారు. మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ నేతృత్వంలో కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ ఎలాంటి అవాంతరాలకు తావులేకుండా సాఫీగా ఈ ప్రక్రియ కొనసాగింది. జిల్లాలోని 49 మద్యం షాపులకు గాను మొత్తం 1420 దరఖాస్తులు దాఖలయ్యాయి. ఒక్కో షాపు వారీగా దాఖలైన దరఖాస్తులకు సంబంధించిన వారిని ఆహ్వానిస్తూ, వారి సమక్షంలో కలెక్టర్ రాహుల్ రాజ్ లక్కీ డ్రా తీస్తూ మద్యం దుకాణాల కేటాయింపును ఖరారు చేశారు. అదనపు ఎస్పీ మహేందర్, డిఎస్‌పి ప్రసన్నకుమార్ ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తును పర్యవేక్షించి, అధికారులకు పలు సూచనలు చేశారు.

### నిజామాబాద్‌లో 102 దుకాణాలకు

**నిజామాబాద్ అర్బన్ :** సోమవారం నిర్వహించిన నూతన మద్యం దుకాణాల లాటరీలో మొత్తం 19 మంది మహిళలకు అదృష్టం వరించిందని జిల్లా మద్యపానం మద్యపాన నిషేద అధికారి కె.మల్లారెడ్డి తెలిపారు. సోమవారం నిజామాబాద్‌లోని భారతి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన 102 మద్యం దుకాణాల డ్రా ఫ్లాట్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ వినయ్ కుమార్ రెడ్డి సమక్షంలో నిర్వహించారు. డ్రా కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. కొత్త ఏ4 మద్యం దుకాణాలు పొందిన వారి వివరాల జాబితాను దుకాణం నెంబర్లవారీగా పొందుపరచడం జరిగిందని తెలిపారు. కొత్తగా మద్యం దుకాణాలు పొందిన వారు కొత్తమద్యం దుకాణాలు డిసెంబరు 1 నుండి నవంబర్ 30, 2027 వరకు కాల పరిమితి కలిగి ఉంటారని మల్లారెడ్డి తెలిపారు. కార్యక్రమంలో ఎక్సైజ్ అధికారులు, దరఖాస్తు దారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





### నిర్మల్‌లో 47 మద్యం షాపులకు 991 దరఖాస్తులు

**నిర్మల్ :** జిల్లాలో మద్యం దుకాణాల కేటాయింపుకు సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో లక్కీ డ్రా నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పాల్గొని లక్కీ డ్రా ద్వారా 47 మద్యం షాపులను కేటాయించారు. మొత్తం 991 దరఖాస్తులు అందిన నేపథ్యంలో, ఒక్కో షాపుకు సంబంధించిన దరఖాస్తుల ఆధారంగా టోకెన్ నంబర్లు కేటాయించి, దరఖాస్తుదారుల సమక్షంలో కలెక్టర్ డ్రాతీశారు. డ్రా ప్రారంభం నుండి ముగింపు వరకు ఫోటో, వీడియో చిత్రీకరణ జరిపి, పూర్తి పారదర్శకతతో ప్రక్రియ పూర్తి చేశారు. ఎలాంటి అవాంతరాలు లేకుండా సాఫీగా డ్రా కొనసాగేందుకు అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేశారు. డ్రాలో ఎంపికైన వారికి నిర్ణీత లైసెన్స్ ఫీజు చెల్లించేందుకు అవసరమైన ఏర్పాట్లు వేదికపైనే కల్పించారు. కార్యక్రమంలో జిల్లా ఎక్సైజ్ అధికారి అబ్దుల్ రజాక్ పాల్గొన్నారు.

## కల సాకారం.. గ్రామస్థుల్లో ఆనందం

**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్:** జగదేవ్‌పూర్ మండలంలోని వట్టిపల్లిసొల్సాపూర్ వరకు బిటి రోడ్డు పనులు ప్రారంభం కావడంతో తమ కల సాకారమైందని గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. గత ప్రభుత్వం పాలనలో రోడ్లు భవనాల శాఖ ద్వారా రూ.8 లక్షలు మంజూరైనప్పటికీ టెండర్ల ప్రక్రియలోనే పనులు ఆగిపోవడంతో గ్రామస్థుల్లో కొంత నిరుత్సాహం నెల కొంది. గత ప్రభుత్వం మారడం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగనే స్థానిక మాజీ సర్పంచ్ రాజేందర్ విజ్ఞప్తి మేరకు గజ్వేల్ మాజీ ఎంఎల్‌ఏ తూంకుంట నర్సా రెడ్డి చొరవతో ఎట్టకేలకు గ్రామంలో సోమవారం బిటి రోడ్డు పనులు ప్రారంభం కావడంతో తమ గ్రామానికి నూతన శోభ అలంకరించిందని గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రోడ్డు పనులు ప్రారంభానికి ప్రముఖ పాత్ర పోషించిన నర్సారెడ్డితో పాటు మంత్రులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, వివేక్‌లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## సత్వరమే అర్జీల పరిష్కారం : అదనపు కలెక్టర్ డి.వేణు

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** అర్జీల పరిష్కారం సత్వరంగా చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఓదెల మండలం జీలకుంట గ్రామానికి చెందిన దార సతీష్ గ్రామంలోని సర్వే నెంబర్ 563 లో గల 16 గుంటల ప్రభుత్వ భూమి లో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని వీటిని తొలగించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. కమాన్ వాడ వాస్తవ్యులు వేణు మాధవ్ కమర్షియల్ ఏరియా లోని వెనకాల స్థలం చెత్తదిగా ఉందని, అక్కడ చెత్తని లేకుండా శుభ్రం చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా మున్సిపల్ కమిషనర్‌కు రాస్తూ చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రైతు కుటుంబానికి ఎంపి బండి ఫోన్



**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట:** మండల కేంద్రంలోని బొప్పాపూర్ గ్రామానికి చెందిన రైతు నిమ్మల సత్యం ఇటీవల గుండెపోటుతో మరణించారు. కాగా సోమవారం హోంశాఖ సహాయమంత్రి, కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్ చరవాణిలో సత్యం కుటుంబ సభ్యులతో మాట్లాడారు. మరణానికి సంబంధించిన వివారలు అడిగి తెలుసుకున్నారు. కుంటుంబ సభ్యులు ఎవరు అధైర్యపడోద్దని, అండగా ఉంటామని భరోసానిచ్చారు. ఇట్టి విషయాన్ని మండల ఉపాధ్యాక్షులు దాసరి గణేష్ పూర్ణిమ మీడియాకు వెల్లడించారు.

## లాటరీ ద్వారా పారదర్శకంగా మద్యం షాపుల కేటాయింపు ఖరారు



**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్:** లాటరీ పద్దతి ద్వారా పారదర్శకంగా పెద్దపల్లి జిల్లాలో మద్యం షాపులు కేటాయింపు చేయడం జరిగిందని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే. అరుణ శ్రీ తెలిపారు.సోమవారం బంధంపల్లిలోని స్వరూప గార్డెన్స్ లో నిర్వహించిన మద్యం (ఏ4) షాపుల కేటాయింపు ప్రక్రియలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే. అరుణ శ్రీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే. అరుణ శ్రీ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న 74 ఏ4 మద్యం షాపుల్లో ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల మేరకు గౌడ కులస్థులకు 13 షాపులు, ఎస్సీలకు 8 షాపులు రిజర్వ్ చేసి సదరు షాపులను లాటరీ ద్వారా కేటాయించామని అదనపు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఉన్న 74 ఏ4 మద్యం షాపులకు 1507 దరఖాస్తులు వచ్చాయని, దరఖాస్తుదారుల సమక్షంలో పారదర్శకంగా లాటరీ పద్ధతిన మద్యం షాపుల కేటాయింపు చేశామని అన్నారు. మద్యం షాపుల కేటాయింపు మొత్తం ప్రక్రియను వీడియోగ్రఫీ చేయడం జరిగిందని అదనపు కలెక్టర్ తెలిపారు. మద్యం షాపులను దక్కించుకున్నవారు ప్రభుత్వం నిర్దేశించిన ఎక్సైజ్ టాక్స్ వార్షిక పన్నులో 6వ వంతు వెంటనే చెల్లించి కన్ఫర్మేషన్ లెటర్ తీసుకోవాలని సూచించడం జరిగిందని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమం లో జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ మహిపాల్ రెడ్డి,దరఖాస్తు దారులు, ఎక్సైజ్ శాఖ సిబ్బంది, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## రోడ్లపై ధాన్యం ఆరబోసి ప్రమాదాలకు కారణం కావొద్దు: ఎసిపి

**ప్రజాపక్షం/హుస్నాబాద్:** వ్యవసాయదారులు ధాన్యంను రోడ్లపై అరబోసి ఒకరి మరణానికి కారణం కావద్దని ప్రతి ఒక్కరు ప్రభుత్వ రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి ప్రమాదాల నివారణకు కృషి చేయాలని హుస్నాబాద్ ఏసీపి బస్వారాజుల సదానందం రైతులను కొరారు. సోమవారం అయన తమ కార్యాలయం నుండి ఒక ప్రకటన విడుదల చేస్తు రోడ్లపై ధాన్యం అరబోయవద్దని రాత్రి వేళల్లో వాహణదారులకు స్పష్టంగా చూడలేక ప్రమాదాలు జరగవచ్చని అన్నారు. ఇప్పటికే హుస్నాబాద్ డివిజన్‌లో మూడు నుండి నాల్గు రోడ్డు ప్రమాదాలు జరిగినట్లు తెలిపారు. రోడ్లపై ధాన్యం పోసి ప్రమాదాలకు కారణమైతే రైతులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులు వారి ధాన్యంను సురక్షతమైన ప్రదేశంలో అరబెట్టుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబందనలు పాలించినట్లుయితే ఏ ఒక్కరికి ప్రణానష్టం జరగదని అన్నారు. చిన్నపిల్లలకు వాహనాలు ఇవ్వారాదని , వాహన యజమాని తమ బండితో తప్పని సరిగా సంబందిత పేపర్లు వెంట తీసుకు వెళ్లాలని సూచించారు. ప్రజలు ఒకరి నిర్లక్ష్యయం మరోకరి ప్రాణన్ని బలి తీసుకోవద్దని స్పష్టం చేశారు.

## ప్రతి గ్రామంలో సమస్యల పరిష్కారానికి కృషి: వొడితల



**ప్రజాపక్షం/ఇల్లందకుంట:** గ్రామాల్లో సమస్యలపై ఎక్కడా రాజీపడవద్దని, సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధిగా ఉందని హుజురాబాద్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. సోమవారం పల్లెపల్లెకు ప్రణవ్ కార్యక్రమం ద్వారా ఇల్లందకుంట మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో సుడిగాలి పర్యటన చేశారు. పర్యటనలో భాగంగా మండల వ్యాప్తంగా రూ.6,28,000 విలువ చేసే 19 సీఎంఆర్ఎఫ్ చెక్కులను గ్రామాల్లోని లబ్దిదారులకు అందజేశారు. చెక్కులు తీసుకున్న లబ్దిదారులు త్వరితగతిన బ్యాంకులో డిపాజిట్ చేసుకోవాలని కోరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కార్యక్రలకు ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై దిశానిర్దేశం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తి కావస్తుందని, ఈ రెండేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అండగా నిలిచిందన్నారు. పదేళ్ల నుంచి ఎదురుచూసిన ఇందిరమ్మ ఇళ్లు, ఉచిత సన్న బియ్యం, రుణమాఫీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ పథకం పెంపులాంటి పథకాలు ప్రజల్లో మంచి ఆదరణ వచ్చాయన్నారు. నూతన రేషన్‌కార్డులు, నంబర్ ఆడిషన్స్, మహిళలకు ఉచిత బస్ రవాణా సౌకర్యం లాంటివి కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందన్నారు. ప్రతి ఇంటికి కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకం అందిందని, ఇది జనాల్లోకి బలంగా తీసుకువెళ్లాలని కోరారు. కోవర్ట్, గ్రూప్ రాజకీయాలకు తావులేకుండా కష్టపడి పనిచేస్తే ఎంపి, ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఏ విధంగా జిల్లాలో మొదటి స్థానంలో వచ్చామో, రాబోయే స్థానిక పోరులో హుజురాబాద్ గడ్డపై కాంగ్రెస్ శ్రేణుల కృషితో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్కూల్ వ్యాన్ కింద పడి బాలుడి మృతి



**ప్రజాపక్షం/రామడుగు:** మండల కేంద్రానికి చెందిన మామిడి సాత్విక్(4) సోమవారం ప్రైవేట్ స్కూల్ వ్యాన్ కింద పడి తీవ్రగాయాల పాలయ్యాడు. గమనించిన కుటుంబ సభ్యులు హుటా హుటిన కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించే లోపే మృతి చెందాడు. బాలుడి మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# బాలికల వాష్‌రూమ్‌లో కెమెరాలు?

### గంగాధర ప్రభుత్వ పాఠశాలలో దారుణ ఘటన

### విచారణ చేపట్టిన విద్యాశాఖ అధికారులు

### అనుమానాస్పద పరికరాన్ని స్వాధీనం చేసుకున్న పోలీసులు



**ప్రజాపక్షం/గంగాధర:** కరీంనగర్ జిల్లా గంగాధర మండలంలో ప్రభుత్వ పాఠశాలలో బాలికల వాష్‌రూమ్‌లో కెమెరా అమర్చి వీడియోలు చిత్రీకరించినట్లు ఆరోపణలు వస్తున్నాయి. విద్యార్థినులు అనుమానాస్పద పరికరాన్ని గుర్తించి తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వడంతో విషయం బయటపడింది. ఆగ్రహంతో తల్లిదండ్రులు పాఠశాల వద్దకు చేరుకుని నిందితుడిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనతో గ్రామంలో ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. అధికారులు ఘటన స్థలాన్ని సందర్శించి విచారణ ప్రారంభించారు. విషయం తెలుసుకున్న వెంటనే ప్రిన్సిఫల్ పోలీసులకు సమాచారం అందించగా గంగాధర ఎస్ఐ వంశీకృష్ణ, సిఐ ప్రదీప్‌కుమార్ సంఘటన స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. పోలీసులు కెమెరా పరికరాలను స్వాధీనం చేసుకుని పాఠశాల పరిసరాల్లో ఆధారాలను సేకరిస్తున్నారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమదు చేసి దర్యాప్తు వేవగంతం చేస్తున్నారు. పాఠశాలలో విద్యార్థినులు భద్రతపై తల్లిదండ్రులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తున్నారు. బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో మధురానగర్‌లో డిఇఒ, ఎంఇఒ ప్రధానోపాధ్యాయులను సస్పెండ్ చేయాలని, బాధ్యతడిపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ రాస్తారోకో నిర్వహించి ఆందోళన చేపట్టారు.

**పూర్తి స్థాయిలో విచారణ జరపాలి: కేంద్ర మంత్రి బండిసంజయ్**

ఘటనపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ స్పందించారు. కరీంనగర్ రూరల్ ఏసిపితో మాట్లాడగా నిందితుడిని అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు వెల్లడించారు. పూర్తిస్థాయిలో విచారణ జరిపి నిందితుడి వద్దనున్న వీడియోలను స్వాధీనం చేసుకోవాలని కోరారు. ఆందోళనలో ఉన్న విద్యార్థుల తల్లిదండ్రులకు పూర్తి భరోసా కల్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

**కురిక్యాల ఘటనపై ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సీరియస్**

గంగాధర మండలంలోని కురిక్యాల ప్రభుత్వ పాఠశాలలో యాకూబ్‌పాషా అనే అటెండర్ విద్యార్థినుల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన సంఘటనపై ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సీరియస్ అయ్యారు. జరిగిన సంఘటనపై ఆరా తీశారు. అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పాఠశాలలో ఏడాది కాలంగా విద్యార్థినులపై వేధింపులు జరుగుతున్నా అధికారులు నిర్లక్ష్యం వహించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, కమిషనర్ గౌస్ ఆలంతో ఫోన్‌లో మాట్లాడి ఆకృత్యానికి పాల్పడిన అటెండర్ యాకూబ్‌పాషాను విధుల నుంచి తొలగించాలని కోరారు. సంఘటనతో ప్రత్యక్షంగా పరోక్షంగా సంబంధం ఉన్న ప్రతి ఒక్కరిపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా అధికారులు కఠిన చ్రయలు తీసుకోవాలన్నారు.

## ప్రజావాణి అర్జీలను వెంటనే పరిష్కరించాలి: అదనపు కలెక్టర్

**ప్రజాపక్షం/జగిత్యాలటౌన్:** ప్రజావాణి అర్జీలపై సమగ్ర విచారణజరిపి సమస్యలను పరిష్కరించాలని అధికారులను జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లత ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను ఆర్డీవోలతో కలిసి అదనపు కలెక్టర్ బిఎస్ లత స్వీకరించారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పలు సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని పలు ప్రాంతాల నుండి ప్రజలు సమస్యలు విన్నవించుకోవడానికి ప్రజావాణికి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యలపై సమగ్ర విచారణ చేపట్టి పరిష్కారానికి చొరవ చూపాలని అన్నారు.

కాగా ఈరోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 32 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులు పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల , మెట్‌పల్లి, కోరుట్ల ఆర్డీవోలు మధుసూధన్, శ్రీనివాస్, జీవాకర్‌రెడ్డి, శిక్షణ డిప్యూటీ కలెక్టర్ కన్నం హరిణి, వివిధ శాఖల జిల్లా అధికారులు తహసీల్దార్లు, కలెక్టరేట్ పర్యవేక్షకులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న ఆలయ అభివృద్ధి, విస్తరణ పనులను పరిశీలన

### ఇంఛార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్



**ప్రజాపక్షం/వేములవాడ:** వీటీఏడీఏ ఆధర్యంలో వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో చేపడుతున్న అభివృద్ధి, విస్తరణ పనులను జిల్లా ఇంఛార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్ క్షేత్ర స్థాయిలో సోమవారం పరిశీలించారు. ఆలయ విస్తరణలో భాగంగా ప్రణాళిక ప్రకారం ఇప్పటివరకు చేపట్టిన కూల్చివేత పనులను ఆలయ, ఆర్&బి అధికారులు ఇంఛార్జి కలెక్టర్ కు క్లుప్తంగా వివరించారు. ఆలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రచార రథం, ఆలయం ముందు రహదారి విస్తరణ, తదితర అభివృద్ధి పనులను పరిశీలించి, పనుల పురోగతిని సంబంధిత శాఖల అధికారులను ఆమె అడిగి తెలుసుకున్నారు. పనులను వేగవంతం చేయాలని సూచించారు. అనంతరం బద్దిపోచమ్మ ఆలయ విస్తరణ పనులను ఇంఛార్జి కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ప్రగతిలో ఉన్న పనుల వివరాలను, కల్పించబోయే సౌకర్యాల గురించి సంబంధిత అధికారులు ఇంచార్జి కలెక్టర్ కు వివరించారు. ఈ కార్యక్రమంలో ఈఓ రమాదేవి, ఆర్డీఓ రాధాబాయి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నిఖిత, ఆర్&బి ఈఈ నరసింహా చారి, వీటీఏడీఏ సీపీఓ అన్సారీ, నీటి పారుదల శాఖ ఈఈ కిషోర్, మున్సిపల్ కమీషనర్ అన్వేష్, తహశీల్దార్ విజయ ప్రకాష్ రావు, తదితరులు పాల్గొన్నారు. గుడి చెరువు బండ్ సందర్శన వీటీఏడీఏ ఆధ్వర్యంలో అభివృద్ధి చేస్తున్న వేములవాడ గుడి చెరువు బండ్ ను జిల్లా ఇంఛార్జి కలెక్టర్ సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. బండ్ నిర్మాణ పనులు ఎప్పుడు ప్రారంభించారు అని అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు జరిగిన పనులను పరిశీలించి, మిగిలిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్శనలో పర్యాటక సంస్థ ఎస్ఈ సరిత, వీటీఏడీఏ సీపీఓ అన్సారీ, మున్సిపల్ కమిషనర్ అన్వేష్, విజయ ప్రకాష్ రావు, పాల్గొన్నారు.

## మద్యం దుకాణాల లైసెన్స్‌దారుల ఎంపిక

### డ్రా పద్ధతి ద్వారా ఎంపిక చేసిన కలెక్టర్ బి.సత్యప్రసాద్



**ప్రజాపక్షం/జగిత్యాలటౌన్:** జగిత్యాల జిల్లా కలెక్టర్ సమక్షంలో జగిత్యాల విరుపాక్షి గార్డెన్‌లో ఏ4 దుకాణాల వైన్ షాపుల కోసం డ్రా నిర్వహణ కార్యక్రమం చేపట్టారు. డ్రా నిర్వహణ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా పోలీసులు పెద్ద ఎత్తున బందోబస్తు చర్యలు చేపట్టారు. రాష్ట్ర ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ కమిషనర్ మరియుజగిత్యాల జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు, దరఖాస్తులు గత నెల 26 నుండి ఈనెల 23 వరకు జగిత్యాలలోని ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్‌లో స్వీకరించబడ్డాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 71 మద్యం దుకాణాలకు డ్రా నిర్వహిస్తుండగా, 1966 దరఖాస్తులు వచ్చాయని వెల్లడించారు. 71 మద్యం దుకాణాలలో ఎస్సీ సామాజిక వర్గానికి 8, గౌడ వర్గానికి 14, ఓపెన్ కేటగిరిలో 49 మద్యం దుకాణాల కేటాయించడం జరిగిందని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ సత్యనారాయణ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు

## దళారులను నమ్మి మోసపోవద్దు



**ప్రజాపక్షం/కొండపాక:** దళారులను నమ్మి మోసపోవద్దని కొనుగోలు కేంద్రాల్లోనే గిట్టుబాటు ధర లభిస్తుందని మెదక్ ఎంపీ రఘునందన్ రావు అన్నారు.కొండపాక మండలం ఆరెపల్లిలోని స్వాతి జిన్నింగ్ మిల్లులో పత్తి కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రాణ్యమైన పత్తిని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి గిట్టుబాటు ధర పొందాలని సూచించారు.కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం పాటుపడుతుందన్నారు.రైతులను అనవసరంగా ఇబ్బంది పెట్టకుండా వారు మధ్య దళారులకు వెళ్లే విధంగా చేయవద్దని యజమానులకు తెలిపారు.తడి లేకుండా పత్తిని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని రైతులకు సూచించారు.మొదటి రకం పత్తి క్వింటాలకు రూ.8,110, రెండో రకానికి రూ.8,060, మూడో రకానికి రూ.8010 చెల్లించనున్నారు.పత్తి నాణ్యతను బట్టి రకాన్ని నిర్ణయిస్తారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి, కొండపాక మార్కెట్ కమిటి చైర్మన్ విరుపాక శ్రీనివాస్ రెడ్డి, పిఎస్‌సిఎస్ డైరెక్టర్ సురేందర్‌రావు, ఐలయ్య, రుషి, నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్లలో అప్రమత్తంగా ఉండాలి

### కలెక్టర్ పమేలా సత్పతి






**ప్రజాపక్షం/కరీంనగర్:** అకాల వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున రైతులకు నష్టం వాటిల్లకుండా తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. వ్యవసాయ, మార్కెటింగ్, పౌరసరఫరాల శాఖ అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. కొనుగోలు కేంద్రాల వద్ద అసవరమైనమేర టార్పాలిన్ కవర్లు సిద్ధం చేయాలని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అన్ని మౌలిక వసతులు కల్పించాలని, రైతులు ఇబ్బంది పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ధాన్యం తరలింపుకు వాహనాల సమస్య లేకుండా చూడాలన్నారు. నిర్ణీత తేమశాతం, నాణ్యత ప్రమాణాలు పాటించేలా వ్యవసాయ విస్తరణ అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఇంచార్జిలు అప్రమత్తంగా ఉండాలని, వాతావరణ శాఖ సూచనలు గమనిస్తూ ధాన్యం తడవకుండా తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ లక్ష్మి కిరణ్, పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ రజనీకాంత్, జిల్లా పౌరసరఫరాల అధికారి నర్సింగరావు, శ్రీనివాస్, భాగ్యలక్ష్మి , రామానుజచార్యులు పాల్గొన్నారు.

**పారదర్శకంగా మద్యం దుకాణాల టెండర్ లక్కీడ్రా**

మద్యం దుకాణాల టెండర్ లక్కీడ్రా పారదర్శకంగా నిర్వహించామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి స్పష్టం చేశారు. జిల్లాలో 20252027 సంవత్సరం వరకు కొనసాగనున్న మద్యం షాపుల టెండర్ల ఓపెన్ డ్రా ప్రక్రియ కలెక్టరేట్ ఆడిటోరియంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆధ్వర్యంలో సోమవారం జరిగింది. జిల్లాలో మొత్తం 94 మద్యం దుకాణాలకు గాను గీత కార్మికులకు 17, ఎస్సీలకు 9 రిజర్వేషన్ ప్రకారం కేటాయించారు. సెప్టెంబర్ 26న టెండర్ నోఫికేషన్, అప్లికేషన్లు స్వీకరణ మొదలుపెట్టి ధరఖాస్తులు ఈ నెల 23 వరకు స్వీకరించారు. మొత్తం 2730 ధరఖాస్తులు వచ్చాయి. డిసెంబర్ 1వ తేదీ నుంచి నూతన లైసెన్సులతో మద్యం దుకాణాలు కొనసాగనున్నాయి. కార్యక్రమంలో జిల్లా ఎక్సైజ్ అధికారి వి.శ్రీనివాసరావు, ఎక్సైజ్ సిఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



**ప్రజాపక్షం/జమ్మికుంట:** జమ్మికుంట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆద్వర్యంలో సోమవారం స్థానిక పాత వ్యవసాయ మార్కెట్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సొసైటీ చైర్మన్ పొనగంటి సంపత్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సంపత్ మాట్లాడుతూ మిల్లర్లు రైతులను ఇబ్బంది పెట్టకుండా ధాన్యాన్ని దింపుకోవాలని కోరారు. ధాన్యంలో తేమశాతం 17కు మించకుండా ఉండాలని, బాగా ఎండబెట్టి తాలు, మట్టిలేకుండా ఉండే విధంగా చూడాలన్నారు. తూకం వేసి ఆన్‌లైన్లో అప్‌లోడ్ చేయగానే 24 గంటల్లో రైతు ఖాతాల్లో డబ్బులు జమ అవుతాయన్నారు. ఏ గ్రేడ్ మద్దతు ధర రూ.2389, సాధారణ రకం రూ.2369 ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సన్న రకం వడ్లకు రూ.500 బోనస్ వెంటనే రైతుల ఖాతాల్లో జమ చేయాలన్నారు. మార్కెట్ చైర్మన్ పుల్లూరు స్వప్న, మాజీ మున్సిపల్ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వర్‌రావు, సొసైటీ డైరెక్టర్లు, మార్కెట్ వైస్ చైర్మన్ సతీష్‌రెడ్డి, ఎరబెల్లి రాజేశ్వర్ రావు, మార్కెట్ డైరెక్టర్ మాజీ కౌన్సిలర్ పొనగంటి రాము, మార్కెట్ కార్యదర్శి ఆర్.మల్లేశం, సిఈవో రవీందర్, ఏవో ఖాదర్ హుస్సేన్, రైతులు, సంఘ సభ్యులున్నారు.

### జగిత్యాల/కోరుట్లలో

**ప్రజాపక్షం/కోరుట్ల:** జగిత్యాల జిల్లా కోరుట్ల మండలం మాదాపూర్ గ్రామంలో డీఆర్‌డీవో రఘువరన్, మార్కెట్ కమిటీ చైర్మన్ అంజిరెడ్డి , ఏపియం మమత ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు తమ వడ్లను తడి ఆరిన తరువాతే తూకానికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటీసీలు చేపూరి క్రిష్ణరెడ్డి, పడాల లచ్చయ్య, మాజీ సర్పంచ్ దారిశెట్టి గణేష్, కొక్కెర గంగామల్లయ్య, బండి తిరుపతి, దాసరి రాజేష్, శివరాత్రి రవి, ఉమ్మడి మహేష్, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు



## సిసిఎస్ పోలీస్‌స్టేషన్ నూతన కార్యాలయం ప్రారంభం



**ప్రజాపక్షం/కరీంనగర్‌సిటీ:** సెంట్రల్ క్రైమ్ స్టేషన్ (సిసిఎస్) పోలీస్‌స్టేషన్ కార్యాలయం నూతన భవనాన్ని కరీంనగర్ పోలీసు కమిషనర్ గౌష్ ఆలం ఐపిఎస్ అధికారికంగా ప్రారంభించారు. అంతకుముందు కరీంనగర్ టూటౌన్ పోలీస్‌స్టేషన్ భవనంపై పనిచేసిన సిసిఎస్ పోలీసు స్టేషన్‌ను కరీంనగర్ రూరల్ ఏసిపి కార్యాలయ కాంపౌండ్‌లో నిర్మించిన నూతన భవనంలోకి తరలించారు. ఈ సంధర్బంగా సిపి గౌష్ ఆలం ఐపిఎస్, పూజా కార్యక్రమాలు నిర్వహించి నూతన కార్యాలయాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సంధర్బంగా సిపి గౌష్ ఆలం ఐపిఎస్ మాట్లాడుతూ నూతన భవనం ద్వారా సిసిఎస్ పోలీస్‌స్టేషన్ సిబ్బందికి మెరుగైన వాతావరణం లభిస్తుందని, వారు మరింత సమర్ధవంతంగా సేవలు అందించగలరని ఆశాభావం వ్యక్తం చేశారు. సిసిఎస్ పోలీస్‌స్టేషన్ సేవలు పోలీసు వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తాయని, నేరస్థులను పట్టుకోవడంలో వారి సహకారం ఎంతో ముఖ్యమని తెలిపారు. నూతన భవనంలోకి సిసిఎస్ కార్యాలయం సేవలను సిపి అధికారికంగా ప్రారంభించారు. కార్యక్రమంలో అడిషనల్ డిసిపిలు వెంకటరమణ, భీంరావు, ఏసిపిలు శ్రీనివాస్, వెంకటస్వామి, విజయ్‌కుమార్, యాదగిరి స్వామి, వేణుగోపాల్‌తో పాటు సిసిఎస్ పిఎస్ ఇన్స్‌పెక్టర్ ప్రకాష్ తదితర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# క్రీడ

## నిలకడగానే అయ్యర్ ఆరోగ్యం!



సిడ్నీ వన్డేలో క్యాచ్ అందుకునే క్రమంలో గాయపడిన శ్రేయస్ అయ్యర్ కోలుకుంటున్నాడు. రెండు రోజులుగా వైద్యుల పర్యవేక్షణలోనే ఉన్న అయ్యర్‌ను.. సోమవారం ఐసియూ నుంచి స్పెషల్ వార్డుకు మార్చారు. ప్రస్తుతం అతడి ఆరోగ్యం నిలకడగానే ఉందని డాక్టర్లు చెప్పారు. అయితే.. అస్పత్రిలోనే మరో రెండు మూడు రోజులు ఉండాల్సి వస్తుందని తెలిపారు. వైస్ కెప్టెన్ అయిన అయ్యర్.. పూర్తిగా కోలుకునేందుకు మూడు వారాలకు పైగా సమయం పట్టనుందని సమాచారం. 'మూడో వన్డేలో ఫీల్డింగ్ చేస్తూ.. క్యాచ్ అందుకుంటున్న సమయంలో అయ్యర్‌కు గాయమైంది. ఎడమవైపు పొత్తకడుపు కింది భాగంలో అతడి మోచేయి బలంగా తాకింది. దాంతో.. నొప్పితో విలవిల్లాడిన అతడిని ఫిజియో పరీక్షించారు. అయినా అయ్యర్ ఇబ్బందిపడుతూనే ఉండడంతో ఆలస్యం చేయకుండా ఆస్పత్రిలో చేర్పించారు. స్కానింగ్ పరీక్షల్లో అతడికి ప్లీహం భాగంలో గాయం అయినట్టు గుర్తించాం. ప్రస్తుతం అతడి ఆరోగ్యం నిలకడగానే ఉంది. వేగంగా కోలుకుంటున్నాడు. బిసిసిఐ వైద్యబృందం అయ్యర్ అరోగ్యాన్ని అనుక్షణం పర్యవేక్షిస్తోంది. అతడి ఆరోగ్యంలో రోజూవారీ పురోగతిని గమనించేందుకు టీమిండియా డాక్టర్ సిడ్నీలోనే ఉండనున్నాడు' అని బిసిసిఐ ఒక ప్రకటలో వెల్లడించింది. అంతేకాదు అయ్యర్‌కు అండగా కొందరు స్నేహితులు ఉన్నారని.. వీసా ప్రక్రియ పూర్తికాగానే అతడి కుటుంబసభ్యులు కూడా సిడ్నీ చేరుకుంటారని బిసిసిఐ తెలిపింది.

## ప్రపంచకప్ నుంచి ఓపెనర్
# ప్రతీక ఔట్!



మహిళల వన్డే ప్రపంచకప్‌లో భాగంగా బంగ్లాదేశ్‌తో ఆదివారం జరిగిన చివరి లీగ్ మ్యాచ్‌లో టీమ్‌ఇండియా బ్యాటర్ ప్రతీక రావల్ ఫీల్డింగ్ చేస్తూ గాయానికి గురైంది. దీంతో ఆమె వరల్డ్‌కప్‌లో మిగతా మ్యాచ్‌లకు దూరమైనట్లు తెలుస్తోంది. అయితే ఈ విషయాన్ని బిసిసిఐ అధికారికంగా ధ్రువీకరించాల్సి ఉంది. బౌండరీ రోప్స్ వద్ద ఫీల్డింగ్ చేస్తున్న ప్రతీక బంతిని ఆపే క్రమంలో మైదానంలో జారిపడింది. దీంతో ఆమె కాలికి గాయమైంది. ఈ మ్యాచ్ వర్షం వల్ల ఆగిపోయిన విషయం తెలిసిందే. ఔట్‌ఫీల్డ్ తడి పరిస్థితి వల్ల జారి, గాయపడిన అనంతరం ప్రతీక నొప్పితో విలవిల్లాడింది. టీమ్ సపోర్టింగ్ స్టాఫ్ సాయంతో ఆమె మైదానాన్ని వీడింది. సెమీఫైనల్‌కు ముందు ఇది భారత మహిళల జట్టుకు పెద్ద ఎదురు దెబ్బే అని చెప్పాలి. గురువారం (అక్టోబర్ 30) టీమ్‌ఇండియా, ఆస్ట్రేలియాతో తలపడాల్సి ఉంది. ఈ మ్యాచ్‌కు ఆమె అందుబాటులో ఉండే అవకాశాలు కనిపించడం లేదు. ఒక వేళ టీమ్‌ఇండియా ఫైనల్‌కు చేరుకున్నా.. ఆమె ఆడేది అనుమానమే! ఈ వరల్డ్ కప్‌లో ప్రతీక రావల్ ఇప్పటి వరకు బ్యాట్‌తో చక్కగా రాణించింది. న్యూజిలాండ్‌తో జరిగిన గత మ్యాచ్‌లో ఆమె సెంచరీ కూడా సాధించింది. అలాగే ఒక క్యాలెండర్ ఇయర్‌లో 1000 పరుగులు చేసిన రెండో బ్యాటర్‌గా నిలిచింది. అలాగే వికెట్ కీపర్ రిచాఘోష్ కూడా గాయంతో బాధపడుతోంది. న్యూజిలాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో ఆమె చేతి వేలికి గాయమైంది. దీంతో ఆమె బంగ్లాదేశ్‌తో జరిగిన మ్యాచ్‌లో ఆడలేదు. ఆమె స్థానంలో ఉమా ఛెత్రీ.. వికెట్ కీపర్‌గా వ్యవహరించింది. అయితే సెమీఫైనల్‌లో రిచా ఘోష్ ఆడే విషయంలో ఇంకా స్పష్టత రాలేదు.

# భారత పర్యటనకు బవుమా..



దక్షిణాఫ్రికా టెస్టు సారథి తెంబా బవుమా మళ్లీ జట్టులోకి వచ్చాడు. గాయం కారణంగా దూరమైన అతడు.. భారత పర్యటనతో పునరాగమనం చేయనున్నాడు. నవంబర్‌లో టీమిండియాతో రెండు టెస్టుల సిరీస్ నేపథ్యంలో సోమవారం సెలెక్టర్లు స్క్వాడ్‌ను ప్రకటించారు. బవుమా కెప్టెన్‌గా 15 మందితో కూడిన పటిష్టమైన బృందాన్ని ఎంపిక చేశారు. ఇటీవల పాకిస్థాన్ పర్యటనలో అదరగొట్టిన వారికి అవకాశమివ్వాలని సెలెక్టర్లు భావించడంతో.. మిస్టరీ స్పిన్నర్ హార్మర్ స్క్వాడ్‌లో చోటు దక్కించుకున్నాడు. 'పాకిస్థాన్‌తో సిరీస్ డ్రా చేసుకోవడంలో కుర్రాళ్లు కీలక పాత్ర పోషించారు. అందుకే వాళ్లకు మరో అవకాశం ఇవ్వాలని నిర్ణయించాం. భారత్‌లోనూ పాక్ తరహా పిచ్‌లు, వాతావరణ పరిస్థితులే ఉంటాయి కాబట్టి వారిని కొనసాగించడం సరైందనిపించింది' అని హెడ్‌కోచ్ షుక్రి కొన్రాడ్ వెల్లడించాడు. నవంబర్ 14 ఈడెన్ గార్డెన్స్‌లో భారత్, దక్షిణాఫ్రికా తొలి మ్యాచ్ ఆడుతాయి. అనంతరం 22న గువాహటిలో రెండో టెస్టు జరుగుతుంది. సుదీర్ఘ ఫార్మాట్‌లో సంచలన విజయాలతో టెస్టు గదను సొంతం చేసుకుంది దక్షిణాఫ్రికా. ఐసిసి ట్రోఫీ కలను సాకారం చేసుకుంటూ తొలిసారి డబ్ల్యూటీసీ విజేతగా అవతరించింది. లార్డ్స్ మైదానంలో ఆస్ట్రేలియాను కంగుతినిపించింది బవుమా సారత్యంలోని సఫారీ టీమ్. కానీ, ఆ తర్వాత తొలి పర్యటనలోనే ఆ జట్టుకు పాకిస్థాన్ షాకిచ్చింది. రెండు టెస్టుల సిరీస్‌లో తొలి మ్యాచ్‌లో ఓటమితో దక్షిణాఫ్రికా జైత్రయాత్రకు చెక్ పెట్టింది పాక్.. అయితే.. నిర్ణయాత్మక రెండో మ్యాచ్‌లో గొప్పగా ఆడిన సఫారీ కుర్రాళ్లు.. ఆతిథ్య జట్టుకు షాకిచ్చారు. దాంతో. 11తో సిరీస్ పంచుకుంది సఫారీ టీమ్. ఇప్పుడు భారత పర్యటనలోనూ గొప్పగా ఆడాలని బవుమా నేతృత్వంలోని దక్షిణాఫ్రికాపట్టుదలతో ఉంది. అయితే.. స్వదేశంలో వెస్టిండీస్‌ను చిత్తుగా ఓడించిన శుభ్‌మన్ గిల్ సేన డబ్ల్యూటీసీ ఛాంపియన్‌కు దడ పుట్టించాలనే కసితో ఉంది. ఇరుజట్లకు ఇది కీలకమైన సిరీస్ కావడంతో ఉత్కంఠ పోరాటాలు అభిమానులను అలరించడం ఖాయం.

**దక్షిణాఫ్రికా స్క్వాడ్ :**

తెంబా బవుమా(కెప్టెన్), కార్బిన్ బాస్చ్, డెవాల్డ్ బ్రెవిస్, రియాన్ రికెల్టన్, ట్రిస్టన్ స్టబ్స్, కైలీ వెర్రనే, టోనీ డీజోర్జి, జుబయర్ హంజా, సిమన్ హార్మర్, మార్కో యాన్సెస్, కేశవ్ మహరాజ్, ఎడెన్ మర్క్‌రమ్, వియాన్ మల్డర్, సెనురన్ ముత్తుస్వామి, కగిసో రబడ.

# ఫోకస్
# యువతరంగం



## నైపుణ్య వికాసం...
# నేటి అవసరం

మారుతున్న కాలానికి అనుగుణంగా మారి తీరాలి. లేకపోతే భవిష్యత్తు ఉండదు. ప్రస్తుతం తరంలో యువత ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల్లో అత్యాధునిక సాంకేతికత మొదటి స్థానాన్ని ఆక్రమిస్తుంది. ఒక ఆవిష్కరణకు తగినట్టు తమను తాము సిద్ధరపచుకునేలోగా, మరో ఆవిష్కరణ వచ్చి చేరుతున్నది. ప్రపంచంలో యువత ఎక్కువగా ఉన్న దేశాల్లో భారత్ ఒకటి. కాగా, ప్రపంచంలోని 8.2 బిలియన్ల జనాభాలో 15 నుంచి 24 ఏండ్ల వయస్సు కలిగిన యువత జనాభా 1.22 బిలియన్లు (దాదాపు 15.4 శాతం) ఉన్నారు. అదే విధంగా ప్రపంచవ్యాప్తంగా 15 నుంచి 64 ఏండ్ల వయస్సు కలిగిన పని చేసే లేదా వర్కింగ్ క్లాస్ జనాభా 78 శాతం అనగా 6.4 బిలియన్లు ఉన్నారు. నేడు భారత జనాభా 1.46 బిలియన్లు ఉన్నది. ఇందులో 15 నుంచి 29 ఏండ్ల యువత జనాభా 40 శాతం వరకు ఉన్నది. మన దేశంలో 15 నుంచి 64 ఏండ్ల వయస్సు కలిగిన పని చేసే లేదా వర్కింగ్ క్లాస్ జనాభా 96.1 కోట్లు (లేదా 0.961 బిలియన్లు), అనగా 68 శాతం వరకు ఉన్నది. ఇండియాలో 15 ఏండ్ల లోపు జనాభా 24 శాతం, 64 ఏండ్లు దాటిన వారి జనాభా 7 శాతం వరకు ఉన్నది. ఇతర దేశాలతో పోల్చితే భారత జనాభా సగటు వయస్సు చాలా తక్కువగా 28.8 ఏండ్లు మాత్రమే ఉన్నది. జపాన్ ప్రజల సగటు వయస్సు 49.9 ఏండ్లు ఉన్నది. అందువల్లనే ఇండియాను యువ భారత్ అని, జపాన్‌ను ఓల్ జపాన్ అని పిలుస్తున్నాం. యువత జనాభా అధికంగా ఉండడం వల్ల రాబోయే రోజుల్లో విశ్వ దేశాల్లో భారత్ ముందుండా తన సత్తాను గట్టిగా చాటుకోనున్నది. యువత అధికంగా ఉండడంతో పాటు ఆ యువత నైపుణ్య విద్యను పొందింతే భారత భవిత ఉజ్వలంగా ఉండనుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. అధిక యువ జనాభా కలిగిన యువ భారతాన్ని పలు సవాళ్లు కూడా వెంటాడుతున్నాయి. నేడు పరిశ్రమ ఆశిస్తున్న నైపుణ్యాలకు, నేటి మన యువత కలిగి ఉన్న నైపుణ్యాలకు మధ్య వ్యత్యాసం లేదా గ్యాప్ అధికంగా ఉండడంతో మన యువ శక్తి దేశాభివృద్ధికి అంతగా వినియోగపడడం లేదు. యువతలో అవసర నైపుణ్యాలు కొరవడితే నిరుద్యోగం పెరగడం, తక్కువ స్థాయి ఉద్యోగాలు చేయడం లాంటి ప్రతికూల ఫలితాలు వెక్కిరిస్తున్నాయి. తగిన నైపుణ్యాలు లేని యువతతో నిరుద్యోగ సమస్యలు పెరిగి సమ్మిళిత ఆర్థిక అభివృద్ధి, సమానత్వ భావనలు పలుచబడతాయి. పౌర సమాజ సుస్థిరాభివృద్ధికి, ఆరోగ్యకర సమాజ స్థాపనకు నైపుణ్య యువత మాత్రమే పునాది అవుతారు. బహుళ జాతి కంపెనీలు (ఎంఎన్‌సిలు) లేదా పరిశ్రమలు కోరుతున్న నైపుణ్యాలను నేటి విద్యాలయాలు బోధించాలి. తగిన శిక్షణనివ్వాలి. నేడు ప్రపంచం 4వ పారిశ్రామిక విప్లవం సాకారం కావడానికి ఎఐ, సాంకేతిక, వృత్తి విద్య మరియు శిక్షణ రంగాలు నడుం బిగిస్తే నేటి యువత రేపటి పరిశ్రమలో పనిచేయడానికి సిద్ధం అవుతారు. నేడు ఏఐ రంగం ప్రపంచాన్ని శాసిస్తున్నది. మన జీవితాలు, లెర్నింగ్, చేసే పనులను ఏఐ నిర్ణయించనున్నది. పరిశ్రమ కోరుకున్న నైపుణ్యాల్లో మాత్రమే మన యువతను సదా సిద్ధం చేయాలి. నైపుణ్య యువతతో సమాజ శాంతి, సమ్మిళిత సుస్థిరాభివృద్ధి సుసాధ్యం అవుతాయని నేటి విద్యాలయాలు, ప్రభుత్వాలు, యువత, పౌర సమాజం, పాలసీ తయారు చేసే వారు గట్టిగా నమ్మాల్సిన అగత్యం ఏర్పడింది. ఉత్తమ వృత్తి శిక్షణ, ఏఐ నైపుణ్యాల్లో వృద్ధి, డిజిటల్ సాధికారత వంటి అంశాల్లో యువత దృష్టి పెట్టాలి. మార్కెట్ అవసరాలకు అనుగుణంగా మన చదువులు కొనసాగాలి. ఉత్తమ శ్రేణి బోధనలు, అవసర మౌళిక వసతులు, నైపుణ్యాల వృద్ధికి తగిన నిధులను వెచ్చించడం, నాణ్యమైన విద్యా బోధనలు నేటి తక్షణ కర్తవ్యం అని మరువరాదు. నేటి యువత నాణ్యమైన నైపుణ్య విద్యను పొందితే మన యువశక్తి దేశానికి వరంగా మారుతుంది. యువతలో నైపుణ్యాలు కొరవడితే యువ శక్తి శాపంగా మారి, అశాంతికి ఆజ్యం పోస్తుంది. మన యువతను నైపుణ్య శక్తిగా మార్చుదాం, అగ్ర రాజ్యాల సరసన సగర్వంగా నిలబడదాం.

## బాల మేధావి సుబొర్నో ఇసాక్

యూత్ ఐకాన్స్

ఎంతో మంది యువతీయువకులు దేశ కీర్తిప్రతిష లను ఇనుమడింపచేశారు. చిన్న వయసులోనే అత్యున్నత శిఖరాలను అధిరోహించారు. యువతకు మార్గదర్శకులుగా నిలిచారు. అలాంటి అద్వితీయ ప్రతిభావంతుల గురించి క్లుప్తంగా తెలుసుకుందాం..



పువ్వు పుట్టగానే పరిమళిస్తుందని అంటారు. ఈ విషయం అమెరికాలో స్థిరపడిన, ఇండియన్–బంగ్లాదేశ్ మూలాలగల కుటుంబం నుంచి వచ్చిన సుబోర్నో ఇసాక్ బారికి సరిగ్గా సరిపోతుంది. 2012 ఏప్రిల్ 9న న్యూయార్క్‌లో జన్మించిన అతను అసాధారణ ప్రతిభగల బాలుడు (చైల్డ్ ప్రొడిజీ)గా పేరు తెచ్చుకున్నాడు. అమెరికాలోగాక, ఆసియా, ఐరోపా దేశాల్లోనూ అతని పేరు మారుమోగుతున్నది. కేవలం 2 సంవత్సరాల వయస్సులోనే అతను పీరియాడిక్ టేబుల్స, గణిత, భౌతిక శాస్త్రంలోని కఠినమైన ప్రశ్నలకు సమాధానాలు చెప్పేవాడు. 4 సంవత్సరాల వయస్సులో అమెరికా అధ్యక్షుడు బరాక్ ఒబామా నుంచి ప్రశంసా పత్రం లభించిదంటే, అతని ప్రతిభ ఏ స్థాయిదో ఊహించడం కష్టం కాదు. 6 సంవత్సరాల వయసులో అతను అత్యంత ప్రతిష్టాత్మకైన హార్వర్డ్ యూనివర్శిటీ ప్రొఫెసర్ల నుంచి గణితపరమైన సమస్యలను సులభంగా పరిష్కరించగల ప్రతిభావంతుడిగా ప్రశంసలు పొందాడు. న్యూయార్క్ యూనివర్శిటీలో అతను 2024లో అతను గణిత, ఫిజిక్స్‌లో ఫుల్ స్కాలర్‌షిప్‌తో చేరాడు. 12 సంవత్సరాల వయస్సులో ఈ విధంగా ఫెలోషిప్ దక్కించుకున్న మొదటి బాలుడిగా చరిత్ర సృష్టించాడు. తన 7వ ఏట ముంబాయి యూనివర్సిటీ, రూయా కాలేజీ, ఇతర ఆషియా విద్యాసంస్థల్లో గెస్ట్ లెక్చరర్‌గా శాస్త్రీయ ఉపన్యాసాలు ఇచ్చాడు. అత్యంత పిన్న వయస్కుడైన ప్రొఫెసర్‌గా కీర్తిగడించాడు. విద్యార్థులకు గణితం, సైన్స్ బోధించాడు. అతి చిన్న వయస్సులోనే అసాధారణ తెలివితో, అందరినీ ఆశ్చర్యానికి గురి చేయడమే కాదు, విద్యార్థులు అడిగే ఎన్నో ప్రశ్నలకు సరైన సమాధానాలు ఇచ్చేవాడు. చిన్న వయసులోనే ఎస్ఎటి, ఎసిటి, ఎఎంసి 12 ఎ వంటి అమెరికన్ పరీక్షల్లో మెరుగైన స్కోర్లు సాధించాడు. 158+ ఐక్యూతో అత్యంత మేధావుల జాబితాలో చోటు దక్కిచుకున్నాడు. 'ది లవ్', 'ఎటర్నల్' అనే పుస్తకాలు రచించాడు. సమష్టి తత్వం, ప్రేమతత్వాలను ప్రచారం చేస్తున్నాడు. అతనిని డాక్టర్ కైలాష్ సత్యార్థి 'అంతర్జాతీయ బాల మేధావి' అవార్డుకు ఎంపిక చేశారు. నేర్చుకోవాలన్న తపన, పట్టుదల, కృషి, ఓటమికి భయపడకుండా ముందడుగు వేయడం వంటి లక్షణాలుగల ఇసాక్ పేరు ఇప్పుడు ప్రపంచ వ్యాప్తంగా మారుమోగుతున్నది. ప్రతిభకు వయసుతో సంబంధం లేదని అతను తన అసాధారణ ప్రతిభ, అనితర సాధ్యమైన ప్రస్థానంతో నిరూపిస్తున్నాడు.

## త్వరలోనే సమస్యలు పరిష్కారం
### ఎఐటియుసి ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ వెల్లడి



ప్రజాపక్షం/పెద్దపల్లి : సింగరేణిలో పెండింగ్ లో ఉన్న డిపెండెంట్‌లకు ఉద్యోగ ఆర్డర్లు త్వరలో ఇస్తామనిసిఅండ్ఎండి బలరాం నాయక్ ఒప్పుకోవడం జరిగిందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ తెలిపారు.సోమవారం హైదరాబాద్ లోని సింగరేణిభవన్‌లో సి అండ్ ఎండి కి వివిధ సమస్యల పై వినతి పత్రం ఇచ్చిన అనంతరం ఆయన మాట్లాడుతూ సింగరేణి లో అనారోగ్యం తో బాధపడుతున్న కార్మికుల కు మెడికల్ బోర్డు ను వెంటనే ఏర్పాటు చేసేందుకు తగు చర్యలు తీసుకుంటామని సి అండ్ ఎండి తెలిపారని ఆయన పేర్కొన్నారు. కొత్తగూడెం రీజియన్ పరిధిలోని వి.కె కోల్ మైన్ ను పర్మినెంట్ కార్మికుల తో నడపాలని సి అండ్ ఎండి కి వినతి పత్రం ఇవ్వడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఎల్లందు ఏరియా లోని జే.క.ఓ.సి ని ఎక్స్టెన్షన్ ను చేస్తామని, గోలేటి ఓ.సి ని త్వరలో ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామని సి అండ్ ఎండి హామీ ఇచ్చారని ఆయన అన్నారు. అదేవిధంగా సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ లో 800 మెగా వాట్ల తో నూతన విద్యుత్ ప్లాంట్ ను త్వరలోనే శంక్ స్థాపన చేయడానికి చర్యలు తీసుకుంటామని సి అండ్ ఎండి హామీ ఇచ్చారని ఆయన పేర్కొన్నారు. ఏఐటియుసి అదనపు ప్రధాన కార్యదర్శి మిర్యాల రంగయ్య, ఉప ప్రధాన కార్యదర్శులు వై.వి.రావు, కే.సారయ్య, మడ్డి ఎల్లా గౌడ్, నాయకులు రంగు శ్రీను తదితరులు ఉన్నారు.

## మతతత్వ బీజాలు నాటే విధానాలు మానుకోవాలి
### ఎఐఎస్ఎఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి వరక అజిత్




ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం : కేంద్రంలోని నేరంద్రమోడి ప్రభుత్వం పిఎం శ్రీ పేరుతో నూతన విద్యావిధానాన్ని (నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ (ఎన్ఇపి))అమలు చేయడం సరైంది కాదనీ, కాషాయం పార్టీ విద్యార్థుల్లో కూడా మతతత్వాన్ని నింపేందుకు కుట్రలు చేస్తోందని, వెంటనే ఎన్ఇపి విధానాన్ని రద్దు చేయాలని ఎఐఎస్ఎఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి వరక అజిత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు జిల్లా కేంద్రంలో నిరసన కార్యక్రమాన్ని చేపటాటరు. అజిత్ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా 2022–23 నుండి 2026–27 ఐదేళ్ల కాలంలో దేశవ్యాప్తంగా పిఎంశ్రీ సుమారుగా 14500 పాఠశాలలను నెలకొల్పాలని ప్రాథమిక విద్య నూతన విధానం ద్వారా మతతత్వ బోధనలు చేయాలని తలపెట్టారని మండిపడ్డారు. తెలంగాణ ప్రభుత్వం దీనిని పునరాలోచన చేయాలని అన్నా రు. దేశవ్యాప్తంగా విద్యావేత్తలు, ప్రగతిశీల మేధావి వర్గం కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన విద్యావిధానం సరైంది కాదని చెబుతున్నారని, దీనిని రద్దు చేయాలని తొలినాళ్ల నుండి ఏఐఎస్ఎఫ్ పోరాటాలు నిర్వహిస్తుందని గుర్తు చేశారు. ఇప్పటికైనా కేంద్ర ఎన్ఇపిని రద్దు చేయకుంటే దేశవ్యాప్త ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.జిల్లా సహాయ కార్యదర్శి మాణిక్యాల వినయ్, ఉపాధ్యక్షులు కొరిమి సంజయ్, నాయకులు మహూబి, మానస నాయకులు రాహుల్, మన్విత, వసంత తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ సీనియర్ నాయకులు బాగం కేశవులు మృతి

### నివాళులర్పించిన కూనంనేని, బాగం, సాబీర్‌పాషా తదితరులు







ప్రజాపక్షం/ ఖమ్మం : సిపిఐ సీనియర్ నాయకులు, ఉమ్మడి ఖమ్మం జిల్లా రైతు సంఘం నాయకులు బాగం కేశవులు (83) సోమవారం మృతి చెందారు. సుజాతనగర్ మండలం అంజనాపురం గ్రామానికి చెందిన కేశవులు సిపిఐలో చురుకైన నాయకునిగా పని చేశారు. పలు ఉద్యమాలకు ఆయన నాయకత్వం వహించారు. కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. కేశవులుకు భార్య, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. కేశవులు మృతి వార్త తెలిసిన వెంటనే సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్‌కె సాబీర్ పాషా, పలువురు సిపిఐ నాయకులు కేశవులు మృతదేహంపై అరుణ పతాకాన్ని ఉంచి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ సిపిఐ సీనియర్ నాయకులు రజబ్ అలీ, గురుప్రసాద్ వంటి వారితో కలిసి కేశవులు పని చేశారని ఆయన మృతి రైతాంగ ఉద్యమాలకు తీరని లోటన్నారు. ఆయన ఆశయ సాధనకు పునరంకితం కావడమే మనం ఆయనకు ఇచ్చే సరైన నివాళి అని ఈ సందర్భంగా కూనంనేని తెలిపారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. నివాళులర్పించిన వారిలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కొండపర్తి గోవిందరావు, భద్రాద్రి కొత్తగూ డెం జిల్లా నాయకులు సలిగంటి శ్రీనివాస్, చంద్ర నరేంద్రకుమార్, కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళి, భూక్యా దస్రు, జిల్లా సమితి సభ్యులు కె.హన్మంతరావు, జక్కుల రాములు, ధర్మారావు, సిహెచ్ వెంకటేశ్వరరావు, పి.వెంకటేశ్వరరావు, నాగా సీతారాములు, మండే వీరహన్మంతరావు, కోనేరు సత్యనారాయణ, మనోహర్, తాళ్లూరి ధర్మారావు, బాగం శేషభూషణం, జి. సత్యనారాయణ, తాళ్లూరి పాపారావు, ప్రముఖ వైద్యులు నాగరాజు, రమేష్ బాబు ఉన్నారు.

## రూ.2 కోట్లు రామాలయ నిర్మాణ సాకర్యాలను విస్మరించిన బిఆర్ఎస్

### కిరాయి రూము లోనే ఆలయ రథం- వంట సామాగ్రి
### సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి.అజయ్‌సారథిరెడ్డి



ప్రజాపక్షం/మహబూబాబాద్ : మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో రామాలయం పునఃనిర్మాణానికి రూ.2కోట్లలో సుమారు 80లక్షల రూపాయలు ఇచ్చింది దాతలు, భక్తులే నని, అయినప్పటికీ కిరాయి రూము లోనే ఆలయ రథం, వంట సామాగ్రి ఉంటున్నాయని, అభివృద్ధి పనులకు నిధులు లేక నిర్వహణ చాలా ఇబ్బందిగా ఉందని, ఇఓ కార్యాలయం కు గది లేదని, నాటి నిర్ణయాలు అంతా గొప్పంగా ఉంచారని, భక్తులు, ప్రజలు సిపిఐ దృష్టికి తీసుకురావడంతో సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం సిపిఐ ప్రతినిధి బృందం రామాలయం ప్రాంగణాన్ని సందర్శించింది. అజయ్ సారధి రెడ్డి మాట్లాడుతూ రెండు కోట్లు రూపాయలు వెచ్చించి నిర్మించిన రామాలయం భక్తులకు సౌకర్యాల లేక ఇబ్బందుల్లో ఉందన్నారని, శ్రీ సీతారాములవారిని ఊరేగించే రథం పెట్టడానికి కూడా గదిలేక కిరాయి గదిలోనే ఉంచుతున్నారని ఆయన ఆరోపించారు. వంట సామాగ్రి మరియు ఇతర వస్తువులను కూడా కిరాయి గదుల్లోనే ఉంచుతున్నారన్నారు. నాడు టిఆర్ఎస్ పాలనలో ఆదాయం మార్గాలు వచ్చే షాపులను కూడా తీసివేసి రెండు కోట్లతో బిఆర్ఎస్ పాలకులు ఇష్టా రీతిన నిర్మించారని, అందులో రూ.1 కోటి 20 లక్షలు మాత్రమే నాడు మంజూరు చేయగా అందులో 80 లక్షల రూపాయలు దాతలు భక్తులు ఇచ్చినవే అన్నారు. దీంతో రామ మందిరంలో శ్రీరామనవమి ఉత్సవాలు, ఉగాది పంచాంగ శ్రవణం, బతుకమ్మ సంబురాలు వంటి కార్యక్రమాలు నిర్వహించడానికి నిధులు లేక ఇబ్బందులు పడుతున్నారన్నారని, కేవలం ప్రభుత్వము నుండి అయ్యగారి జీతభత్యాలు, స్వీపర్ జీతభత్యాలు మాత్రమే వస్తున్నాయన్నారు. నాటి బిఆర్ఎస్ ప్రజాప్రతినిధి ముందున్న డిఆర్డిఏ కార్యాలయం రామ మందిరానికి ఇప్పిస్తానని చెప్పి మాట తప్పి ఇప్పుడు ఆదాయ మార్గాలు లేకుండా వస్తువులు దాచుకోవడానికి రూములు లేకుండా చేశారన్నారు. కనీసం రామమందిరం ఈవోకు కార్యాలయం కూడా లేకపోవడం విచారకరమన్నారు. నూతనంగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక ఎమ్మెల్యే మురళి నాయక్, ఎంపీ బలరాం నాయక్, ఉమ్మడి జిల్లా దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, ప్రభుత్వం పరిశీలించి రామాలయం కు నిధులు కేటాయించి అభివృద్ధి మరియు సౌకర్యాలు మెరుగుపరచాలని అజయ్ సారధిరెడ్డి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పెరుగు కుమార్, రేశపల్లి నవీన్, చింతకుంట్ల వెంకన్న, వీరవెల్లి రవి ,చిదిరాల జ్ఞానేశ్వర్, గాదం శ్యాంప్రసాద్ యాదవ్, మంద శ్రీను, నక్క నాగార్జున, గెల్లు మురళి, కూరాకుల పాల్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలు అమలు చేయాలి

### డిహెచ్ పిఎస్ జిల్లా కార్యదర్శి రాసపల్లి భద్రయ్య
### అడిషనల్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేత



ప్రజాపక్షం/భూపాలపల్లి : కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని భూపాలపల్లి జిల్లా అడిషనల్ కలెక్టర్‌కి దళిత హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి, రాసపల్లి భద్రయ్య, జాతీయ సమితి సభ్యురాలు పొన్నగంటి లావణ్య మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం రెండు సంవత్సరాలు ఆరు గ్యారెంటీలు అమలు చేయకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, బెస్ట్ అవైలబుల్ స్కూల్ నిధులను వెంటనే విడుదల చేయాలని, ఇండస్ట్రియల్ సబ్సిడీ నిధులను అమలు చేయాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ 6 గ్యారంటీ లను అమలు చేస్తూ, మహిళలకు 2500 రూపాయలను కూడా ఇవ్వాలని, వృద్ధాప్య వితంతు పెన్షన్లు, 18 సంవత్సరాలు దాటిన యువతులకు ఎలక్ట్రికల్ స్కూటీల పథకాన్ని తప్పనిసరిగా అమలు చేయాలని తెలిపారు. లేని యెడల దళిత హక్కుల పోరాట సమితి తరపున పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బండారి తిరుపతి, నేరెళ్ల జోసఫ్, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.



# స్థానికం
REGIONAL NEWS
ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం

## అన్నదానానికి రూ.25వేలు విరాళం



ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ : శ్రీవిశాలక్ష్మి సమేత శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో అన్నదానానికి దేవభక్తిని కిషోర్‌బాబు విజయ దంపతులు రూ.25,516 విరాళంగా అందించారు. ప్రతి సోమవారం ఆలయంలో వెయ్యి మంది భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహిస్తు న్నారు. అందులో భాగంగా సోమవారం నిర్వహించిన అన్నదాన కార్యక్రమా నికి దేవభక్తిని కిషోర్ దంపతులు (శ్రీనివాస శబరి వైన్స్) రూ.25,516లను విరాళంగా అందించారు. అన్నదాన కార్యక్రమంలో భక్తులు భారీగా హాజర య్యారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్, కార్పొరేటర్ నాగండ్ల కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## ప్రశాంతంగా మద్యం షాపుల లాటరీ

### పోటీపడ్డ మహిళలు -సిండికేట్లకు ఊరట

ప్రజాపక్షం/ఖమ్మం : లాటరీ పద్దతి ద్వారా మద్యం షాపుల కేటాయింపు ప్రక్రియ సోమవారం ప్రశాంతంగా ప్రారంభమైంది. ఖమ్మంలోని సీక్వెల్ రిసార్ట్స్‌లో ఏ4 మద్యం షాపుల కేటాయింపు ప్రక్రియలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పాల్గొన్నారు. ఖమ్మం జిల్లాలో మహిళలు సైతం మద్యం వ్యాపారానికి పోటీ పడ్డారు. పెద్ద సంఖ్యలో మహిళలు లాటరీ ప్రక్రియ జరిగే సీక్వెల్‌కు హాజరు కాగా ఇందులో కొందరు మహిళలను అదృష్టం వరించి కొన్ని షాపులు దక్కడం గమనార్హం. మొత్తం 116 దుకాణాలకు గాను గౌడ కులస్తులకు 18, ఎస్సిలకు 14, ఎస్టీలకు ఎనిమిది రిజర్వు చేశారు. మొత్తం 4430 దరఖాస్తులు వచ్చాయి. 27వ నెంబర్ దుకాణానికి అత్యధికంగా 75 రాగా 73, 75 నెంబర్ కలిగిన దుకాణాలకు అతి తక్కువగా 24 దరఖాస్తులు వచ్చాయి. ప్రతి దుకాణానికి పారదర్శకంగా లాటరీ పద్దతి నిర్వహించారు. ఎవరికి ఎటువంటి అనుమానానికి తావులేకుండా పారదర్శకంగా జరిగింది. పెద్ద సంఖ్యలో దరఖాస్తు దారులు వారి మద్దతు దారులు హాజరు కావడంతో టోకెన్ కలిగిన వారిని మాత్రమే లోపలికి అనుమతించారు. లోపల ఎటువంటి ఇబ్బందులు లేకుండా వసతులు కల్పించారు. పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. సిండికేట్లకు కాస్త ఊరట లభించినట్లు సమాచారం. ఒక సిండికేట్ తరుపున 700 దరఖాస్తులు రెండు జిల్లాల్లో దుకాణాలకు వేయగా 19 దుకాణాలను దక్కించుకున్నట్లు సమాచారం. ఇంకో సిండికేట్ 118 దరఖాస్తులను వేయగా ఖమ్మం జిల్లాలో ఐదు దుకాణాలను దక్కించుకున్నారు. మరో సిండికేట్ 81 దరఖాస్తులు వేయగా ఒకటి కూడా దక్కకపోవడం శోచనీయం. ఒకట్రెండు దరఖాస్తులు వేసిన వారికి దుకాణాలు దక్కగా వారి నుంచి సిండికేట్ సభ్యులు దక్కించుకునేందుకు బేరసారాలకు దిగారు. దుకాణాలు దక్కించుకున్న వారి నుంచి ప్రభుత్వ నిబంధనల ప్రకారం లైసెన్స్ రుసుము చెల్లించిన తర్వాత ధృవీకరణ అందజేస్తున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ జి. జనార్ధన్‌రెడ్డి, ఎక్సైజ్ సూపరింటెండెంట్ జి. నాగేందర్ రెడ్డి, అధికారులు వేణుగోపాల్ రెడ్డి, తిరుపతి, సిఐ కృష్ణ, ఎక్సైజ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## ఎమ్మెల్యే జారే ఆదినారాయణ పర్యటన

ప్రజాపక్షం/అశ్వారావుపేట : అశ్వారావుపేట మండలంలో శాసనసభ్యుడు జారే ఆదినారాయణ సోమవారం విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ముందుగా ఎంపిడిఓ కార్యాలయంలో ఉపాధి హామీ కూలీలకు కొత్త పనిముట్లు అందచేశారు. కూలీలు కష్టంతో ఎక్కువ పని చేయగలిగేలా ఈ పనిముట్లు ఉపయోగపడతాయని తెలిపారు. కూలీల కష్టానికి విలువ ఇవ్వడం, వారికి సౌకర్యాలు కల్పించడం మా బాధ్యత అన్నారు. అనంతరం అశ్వారావుపేట బస్టాండ్ నుండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని వేలేరుపాడు మండల కేంద్రానికి కొత్త బస్సు సర్వీస్‌ను జెండా ఊపి ప్రారంభించారు. ప్రయాణీకులతో కలిసి బస్సులో ప్రయాణం చేశారు. ప్రజలకు రవాణా సౌకర్యం కోసం నియోజకవర్గ వ్యాప్తంగా అవసరం ఉన్నచోట ఇలాంటి సర్వీసులు మరిన్ని ప్రారంభిస్తామని తెలిపారు. మండల కేంద్రంలో కేశిబోయిన వీరాంజనేయులు రమాదేవి దంపతుల కుమార్తె చదరంగంలో నేషనల్ స్థాయికి ఎంపికైన నేపథ్యంలో విద్యార్థిని భవ్యశ్రీని ప్రత్యేకంగా అభినందించి, మరింత ఉన్నత స్థానాలకు చేరుకోవడానికి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. గుమ్మడివల్లి కొత్తూరు గ్రామంలో ఇటీవల ఐటిడిఏ పరిధిలో అశ్వారావుపేట నియోజకవర్గానికి అదనంగా కేటాయించిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆర్టీసి యాజమాన్యంతో పాటు తదితరులు పాల్గొన్నారు.



## అతిథి అధ్యాపకులను రెన్యూవల్ చేయాలి

### జిల్లా ఇంటర్మీడియట్ అధికారికి వినతి

ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ : అతిథి అధ్యాపకులను రెన్యువల్ చేసి, పెండింగ్ వేతనాలు చెల్లించాలని కోరుతూ జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవిబాబు కు అతిథి అధ్యాపకులు సోమవారం వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా అతిథి అధ్యాపకులు మోత్కూరి రామకృష్ణ మాట్లాడుతూ విద్యా సంవత్సరం ప్రారంభమై ఐదు నెలలు గడుస్తున్నా విద్యార్థులకు తరగతులు చెప్పడానికి అధ్యాపకులు లేరన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో డిస్టర్బ్ అయిన అతిథి అధ్యాపకులు రెన్యువల్ కోసం ఎదురు చూస్తున్నారని తెలిపారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం రెన్యువల్ చేసి పెండింగ్ వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత పదేళ్లుగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అతిథి అధ్యాపకులుగా పని చేస్తున్నామన్నారు. గతేడాది మార్చి 12న నూతనంగా నియమితులైన రెగ్యులర్ అధ్యాపకుల వల్ల 1256 మంది అతిథి అధ్యాపకులు డిస్టర్బ్ కాబడ్డారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం 1654 మంది అతిథి అధ్యాపకులను కొనసాగిస్తామని హామీ ఇచ్చారని కానీ 398 మందిని మాత్రమే కొనసాగిస్తూ ఉత్తర్వులు ఇవ్వడం జరిగిందన్నారు. ఖమ్మం జిల్లాలో 15 ఖాళీలు ఏర్పడ్డాయని అదేవిధంగా ప్రతి జిల్లాలోనూ ఏర్పడిన ఖాళీల ఆధారంగా 494 అతిథి అధ్యాపక పోస్టులు అవసరమన్నారు. అదేవిధంగా గత విద్యా సంవత్సరంలో నాలుగు నెలలకు సంబంధించిన వేతనాలను రాష్ట్ర ప్రభుత్వం చెల్లించకపోవడంతో అతిథి అధ్యాపకులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. అతిథి అధ్యాపకులను రెన్యువల్ చేసుకుని పెండింగ్ వేతనాలు చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అతిథి అధ్యాపకులు నాగేశ్వరరావు, వెంకటకృష్ణ, సంధ్య, ప్రమీల, సనా నక్షత్ తదితరులు పాల్గొన్నారు.

## బకాయిలు చెల్లించకుంటే ఆందోళనలు ఉధృతం

### పెన్షనర్ల మరణాలను ఆపండి

### ఎస్‌జిపిఎటి ధర్నాలో వక్తలు



ప్రజాపక్షం/ఖమ్మం : పెన్షనర్ల బకాయిలను సత్వరం చెల్లించకుంటే ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని ఎస్‌జిపిఎటి ఆధ్వర్యంలో జరిగిన పెన్షనర్ల ధర్నాలో పలువురు వక్తలు హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం పింఛన్‌దారుల పట్ల వివక్షాపూరిత వైఖరిని అవలంభిస్తుందని ఆర్థిక ఇబ్బందులకు గురిచేసి వారి మరణాలకు కారణమవుతుందని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం (ఎస్‌జిపిఎటి) పిలుపు మేరకు ఖమ్మం జిల్లా శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద ధర్నాచౌక్‌లో పెన్షనర్లు ధర్నాను నిర్వహించారు. జిల్లా నలుమూలల నుండి పెద్ద సంఖ్యలో పెన్షనర్లు తరలి రాగా ధర్నాను ఎస్‌జిపిఎటి రాష్ట్ర కార్యదర్శి మేరీ ఏసుపాదం ప్రారంభించారు. జిల్లా అధ్యక్షుడు పరిశ పుల్లయ్య అధ్యక్షతన జరిగిన ధర్నా సభలో పెన్షనర్ల సంఘాల నేతలు ఉపాధ్యాయ, ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీల నేతలు మాట్లాడుతూ పెన్షనర్ల బకాయిలు చెల్లింపులో ప్రభుత్వ విధానం సరిగ్గా లేదన్నారు. దాదాపు 18 మాసాలుగా ఉద్యోగ విరమణ చేసిన ఏ ఒక్కరికి ఉద్యోగ విరమణ బకాయిలు చెల్లించలేదంటే పరిస్థితి ఏవిధంగా ఉందో అర్థం చేసుకోవచ్చునన్నారు. ఉద్యోగ విరమణ బకాయిలు రాక ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని, రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటికే పలువురు పెన్షనర్లు తనువు చలించారని తెలిపారు. ఉద్యోగ విరమణ తర్వాత వచ్చిన డబ్బుకు సంబంధించి పలు ప్రణాళికలు ఉంటాయని వారి ఆశలు, ఆలోచనలపై ప్రభుత్వం నీళ్లు చల్లటమే కాకుండా ఇబ్బందులు పెడుతుందన్నారు. ఉద్యోగులు దాచుకున్న సొమ్మును సైతం ప్రభుత్వాలు వాడుకుంటున్నాయని ఆరోపించారు. పోరాడితే తప్ప సమస్యలు పరిష్కారం కావని, బహుముఖ పోరాటాలకు పెన్షనర్లు సిద్ధం కావాలని వక్తలు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో గుర్రాల శ్రీనివాసరావు, పెదమళ్ల సత్యనారాయణ, కె. శరత్‌బాబు, ఊడుగు వెంకటేశ్వర్లు, బోజడ్ల కృష్ణకుమారి, తాడి అంజలి, లక్ష్మి సుజాత, అన్నమ్మ, రాధాకృష్ణ మూర్తి, ప్రసాదరావు, నాగప్రసాద్, కృష్ణారావు, సుధాకర్, రామనాథం, పుల్లయ్య, సుధాకర్, ఎండి హుస్సేన్, వెంకటప్పారావు, ఆళ్ల రామారావు, దుగ్గినేని శ్రీనివాసరావు, సిపిఐ నాయకులు తాటి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



## దరఖాస్తులు సత్వరమే పరిష్కరించాలి

### ప్రజావాణిలో అర్జీలను స్వీకరించిన అదనపు కలెక్టర్లు

ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ : ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా.పి.శ్రీజ జిల్లా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు డా.పి.శ్రీజ, పి.శ్రీనివాసరెడ్డి లు ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామస్తులు తమ గ్రామంలో డబుల్ బెడ్‌రూం ఇండ్ల లబ్దిదారుల ఎంపిక సరిగ్గా జరగలేదని దీనిపై విచారించి నిరుపేదలకు ఇండ్లు ఇప్పించాలని దరఖాస్తు చేశారు. బోనకల్ మండలం గోవిందాపురం గ్రామానికి చెందిన విశ్వేశ్వరరావు సర్వే నెం. 17 స్థలం నెం.42లో ఐదు సెంట్ల నివాస స్థలం 1991లో ప్రభుత్వం తన తండ్రి బాలయ్యకు మంజూరు చేసిందని దీనిని ఇస్రం కుటుంబరావు అనే వ్యక్తి పంచాయతీ రికార్డులో అక్రమంగా ఎక్కించుకుని ఆక్రమించుకున్నాడని తన తండ్రి స్థలం తనకు ఇప్పించాలని దరఖాస్తు చేశారు. సింగరేణి మండలం మాణిక్యారం ప్రాంతానికి చెందిన కొత్తూరు వీరమ్మ స్వాతంత్ర్య సమరయోధుడైన తన భర్త కృష్ణమూర్తి కొంత కాలం క్రితం మృతి చెందాడని తనకు ఇల్లు లేక ఇబ్బందులు పడుతున్నానని ఖమ్మంలో ఇంటి స్థలం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేశారు. ఆయా దరఖాస్తులను పరిశీలించిన అదనపు కలెక్టర్లు సత్వరమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌వో ఎ.పద్మశ్రీ, డిఆర్‌డివో సన్యాసయ్య, కలెక్టరేట్ ఏవో శ్రీనివాసరావు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం నగరానికి మంచినీటి శాశ్వత పరిష్కారం

### రూ.200 కోట్లు మంజూరు చేసిన ప్రభుత్వం



ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ : అపర భగీరథుడు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కృషి ఫలించింది. ఖమ్మం నగర ప్రజలు ఎదుర్కొంటున్న మంచినీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని ఆయన సంకల్పానికి అడుగులు పడ్డాయి. ఖమ్మం నగరానికి సురక్షితమైన తాగునీటిని అందించేందుకు శాశ్వత పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.200 కోట్లు నిధులను విడుదల చేసింది. పెరుగుతున్న జనాభా అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఖమ్మం నగరానికి అత్యాధునిక నీటి సరఫరా వ్యవస్థను రూపొందించనున్నారు. మున్నేరు, పాలేరు నుంచి నగరానికి ఏడాది పాటు నిరంతరం మంచినీటిని అందించేలా ప్రణాళికలు రూపొందించారు. మున్నేరు నది నుంచి ఎనిమిది నెలల పాటు నీటి సరఫరా జరుగుతుండగా వేసవిలో పాలేరు జలాశయం నుంచి నీరు అందించేలా మంత్రి తుమ్మల చర్యలు చేపట్టారు. ఈవిధంగా రెండు వనరుల ఆధారంగా ఖమ్మం నగరానికి సురక్షితమైన నీటి సరఫరా జరిగేలా ప్రణాళికలు చేశారు. గతంలో ఖమ్మం నగరంలోని త్రీటౌన్ ప్రాంతానికి దానవాయి గూడెం ఫిల్టర్ బెడ్ ద్వారా నీటి సరఫరా నిర్వహించేవారు. ఇప్పుడు ఆ వ్యవస్థను మరింత విస్తరించి ఆధునిక సౌకర్యాలతో అప్‌గ్రేడ్ చేయనున్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావులకు నగర ప్రజలు కృతజ్ఞతలు తెలిపి హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## అర్హులైన గిరిజనులకే సంక్షేమ ఫలాలు

### ఐటిడిఎ పిఒ రాహుల్

ప్రజాపక్షం/భద్రాచలం : అర్హులైన గిరిజనులకు సంక్షేమ ఫలాలు అందిస్తామని ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ అన్నారు. సోమవారం ఐటిడిఎ ఆవరణలో నిర్వహించిన గిరిజన దర్బారులో వివిధ ఆదివాసీ గ్రామాల నుండి తరలివచ్చిన గిరిజనుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. వాటిని పరిశీలించిన పిఒ సమస్య పరిష్కారం నిమిత్తం సంబంధిత అధికారులకు బట్వాడా చేశారు. అనంతరం పిఒ మాట్లాడుతూ అర్హులైన ప్రతీ గిరిజన కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా కృషి చేస్తామని చెప్పారు. ప్రతీ దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి అర్హులకు విడతల వారీగా పథకాలు అందేలా అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ డిడి అశోక్, ఆర్‌సిఒ అరుణ కుమారి, ఇఇ మధుకర్, ఎఒ రాంబాబు, ఇన్‌చార్జ్ ఎస్ఒ భాస్కర్‌తో పాటు పలు శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## చాంబర్ ఎన్నికల్లో 37నామినేషన్‌లు దాఖలు

ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ : చాంబర్ ఆఫ్ కామర్స్ ఎన్నికల్లో భాగంగా తొలి రోజు 37 నామినేషన్లు దాఖలైనట్లు ఎన్నికల అధికారి పిబి శ్రీరాములు తెలిపారు. చాంబర్ ఆఫ్ కామర్స్ ఎన్నికలకు సంబంధించి సోమవారం సహాయ కార్యదర్శి పదవికి ఒకటి, కోశాధ్యక్షులు పదవికి ఒకటి, సెంట్రల్ ఇసికి ఒకటి, అగ్రికల్చర్ మోటార్ శాఖకు మూడు, మిర్చి శాఖకు నాలుగు, ఎగుమతి శాఖకు మూడు, దిగుమతి శాఖకు 24 మొత్తం 37 నామినేషన్లు దాఖలైనట్లు ఎన్నికల అధికారి తెలిపారు. నామినేషన్ల స్వీకరణ బుధవారంతో ముగియనుంది. చాంబర్ ఆఫ్ అధ్యక్షులు చిన్ని కృష్ణారావు, ప్రధాన కార్యదర్శి మెంతుల శ్రీశైలం, ఉపాధ్యక్షులు సోమ నర్సింహారావు, సహాయ కార్యదర్శి మన్నెం కృష్ణయ్య, కోశాధ్యక్షులు తల్లాడ రమేష్ పాల్గొన్నారు.



## ఫ్లవర్ మర్చంట్ యూనియన్ ఆఫీస్ ప్రారంభం

ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ : ఖమ్మం టౌన్ ఫ్లవర్ మర్చంట్ యూనియన్‌ను ప్రారంభించారు. భక్త రామదాసు కళాక్షేత్రం ఏరియాలో సోమవారం వివిధ ప్రాంతాల్లో పూలు అమ్ముకునే ఖమ్మం టౌన్ ఫ్లవర్ మర్చంట్ యూనియన్ కార్యాలయాన్ని గౌరవ సలహాదారులు షేక్ మహ్మద్, యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు షేక్ మోహిన్, షేక్ ఖాజా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖమ్మం నగరంలో వివిధ ప్రాంతాల్లో సుమారు 300 మంది రకరకాల పూల వ్యాపారం చేసుకుంటూ జీవిస్తున్నారన్నారు. పూల వ్యాపారుల సమస్య పరిష్కారానికి యూనియన్ ఆధ్వర్యంలో కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్. శ్రీను, షేక్ సర్దార్, ఉపాధ్యక్షులు ఎం. రామకృష్ణ, సహాయ కార్యదర్శి ఆర్. వెంకన్న, కోశాధికారి షేక్ శబాష్ అహ్మద్, కన్వీనర్ మహ్మద్ ముజాహిద్, కో కన్వీనర్ సురేందర్, సిపిఐ డివిజన్ కార్యదర్శి, యూనియన్ ఇంచార్జి డి.శేఖర్‌నాయక్, రంజాన్ అలీ, ఇస్మాయిల్, శివ, మహబూబ్, జాని, కృష్ణవేణి, లాల్‌బీ, ముంతాజ్, రజిత పాల్గొన్నారు.

## మరింత విస్తృతంగా ప్రజలకు సేవలు

### జోనల్ ఆఫీస్‌ను ప్రారంభించిన మేయర్





ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ : ప్రజలకు మరింత విస్తృతంగా సేవలు అందించేందుకు జోనల్ ఆఫీస్‌ను ఏర్పాటు చేసినట్లు ఖమ్మం కార్పోరేషన్ మేయర్ పునుకొల్లు నీరజ తెలిపారు. ఖమ్మం నగరంలోని 32వ డివిజన్ జమలాపురం కేశవరావు పార్కులో ఏర్పాటు చేసిన కొత్త జోనల్ ఆఫీస్‌ను సోమవారం మేయర్ పునుకొల్లు నీరజ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలకు మరింత సులభంగా మున్సిపల్ సేవలను అందించేందుకు జోనల్ ఆఫీస్‌ను ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు. పౌర సమస్యలను స్థానిక స్థాయిలోనే పరిష్కరించేందుకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. నగరాభివృద్ధితో పాటు ప్రజలకు మెరుగైన సేవలను అందించేందుకు ఖమ్మం కార్పోరేషన్ సంస్థ మరిన్ని కార్యక్రమాలు చేపడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో సహయ కమిషనర్ అనిల్‌కుమార్, కార్పొరేటర్ దోన్‌వాన్ సరస్వతి, ఈఈ కృష్ణలాల్, డిఈ శ్రీనివాసులు, హార్టికల్చర్ ఆఫీసర్ రాధిక, ఏఈలు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

**జోనల్ ఆఫీస్‌ను సందర్శించిన కమిషనర్ :** ఖమ్మం కార్పోరేషన్ పరిధిలోని 32వ డివిజన్ జమలాపురం కేశవరావు పార్కులో ఏర్పాటు చేసిన నూతన జోనల్ ఆఫీస్‌ను ఖమ్మం మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య సందర్శించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజలకు వేగవంతమైన సేవలు అందించేందుకు జోనల్ ఆఫీస్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజల పట్ల సిబ్బంది మర్యాదపూర్వకంగా వ్యవహరించాలన్నారు. సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపేవిధంగా వ్యవస్థను బలోపేతం చేస్తున్నామన్నారు. జోనల్ ఆఫీస్ పరిధిలో శానిటేషన్, రోడ్ల మరమ్మతులు, లైటింగ్ వంటి అంశాలపై నిరంతరం పర్యవేక్షించాలన్నారు. ప్రతి ఫిర్యాదుపై వేగంగా స్పందించాలని సూచించారు.

## పంట పొలాలకు దారిని ఏర్పాటు చేయండి

### ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ వినతిపత్రం అందించిన బ్రాహ్మణపల్లి రైతులు





ప్రజాపక్షం/వైరా : వైరా రిజర్వాయర్ కుడి కాల్వ ఒకటో నెంబర్ డిస్ట్రిబ్యూటర్ కింద పొలాలకు వెళ్లేందుకు దారి ఏర్పాటు చేయాలని వైరా శాసనసభ్యుడు మాలోతు రాందాస్‌నాయక్‌కి ఫణితి సైదులు ఆధ్వర్యంలో పలువురు రైతులు ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ వినతిపత్రం అందజేశారు. పలువురు రైతులు మాట్లాడుతూ ఒకటో నెంబర్ కాల్వ క్రింద 150 ఎకరాలు ఆయకట్టు ఉంది. బ్రాహ్మణపల్లి రైతులు తమ సొంత ఖర్చులతో దారి ఏర్పాటు చేసుకుంటున్నాము. గత 50 సంవత్సరాలు నుంచి దారి ఏర్పాటు చేయలేదు. కాల్వ కట్టనే దారిగా వాడుకోవడం వలన ఇబ్బందిగా వడ్లు గడ్డి తోలుకుంటున్నారు. దీనిని రెండు కిలోమీటర్ల రోడ్డు అవసరం ఉందని వివరించారు. ప్రతిరోజు వందలాది మంది రైతులు, కూలీలు రాకపోకలు జరుగుతున్నాయని రోడ్డును మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైరా మండల కాంగ్రెస్ నాయకులు ఫణితి సైదులు, వైరా మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చెరుకూరి చలపతిరావు, పోటు మధు, ఏలూరి ప్రభాకర్ రావు, తన్నీరు నాగేశ్వరరావు, సూర్యదేవర శ్రీధర్, ఏలూరు వెంకటేశ్వరరావుతో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

## సామాజిక తనిఖీ ఉపయోగకరంగా ఉండాలి



ప్రజాపక్షం/పాల్వంచ: సామాజిక తనిఖీ అనేది సిబ్బంది ఉత్సాహంగా పనిచేయటానికి, కూలీలకు ఉపయోగకరంగా ఉండాలని ఎంపిడిఒ కుదుముల విజయ భాస్కర్‌రెడ్డి అన్నారు. పాల్వంచ ఎంపిడిఒ కార్యాలయ సమావేశ మందిరంలో సోమవారం మండలంలో 2024, 25 సంవత్సరంలో ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టిన పనులకు సంభందించిన 17వ, విడత సామాజిక తనిఖీ సమన్వయ సమావేశం జరిగింది. ఈ సంధర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ పంటను కంచె కాపడినట్లు ఉపాధి హామీ పథకాన్ని సామాజిక తనిఖీ కాపాడుతుందన్నారు. పంచాయతీ రాజ్, అటవీశాఖల ద్వారా చేపట్టిన పనులు సామాజిక తనిఖీ జరుగుతుందన్నారు. మొత్తం 987 పనులు, వీటిలో వెజ్ కాంపోనెంట్ రూ. 9,88,20,627/లు, మెటీరియల్ కాంపోనెంట్ రూ.31,86, 436/లు మొత్తం 10,20,07, 063/లుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి శ్రీనివాసరావు,ఎస్ఆర్‌పిలు సుధాకర్, రాజశేఖర్, ఎంపిడిఓ చెన్నకేశవులు, ఎపిఒ పోరండ్ల రంగా, ఈసి పుల్లయ్య, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, డిఆర్‌పిలు, క్షేత్ర సాంకేతిక సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు 'ఆత్మ' కమిటీ పాలకమండలి అందుబాటులో ఉండాలి

### ఎమ్మెల్యే రాందాస్‌నాయక్

ప్రజాపక్షం/వైరా : వైరా నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్‌గా వైరా మండలం సిరిపురం గ్రామానికి చెందిన మత్తూరు వెంకటేశ్వరరావుతో పాటు నియోజకవర్గంలోని ఐదు మండలాలకు చెందిన 25 మంది డైరెక్టర్లు సోమవారం వైరా వ్యవసాయ మార్కెట్ నందు జరిగిన ప్రమాణస్వీకారం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైరా వ్యవసాయశాఖ ఏడిఏ తుమ్మలపల్లి కరుణశ్రీ ఆత్మ చైర్మన్‌గా మట్టూరు వెంకటేశ్వరరావు ప్రమాణస్వీకారం చేయించారు. అనంతరం 25 మంది డైరెక్టర్లను కూడా ప్రమాణస్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ బోళ్ళ గంగారావు, వ్యవసాయశాఖ కార్యదర్శి మంజుఖాన్, వ్యవసాయ అధికారి బాలాజితోపాటు కారేపల్లి, ఏన్కూరు వ్యవసాయ అధికారులు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, తెలంగాణ రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, పిసిసి కార్యదర్శి కట్ల రంగారావు, పిసిసి కార్యదర్శి నూతి సత్యనారాయణ, మాజీ మున్సిపాల్ చైర్మన్ సూతకాని జైపాల్, వైరా మండల, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు శీలం వెంకటనర్సిరెడ్డి,



## డిసెంబర్ 26న ఖమ్మంలో సిపిఐ శతజయంతి ముగింపు వేడుకలు

ప్రజాపక్షం/మణుగూరు : డిసెంబర్ 26న ఖమ్మంలో జరుగు 5లక్షల మంది తో జరుగు భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరుతూ సిపిఐ మణుగూరు పట్టణ కార్యదర్శి దుర్గ్యాల సుధాకర్ నాయకత్వం, మండల కార్యదర్శి జక్కుల రాజబాబు నాయకత్వ టీం, జిల్లా సమితి సభ్యులు జంగం మోహన్‌రావు టీం, మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి మున్నా లక్ష్మీ కుమారి టీం, జిల్లా సమితి సభ్యులు ఎడారి రమేష్ టీంలు కరపత్రాలు పంచుతూ విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. మొత్తం 5 టీమ్‌లుగా ఏర్పడి ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో ఎఐటియుసి మణుగూరు మండల అధ్యక్ష, కార్యదర్శులు గడ్డం వెంకటేశ్వర్లు, రాయల బిక్షం, సిపిఐ నాయకులు ఎస్‌కె.సర్వర్, మంగి వీరయ్య, తోట రమేష్, వేర్పుల నరేష్, అదెర్ల రాములు, బొజ్జ సదానందం, ఎస్డీ ఉమర్, శ్రీకాకుళం వీరమల్లు, ఈర్ల రామకోటి, రంజిత్, కన్నెబోయిన ప్రసాద్, నోముల రవి, పులిగల రమేష్, బాడిస సతీష్, కృష్ణ, రంగు ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## బిటిపిఎస్ గేటు ముందు మహాధర్నా

ప్రజాపక్షం/మణుగూరు : బిటిపిఎస్ గేటు ముందు నేడు ఉదయం గం. 10.00లకు జరగబోయే మహాధర్నాకు బిఆర్‌ఎస్ పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో తరలిరావాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్‌ఎస్ అధ్యక్షులు రేగా కాంతారావు పిలుపునిచ్చారు. తక్షణమే మనకు రావాల్సిన సిఎస్‌ఆర్, డిఎంఎఫ్‌టి నిధులను విడుదల చేసి, పాడైపోయిన రోడ్ల మరమ్మతులు చేయాలని కలెక్టర్‌ని కోరుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండలాల అధ్యక్షులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఈ మహాధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా రేగా కోరారు.



# స్థానికం

REGIONAL NEWS

వరంగల్, హన్మకొండ, జనగాం, భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్

## ఆత్మ కమిటీ చైర్మన్‌ను సన్మానించిన సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి



ప్రజాపక్షం/ములుగు:ములుగు డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్‌గా నియమితులై ములుగు డిఎల్ఆర్ ఫంక్షన్‌హాల్‌లో ప్రమాణ స్వీకారం చేస్తున్న కొండం రవీందర్ రెడ్డికి, డైరెక్టర్‌లుగా నియమితులైన గాలి సమ్మయ్యలకు సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జంపాల రవీందర్ సోమవారం వారికి అభినందనలు తెలిపి ఆత్మీయ సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు రాజు, నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీలో నాలుగేండ్ల బాలికపై అత్యాచారం

### అంగన్‌వాడీ టీచర్ కుమారుడే నిందితుడు

ప్రజాపక్షం/ఖానాపురం: ముక్కుపచ్చలారని నాలుగేండ్ల బాలికపై 16ఏళ్ల బాలుడు అత్యాచారానికి పాల్పడిన సంఘటన ఖానాపురం మండలంలో జరిగింది. అంగన్‌వాడీ టీచర్ కుమారుడే ఈ అఘాయిత్యానికి పాల్పడడం జరిగింది. బాధిత బాలిక తల్లి కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. తన కూతురు (4) ను అంగన్‌వాడీ బడికి పంపిస్తున్నట్లు తెలిపారు. స్థానికంగా తమ అమ్మమ్మ వద్ద తన కూతురిని ఉంచి నాలుగు రోజుల క్రితం హైదరాబాద్‌కు పని చూసుకోవడానికి వెళ్ళానని, ఈనెల 25 శనివారం ఎప్పటిలాగానే మా అమ్మ వద్ద ఉన్న తన కూతురిని అంగన్‌వాడీ టీచర్ అప్పగించిందని తెలిపారు. అరోజు అంగన్‌వాడీ టీచర్ లేని సమయంలో అంగన్ వాడీ టీచర్ కుమారుడు (16) గదిలో అడ్డుగా కట్టిన పరదా చాటుకు తీసుకెళ్ళి అత్యాచారానికి ఒడిగట్టినట్లు తెలిపింది. ఆ రోజున కడుపు నొప్పి అంటూ ఏడ్చుకుంటూ ఇంటికి వచ్చిన తన కూతురు విషయం తనకు పోన్ ద్వారా సమాచారం తెలపడంతో హైదరాబాద్ నుంచి రావడం జరిగిందని తెలిపింది. కూతురు పై జరిగిన అఘాయిత్య విషయం తెలపగానే పరిశీలించగా పొట్టబాగం, ప్రైవేటు బాగం గాయంతో వాపు వచ్చి ఉందని తెలిపారు. బాలిక భోజనం కూడా తినడం లేదని ,నొప్పి అంటూ వెక్కి వెక్కి ఏడుస్తూనే ఉందన్నారు. తమ కూతురుపై జరిగిన అఘాయిత్యంపై న్యాయం చేయాలని కోరింది. జరిగిన సంఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు బాలిక తల్లి తెలిపింది.

## టియుడబ్ల్యుజె ఘన విజయం


### గ్రేటర్ వరంగల్ ప్రెస్‌క్లబ్‌లో జర్నలిస్టుల సంబురాలు




ప్రజాపక్షం/హనుమకొండ : ఎంతో ప్రతిష్టాత్మకంగా, హోరా హోరీగా జరిగిన హైదరాబాద్ ప్రెస్ క్లబ్ కార్యవర్గ ఎన్నికల్లో టియుడబ్ల్యుజె మద్దతుతో పోటీ చేసిన ఫ్రెండ్స్ ప్యానెల్ అఖండ మెజారిటీతో ఘన విజయం సాధించింది. దీంతో హనుమకొండ బాలసముద్రంలోని గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు ఆధ్వర్యంలో సోమవారం టియుడబ్ల్యుజె (ఐజెయు) రాష్ట్ర, జిల్లా నాయకులు, ప్రెస్ క్లబ్ బాధ్యులు సంబురాలు జరుపుకున్నారు. ప్రెస్ క్లబ్ ఆవరణలో బాణాసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేసుకుని హైదరాబాద్ లో ఐజేయూ విజయం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా టియుడబ్ల్యుజె రాష్ట్ర ఉపాధ్యక్షులు గాడిపెల్లి మధు, రాష్ట్ర హౌసింగ్, వెల్ఫేర్ కన్వీనర్ వల్లాల వెంకటరమణ మాట్లాడుతూ హైదరాబాద్ ప్రెస్ క్లబ్ లో ఐజెయు ఘన విజయానికి ఎంతో కృషి చేసి ప్యానల్ ను గెలిపించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.ప్రెస్ అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి, టియుడబ్ల్యుజె రాష్ట్ర అధ్యక్ష,కార్యదర్శులు విరాహత్ అలీ,రామ్ నారాయణ నేతృత్వంలో విజయం సాధించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు, కార్యదర్శి బొల్లారపు సదయ్య, కోశాధికారి బోల్ల అమర్, టియుడబ్ల్యుజె రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంకనాల సంతోష్, పెండెం వేణుమాధవ్, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గడ్డం రాజిరెడ్డి, తోట సుధాకర్, ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షులు పివి. మదన్ మోహన్, గడ్డం కేశవమూర్తి, పిన్నా శివ కుమార్, యూనియన్ నాయకులు సిహెచ్ సోమ నర్సయ్య,కెంచ కుమారస్వామి, మాదం రజినీకుమార్, డాక్టర్ పొడిశెట్టి విష్ణు వర్ధన్, సాయిరాం, యాంసాని శ్రీనివాస్, మంచాల రాజు, ముదిగిరి ఓదెలు, అల్లె రామారావు, రామ్మోహన్, సంపతి ప్రభాకర్, తాండూరి గోపి పాల్గొన్నారు.

## చివరి గింజవరకూ ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది

### స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి



ప్రజాపక్షం/స్టేషన్ ఘన్‌పూర్: పత్తి కొనుగోళ్లలో రైతులకు అనుకూలంగా ఉండే పద్ధతులు పాటించాలని.. రైతులు మద్దతు పొందాలనే ఉద్దేశంతో ప్రభుత్వమే కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని మాజీ ఉపముఖ్యమంత్రి, స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. స్టేషన్ ఘన్‌పూర్ వ్యవసాయ మార్కెట్ పరిధిలో రాజవరం గారమంలోని సిరి కాటన్ ఇండస్ట్రీస్‌లో ఏర్పాటుచేసిన సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పత్తి కొనుగోలులో రైతులకు అనుకూలంగా ఉండే పద్ధతులనే పాటించాలని సీసీఐ అధికారులకు సూచించారు. అధికారులు రైతులకు అందుబాటులో ఉంటూ వారికి అండగా ఉండాలన్నారు. రైతులు ముందుగా కపాస్ కిసాన్ యాప్‌లో స్లాట్ బుక్ చేసుకొని పత్తిని కొనుగోలు కేంద్రానికి తీసుకరావాలన్నారు. 8 శాతం తేమ ఉండే విధంగా పత్తిని ఆరబెట్టుకొని తీసుకరావాలని అప్పుడే కనీస మద్దుతు ధర రూ. 8110 అందుతుందన్నారు. కొనుగోలు ఈ కార్యక్రమంలో కమిటీ ఛైర్ పర్సన్ లావణ్య శిరీష్‌రెడ్డి, ఆర్‌డిఒ, సిసిఐ అధికారులు, తహసీల్దారు, ఎంపిడిఒ, ఇతర అధికారులు, నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

## నిబద్ధతతో ప్రజా సమస్యలను పరిష్కరించాలి

### బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్

ప్రజాపక్షం/ఖిలా వరంగల్:అధికారులు నిబద్దతతో ప్రజాసమస్యలను పరిష్కరించాలని బల్దియా కమిషనర్ రాహత్ బాజ్ పాయ్ అన్నారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని పురస్కరించుకొని బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్‌హాల్‌లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో కమిషనర్ పాల్గొని ప్రజల నుండి వినతులు స్వీకరించి పరిష్కారార్థమై ఆయా విభాగాల ఉన్నతాధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా స్వీకరించిన ఫిర్యాదులు విభాగాల వారిగా టౌన్ ప్లానింగ్49, ఇంజనీరింగ్ 22, రెవెన్యూ12, హెల్త్, శానిటేషన్ 11, నీటి సరఫరా 3, హార్టికల్చర్1, మొత్తం98గా ఉన్నాయి. అదనపు కమిషనర్ చంద్రశేఖర్, ఎస్‌ఈ సత్యనారాయణ, సిఎంహెచ్ఓ డాక్టర్ రాజారెడ్డి, సిహెచ్ఓ రమేష్, డిఎఫ్ఓ శంకర్ లింగం, ఇన్‌చార్జి సిటీ ప్లానర్ రవీందర్, రాడేకర్ డిప్యూటీ కమిషనర్లు ప్రసన్నరాణి, సమ్మయ్య, ఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్, పన్నుల అధికారి రామకృష్ణపాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలు సద్వినియోగం చేసుకోవాలి

### పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి కొండా సురేఖ





ప్రజాపక్షం/ వరంగల్ : సిసిఐ కొనుగోలు కేం ద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మం త్రి కొండా సురేఖ అన్నారు. వరంగల్‌లోని ఏనుమాముల మార్కెట్ యార్డ్‌లో మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని సోమవారం మంత్రి కొండా సురేఖ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవె న్యూ అధికారి విజయలక్ష్మి , సిసిఐ జనరల్ మేనేజర్ మోహిత్ శర్మ, మార్కెటింగ్ శాఖ డిప్యూటీ డైరెక్టర్ పద్మావతి, జిల్లా మార్కెటింగ్ అధికారి సురేఖ, డిసిఓ నీరజ, కాటన్ కొనుగోలు అధికారి కృష్ణారెడ్డి, వరంగల్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, మార్కెటింగ్‌శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**సిసిరోడ్లకు శంకుస్థాపన**

వరంగల్ పరిధిలోని సిసిరోడ్లకు రాష్ట్ర దేవాదాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ సోమవారం శంకుస్థాపన చేశారు. బల్దియా పరిధి 12వ డివిజన్ దేశాయిపేటలో గల నెహ్రూ మెమోరియల్ స్కూల్ నుండి టౌన్‌షిప్ సమీపంలో కాకతీయ కెనాల్ వరకు బల్దియా జనరల్ ఫండ్ నిధులు రూ.50 లక్షల అంచనా వ్య యంతో నిర్మించనున్న సిసి రోడ్డు పనులకు, 13వ డివిజన్ పరిధిలోని గణేష్ నగర్ ప్రాంతంలో బ ల్దియా జనరల్ ఫండ్ నిధులు రూ.99 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న అంతర్గత సిసి రోడ్డు పనులు, ఎంహెచ్‌నగర్‌లో సిబిట్‌తో పాటు డివిజన్‌లో దెబ్బతిన్న రోడ్డు నిర్మాణ పనులు, శ్రీనివాస్ కాలనీలో నిర్మించ తలపెట్టిన యూ జీడి, సిసి రోడ్డు పనులు, గణేష్‌నగర్‌లో అంతర్గత, ఇతర లేన్ పనులు, సిసి రోడ్డు పనులతో పాటు 22వ డివిజన్ కొత్తవాడ ప్రాంతంలో బల్ది యా జనరల్ ఫండ్ నిధులు రూ.50 లక్షల అంచ నా వ్యయంతో అలంకృత బ్యూటీ పార్లర్ నుండి హాయ్ బ్యూటీ పార్లర్ వరకు, తోట మైదానం కౌ సర్ చికెన్ సెంటర్ నుండి మనీకర హోమ్ ఫుడ్ వరకు నిర్మించ తలపెట్టిన సిసి రోడ్లు, డ్రైన్ (ఇరువైపుల) నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమం లో నగర మేయర్ గుండు సుధారాణి, కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, కార్పొరేటర్లు కావేటి కవిత, సురేష్ జోషి, బస్వరాజు కుమార స్వామి, అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులుపాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను ప్రారంభించిన మంత్రి సీతక్క



ప్రజాపక్షం/ములుగు : ములుగు జిల్లా కేంద్రంలోని మాధరరావుపల్లిలో రూ.2కోట్ల 30లక్షల నిధులతో నిర్మించిన కస్తూర్బాగాంధీ బాలికా విద్యాలయం, తరగతి గదులు, ప్రయోగశాలలను రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమశాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణిలతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎడ్యుకేషన్ ఇంజనీర్ అరుణ్ కుమార్, డిఈఓ సిద్దార్థ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎఐటియుసి వెంకటాపూర్ మండల నూతన కమిటీ ఎన్నిక



ప్రజాపక్షం/వెంకటాపూర్ : మండలంలో సోమవారం బురిగిన ఎఐటియుసి మండల మహాసభలో 19మందితోని ఎఐటియుసి నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు బండి నరసయ్య ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగిందని అధ్యక్షులు రాజేంర్ తెలిపారు. వెంకటాపూర్ మండల అధ్యక్షులుగా కొక్కుల రాజేందర్, ప్రధాన కార్యదర్శిగా తోట సంపత్ ఉపాధ్యక్షులుగా కొలగాని నరసయ్య, సహాయ కార్యదర్శిగా, జనగాం శోభ, కోశాధికారిగా, గుర్రం మురళి, నీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

## ప్రశాంతంగా మద్యం షాపుల లక్కీ డ్రా

### టెండర్ రుసుం ద్వారా 50.91 కోట్ల ఆదాయం



ప్రజాపక్షం /జనగామ :మద్యం షాపుల లక్కీ డ్రా ప్రశాంతంగా ముగిసింది. జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బా ష షేక్ మొదటి నుండి చివరి షాపువరకు డ్రా తీసి షాపుల్ని ఎంపిక చేశారు. డిసిపి రాజమహేంద్రనాయక్‌తో పాటు ఎక్సైజ్ సూపరిండెంట్, ఎసిపి పండరీ చేతన్‌తో పాటు పలువురు పాల్గొన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మద్యం షాపుల లక్కీడ్రా జరిగింది. జనగామ జిల్లాలో 50 మద్యం షాపులు ఉండగా 1697 దరఖాస్తులు వచ్చాయి. ఈ నెల 18 వరకు 1588 దరఖాస్తులు రాగా నాలుగు రోజుల సమయం పెంచడంతో మరో 109 దరఖాస్తులు వచ్చాయి. వీటి ద్వారా ప్రభుత్వానికి 50.91 కోట్ల ఆదాయం చేకూరింది. సోమవారం డ్రా పద్ధతిలో షాపుల ఎంపిక హైదరాబాద్‌లోని ఓ వేడుకల మందిరంలో జరిగింది. జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాష షేక్ మొదటి షాపు లక్కి డ్రా తీసి ప్రారంభించారు. మధ్యాహ్నం వరకు 50 షాపుల లక్కిడ్రాలు తీశారు. లక్కి డ్రాలో అనేక మంది ఆశలు గల్లంతయ్యాయి. జనగామకు చెందిన 10 మంది యువకులు 2023లో తొమ్మిది షాపులకు టెండర్లు వేయగా ఒకటి డ్రాలో లభించింది. ఈ ఏడాది 99 లక్షలతో 33 షాపులకు టెండర్లు వేశారు. ఒక్కటి కూడా డ్రాలో లభించకపోవడంతో అసహానంతో పాటు తీవ్ర దిగ్భ్రాంతికి లోనైన పరిస్థితి. అదే విధంగా ఆర్‌కె గ్రూప్, శ్రీధర్ గ్రూప్, శ్రీనివాస్ గ్రూపు ఇలా పది ఇరవై మంది కలిసి వందల సంఖ్యలో టెండర్లు వేశారు. వారికి రెండు, మూడు షాపులు రావడంలో ఊపిరి పీల్చుకున్నారు. రాజకీయ నాయకుడిగా ఉన్న ఒక గ్రూపు 19 షాపులకు టెండర్లు వేయగా రెండు మద్యం షాపులు దక్కాయి. వారి ఆనందానికి అవదులు లేకుండా పోయింది. మరో రాజకీయ నాయకులు 50 షాపులకు టెండర్లు వేయగా రెండు షాపులు దక్కడంతో కుటుంబంతో సహా సంబరపడ్డాడు. ఇలా కొందరి ఆశలు గల్లంతు కాగా మరికొందరి ఆశలు చిగురించాయి. పాత టెండర్ దారులకు నవంబర్ చివరి వరకు అవకాశం ఉండగా డిసెంబర్ 1వ తేదీ నుండి కొత్త టెండర్‌దారులు తమ పరిధిలో షాపులు ఏర్పాటు చేసుకోనున్నారు.

## సోషలిస్టు వ్యవస్థ నిర్మాణమే కమ్యూనిస్టుల లక్ష్యం

### సిపిఐ హనుమకొండ మండల కార్యదర్శి ఎన్.ఎ. స్టాలిన్




ప్రజాపక్షం/హనుమకొండ / రామరం : దేశంలో పాలకవర్గాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజాస్వామిక ఉద్యమాలను తీవ్రతరం చేస్తూ సోషలిస్టు వ్యవస్థ నిర్మాణమే కమ్యూనిస్టుల లక్ష్యమని, బిసి రిజర్వేషన్లకు బిజెపి పార్టీనే ప్రధాన అడ్డంకని, పేదలు వేసుకున్న గుడిసెలకు ఇంటి పట్టాలిచ్చి ఇందిరమ్మ ఇండ్లు కట్టించాలని సిపిఐ హనుమకొండ మండల కార్యదర్శి ఎన్ ఎ స్టాలిన్ అన్నారు. సోమవారం రామారంలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో వేసుకున్న గుడిసెల కేంద్రం వద్ద సిపిఐ శాఖ సమితి సమావేశం సిపిఐ శాఖ సహాయ కార్యదర్శి పొక్కుల సదానందం అధ్యక్షతన జరుగగా ముఖ్య అతిథిగా సిపిఐ హనుమకొండ మండల కార్యదర్శి ఎన్ ఎ స్టాలిన్ హాజరై మాట్లాడుతూ మోదీ ప్రభుత్వం విభజన రాజకీయాలు చేస్తూ దేశాన్ని విడగొట్టే ప్రయత్నం చేస్తున్నదని, ప్రజా వ్యతిరేక చట్టాలు, కార్మిక వ్యతిరేక చట్టాలు, ముస్లిం మైనార్టీ వ్యతిరేక చట్టాలను తీసుకొస్తూ మత విద్వేషాలను సృష్టిస్తున్నదని అన్నారు. అదేవిధంగా బిసి రిజర్వేషన్లపై బిజెపి ద్వంద్వ వైఖరి అవలంభిస్తున్నదన్నదని దుయ్యబట్టారు. రాష్ట్ర శాసనసభలో ఏకగ్రీవంగా 42 శాతం రిజర్వేషన్లు బిసిలకు కల్పించాలని తీర్మానించి జిఒ తీసి బిల్లు ఆమోదించి రాష్ట్ర గవర్నర్ కు పంపిస్తే గవర్నర్ బిల్లు పెండింగ్‌లో పెట్టడం వెనుక బిజెపి కుట్ర దాగివుందని ఆరోపించారు. ఆ పార్టీకి చిత్తశుద్ధి ఉంటే వెంటనే బిసి రిజర్వేషన్ల బిల్లును పార్లమెంటులో 9వ షెడ్యూల్లో పెట్టి రాజ్యాంగ సవరణ చేసి మెజార్టీ సమాజమైన బిసిలు ప్రయోజనం పొందేటట్లు చట్ట సవరణ చేయాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. బిసిల పట్ల నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తున్న బిజెపికి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలు గుణపాఠం చెప్పాలన్నారు. బిసి రిజర్వేషన్లకు సిపిఐ సంపూర్ణ మద్దతు ఇస్తుందని, బిసిల రిజర్వేషన్లను అడ్డుకుంటున్న బిజెపిని నిలువరించే వామపక్షాలను బలోపేతం చేయాలని కోరారు. ఇండ్ల స్థలాల కోసం, పక్కా ఇండ్ల నిర్మాణం కోసం ఏండ్ల తరబడి పేదలు పోరాడుతూనే ఉన్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. స్వాతంత్రం వచ్చి దశాబ్దాలు గడుస్తున్నా పేదలు, బడుగు బలహీన వర్గాలు నివసించేందుకు స్థలం లేక, పక్కా ఇల్లు లేక, దుర్భర జీవితం గడుపుతున్నారని అన్నారు. అయినా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయలేని పరిస్థితి దాపురించిందని అన్నారు. పేదల కోసం పోరా టం చేసేది ఒక కమ్యూనిస్టులు మాత్రమేనని అన్నారు. సిపిఐ హనుమకొండ మండల సహాయ కార్యదర్శి దామెర సుదర్శన్, గ్రామ శాఖ కార్యదర్శి మోతె రమేష్, శాఖ సహాయ కార్యదర్శి పొక్కుల సదానందం, నాయకులు రాగల ప్రభాకర్, గోల్కొండ సారయ్య, వంకుడోతు రాజుకుమార్, సింగారపు ప్రేమ్ కుమార్, భోగం అనురాధ, పి. భాగ్య, పందిళ్ళ నరేష్, గజ్జెల మొగిలి, మేకల ఎల్లయ్య, మల్లికార్జున్, పి. రాజయ్య, తూర్పాటి అంజి, ప్రమోద్ పాల్, కె. శారద, పర్వతం భాగ్యమ్మ, అందే పద్మ, యాకమ్మ, ఎస్కే సమీరా, ఎండి యాకుంబి తదితరులు పాల్గొన్నారు.

## పరకాల పట్టణాభివృద్ధికి అహర్నిశలు కృషి

### పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి



ప్రజాపక్షం/పరకాల : పరకాల పట్టణాన్ని ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి చేయడం కోసం తను అహర్నిశలు ప్రయత్నం చేస్తున్నట్లు పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. సోమవారం ఆయన తన క్యాంపు కార్యాలయంలో మున్సిపాలిటీ కమిషనర్ తో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు.గత పాలకులు పరకాల పట్టణాన్ని అభివృద్ధి చేయడంలో పూర్తి నిర్లక్ష్యాన్ని ప్రదర్శించారని ఆయనను మండిపడ్డారు. పరకాల పట్టణంలో వర్షాకాలంలో కొన్ని కాలనీలు ముంపుకు గురికావడం జరిగిందని ఆయన అన్నారు.వాటి అభివృద్ధి కో సం ఎలాంటి ప్రయత్నాలు చేయలేదని ఆయన ఆ క్షేపణ చేశారు. వ్యక్తిగత ఆలోచనలతో సామాజిక అభివృద్ధిని మరిచి ప్రజాధనాన్ని గత ఎమ్మెల్యేని రుపయోగం చేశారని ఆయన ఆరోపించారు. పరకాల పట్టణాన్ని మాడల్ ప్రాంతంగా మలచడం కోసం పెద్ద ఎత్తున నిధులను మంజూరు చేసినట్లు ఆ యన తెలిపారు. పరకాల పట్టణాన్ని ఆరు జోన్లు గా విభజించి పనులను చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. మొదటి ప్రాధాన్యతగా మూడు, నాలుగు ఆరు వార్డుల మొదటి విడులలో ఎంపిక చేసుకొని నిధులను ఖర్చు చేయనున్నట్లు ఆయన తెలిపారు. రెండో ప్రాధాన్యత క్రమంలో ఒకటి నాలుగు ఐదు వార్డులలో అభివృద్ధి పనులు చేయడం కోసం ప్రణాళికలు తయారు చేసినట్లు ఆయన తెలిపారు. సుమారు 38 కోట్లతో పరకాల పట్టణాన్ని సుందరీకరణ చేస్తూనే ముంపు ప్రాంతాలు లేకుండా ఎవరికి నష్టం జరగకుండా ప్రయత్నాలు చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. పేద ప్రజల నివసించే ప్రాంతాలలో వారికి అనువుగా ఉండే విధంగా సిసి రోడ్ల నిర్మాణం మురుగు కాల్వల నిర్మాణం చేపట్టతామన్నారు. అదేవిధంగా పరకాల పట్టణానికి నీటి ఎద్దడి సమస్య రాకుండా ప్రత్యేక నిధులతో 30 కోట్లు కేటాయించి చలివాగు నుండి తాగునీటిని తెప్పించే చర్యలు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో పరకాల పట్టణ అధ్యక్షుడు కొయ్యడు శ్రీనివాస్, పరకాల మండల అధ్యక్షుడు కట్కూరి దేవేందర్ రెడ్డి , సమన్వయ కమిటీ సభ్యుడు సోదా రామకృష్ణతోపాటు మున్సిపాలిటీ కమిషనర్ సుష్మ, ఇంజనీరింగ్ అధికారి రంజిత్ పాల్గొన్నారు.

## ఆధునిక వ్యవసాయాన్ని రైతులు అందిపుచ్చుకోవాలి

### మంత్రి కొండా సురేఖ



ప్రజాపక్షం/ఖిలా వరంగల్: రైతులు ఆధునిక మూస ధోరణిని వదిలి ఆధునిక వ్యవసాయాన్ని అందిపుచ్చుకోవాలని దేవాదాయశాఖ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. ఆసియాలోనే రెండవ అతిపెద్ద మార్కెట్ అయిన ఎనుమాముల వ్యవసాయ మార్కెట్‌ను అపరాల యార్డులో పాశికంటి రమేష్ నేతృత్వంలో రైతులు 2016లో నెలకొల్పబడి గత 10 సంవత్సరాలుగా విశిష్ట సేవలను అందిస్తున్న మన అగ్రిటెక్ సంస్థను సోమవారం మంత్రి కొండా సురేఖ సందర్శించారు. ఈ సందర్భంగా మన అగ్రిటెక్ అధినేత పాశికంటి రమేష్ మంత్రికి పుష్పగుచ్చం అందజేసి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మన అగ్రిటెక్‌లో వివిధ రకాల ఆధునిక వ్యవసాయ పనిముట్లతో ఏర్పాటుచేసిన స్టాల్స్‌ను మంత్రి సురేఖ సందర్శించి ఒక్కో స్టాల్స్‌లో ఏర్పాటు చేసిన పనిముట్ల గురించి రమేష్ మంత్రి కొండా సురేఖకు వివరించారు. అనంతరం మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ మన అగ్రిటెక్ ద్వారా విశిష్ట సేవలను అందిస్తూ రైతులకు ఎంతగానో తోడ్పాటును అందిస్తున్న మన అగ్రిటెక్ సంస్థ యాజమాన్యాన్ని మంత్రి అభినందించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా రైతులు ఆధునిక వ్యవసాయాన్ని అందిపుచ్చుకొని వ్యవసాయ రంగంలో రైతులు లాభాల బాట పట్టాలని మంత్రి ఆకాంక్షించారు. ప్రస్తుత పరిస్థితుల్లో వరినాట్లు వేయాలన్న ఇతర వ్యవసాయ పనులకు కూలీల కొరత చాలా ఎక్కువ ఉండి రైతులు ఆర్థిక భారాన్ని మోయలేపోతున్నారు. ఆధునిక పరికరాలు వాడడం వలన ఆర్థికభారం తగ్గడమే కాకుండా రైతులకు అధిక దిగుబడి ఆశించే అవకాశం ఎక్కువగా ఉంటుందన్నారు. తినే ఆహారం వల్లనో మరే ఇతర కారణాల వలన వ్యవసాయ పనులు చేయలేకపోవడం జరుగుతుందని, అలాంటి వారికి ఆధునిక వ్యవసాయ పరికరాలు చాలా ఉపయోగకరమైనవని, మన అగ్రిటెక్‌లో డ్రోన్ స్ప్రేయర్, ఇతర వ్యవసాయ పరికరాలు చిన్న, సన్నకారు రైతుల నుండి పెద్ద వారి వరకు అందరికి ఉపయోగపడే ఆధునిక పరికరాలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఇంత పెద్ద మొత్తంలో ఆధునిక పరికరాలు ఏర్పాటు చేసిన మన అగ్రిటెక్ వారికి అభినందనలు తెలిపారు. రైతులకు ఇలాగే సహాయ, సహకారాలను అందిస్తూ వారికి ఆధునిక వ్యవసాయంలో మన అగ్రిటెక్ తోడ్పాటును అందించాలని మంత్రి ఆకాంక్షించారు. ప్రభుత్వం తరుపున ఎల్లప్పుడు తాము సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు బొమ్మినేని రవీందర్ రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ కేడల జనార్ధన్, మార్కెటింగ్ శాఖ అధికారులు, ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు, పోలీస్ ఉన్నతాధికారులు, రైతులు, వ్యవసాయ ప్రేమికులు, తదితరులు పాల్గొన్నారు.

## 49, 50 రెండు షాపులకు డ్రా నిలిపివేత



ప్రజాపక్షం/భూపాలపల్లి :జిల్లాలో మద్యం టెండర్లకు పారదర్శకంగా లక్కీ డ్రా నిర్వహించి ఎంపిక ప్రక్రియ పూర్తి చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆధ్వర్యంలో 2025–27 సంవత్సరాలకు గాను మద్యం దుకాణాల ఎంపిక ప్రక్రియను జిల్లా కేంద్రంలోని ఇల్లందు క్లబ్‌లో లాటరీ పద్ధతిలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ, ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలకు మొత్తం 59 మద్యం దుకాణాల ఎంపికకు లాటరీ ప్రక్రియ చేపట్టగా, అందులో 57 దుకాణాలకు ఎంపిక ప్రక్రియ పారదర్శకంగా వీడియోగ్రఫీ మధ్య విజయవంతంగా నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. గెజిట్ నంబర్ 49 చల్వాయి గ్రామం, గెజిట్ నంబర్ 50గోవిందరావుపేట, ములుగు జిల్లా మద్యం దుకాణాలకు ప్రోహిబిషన్, ఎక్సజ్ కమిషనర్ హైదరాబాద్ వారి ఉత్తర్వులు మేరకు లక్కీ డ్రా తీయడం నిలిపి వేశామని, తదుపరి ఉత్తర్వులు వచ్చేంతవరకు వాయిదా వేయడం జరిగిందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎక్సైజ్ అధికారి శ్రీనివాస్, డిఎస్‌పి సంపత్ రావు, ట్రైని డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, ఎక్సైజ్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## త్వరితగతిన ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారం



ప్రజాపక్షం/ములుగు: ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి సంబంధిత అధికారులు సమన్వయంతో త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, అదనపు కలెక్టర్లు సిహెచ్ మహేందర్ జి, సంపత్‌రావులతో కలిసి ఆర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ప్రజావాణి కార్యక్రమంలో 61 దరఖాస్తులు రాగా అత్యధికంగా భూ సమస్యలు 19, గృహ నిర్మాణ శాఖకు 10, పెన్షన్ 05, ఉపాధి కల్పనకు 04, ఇతర శాఖలకు సంబంధించినవి 23 దరఖాస్తులు స్వీకరించగా వాటిని వెంటనే సంబంధిత అధికారులకు బదిలీ చేసి పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఓ వెంకటేష్, వివిధ జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి, పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.











































Printed & Published on behalf of M/s Navachethana Vignana Samithi by its president **Palla Venkat Reddy,** Printed at M/s Navachethana Vignana Samithi, 12-1-493/VA, Giriprasad Bhavan, Bandlaguda (Nagole), GSI Post Hyderabad-500068, Telangana State, Published at Plot No 302, Venkata Sai Towers, Nehrunagar, KHAMMAM 507 002 Telangana State. RNI TELTEL /2018/76759, **Editor : Makkena Subbarao,** E-mail : editorprajapaksham@gmail.com